ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY







శనివారం 15-11 -2025 సంపుటి: 27 సంచిక: 206 | Saturday 15- 11- 2025 Vol.No 27 Issue No .206 | హైదరాబాద్ Hyderabad | ⇨ పేజీలు: 12+12 | ⇨ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA www.visionandhra.in

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జయభేరి

భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు

రెండోస్థానంలో నిలిచిన మాగంటి సునీత

డిపాజిట్ కోల్పోయిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్14 : హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి, బిఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్లకుపైగా మెజార్టీతో ఆయన గెలుపొందారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే ఇది అత్యధిక మెజార్టీ కావడం గమనార్హం. ఇకపోతే ఈ స్థానంలో పోటీచేసిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. ఓట్ల లెక్కింపు మొదలైన దగ్గరి నుంచే నుంచే నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. రౌండ్ రౌండ్‌కూ అది మరింత పెరిగింది. ఏ ఒక్క రౌండ్‌లోనూ బిఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆధిక్యం దక్కించుకోలేకపోయారు. పదిరౌండ్లలోనూ ఆధిక్యం నిలుపుకోవడం విశేషం. ఈ విజయంతో నవీన్ యాదవ్ నయా రికార్డ్ సృష్టించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వ్యక్తిగా ఘనత సాధించారు. జూబ్లీహిల్స్ నియోజవర్గంలో ఇప్పటివరకు అత్యధిక మెజార్టీ పీజేఆర్ కుమారుడు విష్ణు పేరిట(2009లో 21,741) ఉండేది. ఇక, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ 2014లో 9,242, 2018లో 16,004, 2023లో 16,337 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తాజాగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప

## జూబ్లీహిల్స్‌లో ప్రజలు విలక్షణమైన తీర్పు



- గత రెండేళ్ల మా పాలనను గమనించి ఓటేశారు
- ఈ విజయంతో మా బాధ్యత మరింత పెరిగింది
- హైదరాబాద్ అభివృద్ధిలో ఇక మరింత దూకుడు
- విపక్షాలు విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలి
- రాష్ట్ర సమస్యల పరిష్కారంలో కిషన్ రెడ్డి సహకరించాలి
- సచివాలయానికి రావాలని స్వయంగా ఆహ్వానిస్తున్నా
- కెటిఆర్,హరీష్ రావులు బాధ్యతాయుత పాత్ర నిర్వహించాలి
- గెలుపొందిన నవీన్ యాదవ్‌కు సన్మానం
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ వెల్లడి

ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,658 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించి నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తిగా రికార్డ్ క్రియేట్ చేశాడు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికను రాష్ట్రంలో ప్రధాన పార్టీలైనా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్ తరుపున స్థానికుడు నవీన్ యాదవ్ బరిలోకి దిగగా.. బీఆర్‌ఎస్ గోపినాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయించింది. బీజేపీ నుంచి మిగతా2లో..

## 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- శాఖల వారీగా పాల పాలసీపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- ఏర్పాట్లు, పాలసీ రూపకల్పనపై రేవంత్ సమీక్ష



హైదరాబాద్,నవంబర్14 : డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహించబోతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి మిగతా2లో..

## స్పీకర్ సమక్షంలో ఎమ్మెల్యేల విచారణ

అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాసరెడ్డి హాజరు



మిగతా2లో..

## నియోజకవర్గం ప్రజల వెన్నంటే ఉంటా

- విజయం అందించిన ప్రజలకు నవీన్ కృతజ్ఞతలు



హైదరాబాద్, నవంబర్14 : నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల నమ్మకాన్ని వమ్ము చేయనని జూబ్లీహిల్స్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం నవీన్ యాదవ్ శుక్రవారం యూసుఫ్‌గూడలో విలేకర్లతో మాట్లా డుతూ.. అధిక బ్జడెట్ తీసుకువచ్చి.. జూబ్లీహిల్స్‌ను మరింత అభివృద్ధి చేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. భారీ మెజార్టీతో తనను జూబ్లీహిల్స్ ప్రజలు మిగతా2లో..

## రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలు

- సిఎస్‌తో ఎడిబి ప్రతినిధుల చర్చలు



హైదరాబాద్,నవంబర్14 : ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, మూసి నది సుందరీకరణ, యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటి, రాష్ట్రంలో రోడ్ల విస్తరణ తదితర ప్రాజెక్టులపై ఆసియన్ మిగతా2లో..

## నేడు బీహార్..రేపు బెంగాల్

- బీహార్‌లో సొంతంగా 92 స్థానాల్లో గెలుపు
- జూబ్లీహిల్స్‌లో గెలిచింది ఎంఐఎం మాత్రమే
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి బండి



హైదరాబాద్,నవంబర్14 : నేడు బిహార్‌లో విజయం సాధించామని.. రేపు పశ్చిమ బెంగాల్‌లో సైతం బీజేపీ విజయం సాధిస్తుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలపై శుక్రవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుతో కలిసి బండి సంజయ్ విలేకర్లతో మాట్లాడారు. బిహార్‌లో స్వతహాగా బీజేపీ 92 స్థానాల్లో మిగతా2లో..

## జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక

- అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది
- ఓటమితో బిఆర్ఎస్ అభ్యర్థి సునీత ఆరోపణ



హైదరాబాద్,నవంబర్14 : జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక జరిగిందని బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది అని ఆమె అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందారు. ఈ నేపథ్యంలో మాగంటి సునీత తనదైన శైలిలో స్పందించారు. ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆమె మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ మిగతా2లో..

## ఫోరెన్సిక్ విభాగంలో 60 పోస్టులు

నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్,నవంబర్14: తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీలో 60 పోస్టులకు నోటిఫికేషన్ జారీ అయింది. సైంటిఫిక్ ఆఫీసర్స్, సైంటిఫిక్ అసిస్టెంట్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, ల్యాబ్ అసిస్టెంట్స్ పోస్టులకు నోటిఫికేషన్ వెలువడింది. ఈనెల 27 నుంచి డిసెంబరు 15 వరకు దరఖాస్తులు స్వీకరించ నున్నారు. నోటిఫికేషన్ పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌లో చూడాలని అధికారులు తెలిపారు.



## గ్లోబల్ ట్రేడ్ గేట్‌వేగా విశాఖపట్నం

- 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం
- విజనరీ సీఎం చంద్రబాబు వల్లే ఇదంతా సాధ్యం
- ఎపి గురించే కాకుండా దేశం గురించి ఆలోచించే నేత చంద్రబాబు
- సిఐఐ సదస్సులో కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్

మిగతా2లో..

## అభివృద్ధి, సంక్షేమంలో బాబు రోల్ మోడల్

హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటి కేంద్రంగా తీర్చి దిద్దారు

మోడీ నేతృత్వంలో అర్థికాభివృద్ధి భారత్ దూకుడు

విశాఖ సిఐఐ సదస్సులో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్



విశాఖపట్నం,నవంబర్14 : అభివృద్ధి, సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్ అని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారురు. ఉమ్మడి ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా మిగతా2లో..

# విశాఖలో అట్టహాసంగా సిఐఐ సదస్సు

గవర్నర్, సిఎంలతో కలిసి ప్రారంభించిన ఉపరాష్ట్రపతి

ఎపి గ్రోత్ ఇంజన్‌గా మారిందన్న పలువురు పారిశ్రామికవేత్తలు



విశాఖపట్టణం,నవంబర్14 : 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు శుక్రవారం విశాఖపట్నంలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల గ్రౌండ్స్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సును భారతదేశ ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. భాగస్వామ్య సదస్సుకు కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సదస్సులో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, సీఎస్ విజయానంద్, సీఐఐ అధ్యక్షుడు రాజీవ్ మెమానీ, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా కరణ్ అదానీ, యూసఫ్ అలీ, బాబా కల్యాణి తదితర దిగ్గజ పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు. ఈ సదస్సులో దేశ, విదేశాలకు చెందిన ప్రతినిధులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఆంధ్రప్రదేశ్ ఆధునికంగా మారుతోందని అదానీ పోర్ట్స్, సెజ్ ఎండీ కరణ్ అదానీ ఉద్ఘాటించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో కరణ్ అదానీ పాల్గొని ప్రసంగించారు. భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న స్టార్టప్ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని తెలిపారు. దీనికి మార్గదర్శిగా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఏపీలో మిగతా2లో..




మిగతా2లో..

## దేశానికి గేట్‌వేలా మారుతున్న ఆంధ్రప్రదేశ్

పెట్టుబడిదారుల లక్ష్యంగా ఎదుగుతోన్న రాష్ట్రం

పెట్టుబడులకు అనుకూలంగా 25 పాలసీలు అమలు

2047లోగా నంబర్ వన్ ఎకానమీ దిశగా భారత్

17 నెలల్లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

వచ్చే పదేళ్లలో వన్ ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులకు ప్లాన్

స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ

విశాఖ సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు కీలక ప్రసంగం

మొదటిపేజీ తరువాయి..

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జయభేరి

లంకల దీపక్ రెడ్డి పోటీ చేశారు. హోరాహోరీగా సాగిన ఈ పోరులో చివరకు అధికార కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కంటోన్మెంట్ మాదిరిగానే జూబ్లీహిల్స్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. ఈ గెలుపు రేవంత్‌రెడ్డి సర్కార్‌కు, కాంగ్రెస్ శ్రేణులకు ఎంతో ఉత్సాహానిచ్చింది. నవీన్ యాదవ్ విజయాన్ని ఈసీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. భారత రాష్ట్ర సమితి, భాజపా అభ్యర్థులకు 2023 ఎన్నికల కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. భాజపాకు డిపాజిట్ గల్లంతైంది. వ్యూహాత్మకంగా వ్యవహరించిన సీఎం రేవంత్ కాంగ్రెస్ విజయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకు దగ్గరుండి పర్యవేక్షించారు. మైనార్టీల్లో మరింత పట్టుకోసం పోలింగ్‌కు కొద్దిరోజుల ముందే అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టారు. డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు అప్పగించి సమన్వయం చేశారు. క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి శ్రేణుల్లో జోష్ నింపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేలా సీఎం చర్యలు చేపట్టారు. ఇకపోతే నవీన్ యాదవ్ 2009లో యూసుఫ్‌గూడ డివిజన్ ఎంఐఎం పార్టీ నుంచి కార్పొరేటర్‌గా నిలిచి తెదేపా అభ్యర్థి మురళీగౌడ్ చేతిలో ఓటమిపాలయ్యారు. 2014లో ఎంఐఎం తరఫున జూబ్లీహిల్స్ నియోజకవర్గం పోటీ చేసి 41,656 ఓట్లు(25.19శాతం ) సాధించి రెండో స్థానంలో నిలిచారు. 2015లో ఎంఐఎం అభ్యర్థిగా రహ్మత్‌నగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్ పోటీచేసి ఓడిపోయారు. 2018లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 18,817 ఓట్లు సాధించారు. 2023 నవంబరు 15న అప్పటి పీసీసీ అధ్యక్షుడైన రేవంత్‌రెడ్డి సమక్షంలో నవీన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## జూబ్లీహిల్స్‌లో ప్రజలు విలక్షణమైన తీర్పు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించి.. అభినందనలు తెలిపారు. ఎన్ని ఓటములు వచ్చినా .. కాంగ్రెస్ పార్టీ ప్రజల మధ్య మనుగడ సాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉంటే ప్రజాసమస్యలు పరిష్కరించడం, ప్రతిపక్షంలో ఉంటే ప్రజల సమస్యలపై పోరాడడం కాంగ్రెస్ విధానమని అన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత హైదరాబాద్ ప్రజల్లో కాంగ్రెస్‌పై నమ్మకం పెరుగుతోందని అన్నారు. అందుకు జూబ్లీహిల్స్‌లో విజయం నిదర్శనమని, విజయం అందించిన ప్రజలకు ఈ సందర్భంగా సీఎం ధన్యవాదాలు తెలిపారు. నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు సరైన ఫలితాలు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39శాతం ఓట్లు వచ్చాయి. 6 నెలల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాకు ఓట్లశాతం 42కు పెరిగింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు 51శాతం ఓట్లను ప్రజలు ఇచ్చారు. సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారు. గెలుపోటములకు కాంగ్రెస్ పొంగిపోదు, కుంగిపోదు. ప్రజల తరఫున నిలబడటం, పోరాడటమే కాంగ్రెస్ కర్తవ్యం అని అన్నారు. రాష్ట్ర ఆదాయంలో 65శాతం వరకు హైదరాబాద్ నుంచే వస్తోంది. నగరానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా మరింత అభివృద్ధి చేస్తాం. హైదరాబాద్‌ను సమస్యల రహిత నగరంగా తీర్చి దిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కేంద్రం నుంచి నిధులు రాకుండా కిషన్‌రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారు. మెట్రో, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు అనుమతులను అడ్డుకుంటున్నారని మరోమారు ఆరోపించారు. కిషన్‌రెడ్డి ఎంపీ నియోజకవర్గంలోనే భాజపాకు బాగా ఓట్లు తగ్గాయి. భాజపా ఓట్లు 65వేల నుంచి 17 వేలకు ఎందుకు తగ్గాయో కిషన్‌రెడ్డి ఆలోచించాలి. ఆయన వ్యవహార శైలిని ప్రజలు గమనించారు. భూ కంపానికి ముందు వచ్చే ప్రకంపనగా జూబ్లీహిల్స్ ఫలితాన్ని చూడాలన్నారు. తీరు మారకుంటే భూకంపం వంటి ఫలితాలు భాజపాకి వస్తాయని హెచ్చరించారు. రాజకీయాలు మాని.. రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చే బాధ్యత కేంద్రమంత్రులు, భాజపా ఎంపీలపై ఉంది. అసూయ తగ్గించుకోవాలని ప్రతిపక్ష నేతకు సూచిస్తున్నా. అధికారం పోయినా.. కేటీఆర్‌లో అహంకారం, అసూయ పోలేదు. పదవులు ఎవరికీ శాశ్వతం కావు. కేటీఆర్ తన అహంకారాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది. మనం ఇంకా చాలా ఏళ్లు రాజకీయాలు చేయాల్సి ఉంది. ఫేక్ న్యూస్ రాయించి.. ఫేక్ సర్వేలు చేయించుకొని భ్రమలో బతకొద్దని కెటిఆర్‌కు సూచించారు. భారత రాష్ట్ర సమితి ఓడిపోతుంది.. భాజపాకు డిపాజిట్ రాదని ముందే చెప్పానని ఫలితం అలాగే వచ్చిందన్నారు. అయితే కొందరు మీడియా వారు అత్యుత్సాహంతో బిఆర్ఎస్ గెలవ బోతోందని ప్రచారం చేశారని, అది వారి విజ్ఞతకే వదిలివేస్తున్నానని అన్నారు. జూబ్లీహిల్స్‌లో మాకు మద్దతు ఇచ్చిన ఎంఐఎంకు ధన్యవాదాలని, అసదుద్దీన్ ఒవైసీ బ్రదర్స్‌కు కాంగ్రెస్ కార్యకర్తల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.. ఆయా రాష్ట్రాల పరిస్థితులను బట్టి పొత్తులు, మద్దతు ఉంటుంది. బిహార్ ఫలితాలను ఇంకా నేను సమీక్షించలేదని, దానిపై తరవాత స్పందిస్తానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఈనెల 17న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. కేసీఆర్ ప్రస్తుతం క్రియాశీల రాజకీయాల్లో లేరు, ఆయన ఆరోగ్యం కూడా అంతగా సహకరించడం లేదు. కేసీఆర్ గురించి ఇప్పుడు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలిస్తుంది.. మార్పు చేసి చూపిస్తాం అని సీఎం రేవంత్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో పోలైన ఓట్లలో దాదాపు 51 శాతం కాంగ్రెస్‌కి, 38 శాతం ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు, 8 శాతం బీజేపీకి వచ్చాయన్నారు. దీని ద్వారా గత రెండేళ్ల తమ పాలనను ప్రజలు పరిశీలిస్తున్నట్లు స్పష్టమైందన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు వస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలుపుతో తమ బాధ్యత పెంచిందన్నారు. ప్రజల మన పనితీరును గమనించి తీర్పు ఇచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో అనేక సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. అయితే తమపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం ఎవరి పాత్ర వారు పోషిద్దామని ప్రతిపక్షాలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. హైడ్రా, ఈగల్ వంటివి ప్రజల కోసం తీసుకు వచ్చామన్నారు. కానీ వాటిపైనే ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఈ విష ప్రచారం ఆపాలంటూ బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి బీఆర్ఎస్ అడ్డుతగులుతోందన్నారు. జూబ్లీహిల్స్‌లో తమ గెలుపు రెండేళ్ల పాలనకు ప్రతిఫలమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇప్పటికైనా అర్థం చేసుకుని సహకరించా లంటూ బీఆర్ఎస్, బీజేపీలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఎవరి పాత్ర ఏంటో, ఎవరి బాధ్యత ఏమిటో ప్రజలు స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అనుచిత భాషతో అబద్దాలను బీఆర్ఎస్ ప్రచారం చేసిందని తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌లను నియంత్రించడానికి ఈగల్ ఫోర్స్ తీసుకు వచ్చామని వివరించారు. కబ్జాలను అడ్డుకోవడానికి హైడ్రా తీసుకువచ్చామన్నారు. అయితే నగరాభివృద్ధికి బీఆర్ఎస్ సహకరించకపోగా అడ్డుపడుతోందన్నారు. తాము ఎన్నికలప్పుడే రాజకీయ విమర్శలు చేస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సచివాలయానికి రండింటూ ఆహ్వానించారు. కేంద్రంలో పెండింగ్ ఉన్న రాష్ట్ర అంశాలపై చర్చిద్దామంటూ కిషన్ రెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్ వివరాలపై ఉన్నతాధికారులతో సమీక్షించి.. నివేదిక సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు సీఎం రేవంత్ ఈ సందర్భంగా ఆదేశించారు. మీడియా సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక

చేశారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్ చేసి గెలిచిందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఉప ఎన్నిక నిర్వహణలో ఎన్నికల సంఘం (ఈసీ) విఫలమైందన్నారు. కాంగ్రెస్‌ది అసలు గెలుపే కాదని.. నైతికంగా తానే గెలిచానని ఈ సందర్భంగా మాగంటి సునీత స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. 24, 658 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇక ఈ ఉపఎన్నికలో బీజేపీ డిపాజిట్ గల్లంతయింది. ఏడాది జూన్ 8వ తేదీన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత మాగంటి గోపీనాథ్ తీవ్ర అనారోగ్యంతో మరణించారు. దీంతో ఈ నియోజకవర్గం ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో నవంబర్ 11వ తేదీన ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపు పక్రియ శుక్రవారం అంటే.. నవంబర్ 14వ తేదీన జరిగింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ ఘన విజయం సాధించారు. ఎగ్జిట్ పోల్స్ సర్వేలో సైతం కాంగ్రెస్ పార్టీకే విజయావకాశాలు ఉన్నాయని వెల్లడించిన విషయం విదితమే. దీంతో ఓటమి చెందిన సునీత అధికార కాంగ్రెస్ తీరును తప్పుపట్టారు.

## 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ సమ్మిట్ గురించి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం సమీక్ష నిర్వహించారు. సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని పలు అంశాల మీద చర్చించారు. సమీక్షలో ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహించుకుంటున్నాం. డిసెంబర్ 8న ప్రజా ప్రభుత్వ రెండో వార్షికోత్సవం వైభవంగా నిర్వహి ంచాలి. డిసెంబర్ 9 2047 పాలసీ డాక్యుమెంట్ ను ఆవిష్కరిం చుకోబో తున్నాం. తెలంగాణ భవిష్యత్ కు రోడ్ మ్యాప్ రూపొందించుకోబోతున్నాం. పాలసీ ఆధారంగానే భవిష్యత్ నిర్ణయాలను తీసుకునేందుకు వీలుంటుంది. పాలసీ డాక్యుమెంట్‌తో పెట్టుబడిదారులకు ఒక స్పష్టత వస్తుంది. శాఖల వారీగా పాలసీలకు సంబంధించి సమ్మిట్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఈ నెలాఖరులోగా శాఖల వారీగా పాలసీ డాక్యుమెంట్ సిద్ధం చేయాలి. ఈ గ్లోబల్ సమ్మిట్ కు వివిధ దేశాల ప్రతినిధులను ఆహ్వానించండి. వివిధ దేశాల ప్రతినిధులు వస్తున్న నేపథ్యంలో సెక్యూరిటీ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## స్పీకర్ సమక్షంలో ఎమ్మెల్యేల విచారణ

హైదరాబాద్,నవంబర్14 : పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో శుక్రవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాసరెడ్డి కేసును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించారు. ఆ క్రమంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని పిటిషనర్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. అలాగే ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పిటిషనర్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. మరో ఇద్దరు ఫిరాయింపు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, డాక్టర్ సంజయ్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం విచారించనున్నారు. తెల్లం వెంకట్రావుకు పిటిషనర్‌గా ఎమ్మెల్యే కేపీ వివేక్ ఉన్నారు. అలాగే ఎమ్మెల్యే సంజయ్‌కి పిటిషనర్‌గా ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఉన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలను పిటిషనర్ తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామిన్ చేయనున్నారు. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ శుక్రవారం అంటే.. నవంబర్ 14వ తేదీన ప్రారంభమైంది. ఇది రేపు సైతం కొనసాగుతుంది. ఈ విచారణ స్పీకర్ సమక్షంలో జరుగుతోంది. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిపై జగదీష్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై కల్వకుంట్ల సంజయ్ అనర్హత పిటిషన్లు దాఖలు చేసిన విషయం విదితమే. గతంలో పిటిషనర్లుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తయిన అనంతరం ఈ విచారణ వాయిదా పడింది. వాస్తవానికి నవంబర్ 12, 13 తేదీల్లో ప్రతివాదులుగా ఉన్న పోచారం, అరికెపూడిని పిటిషనర్ల తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేయాల్సి ఉంది. కానీ స్పీకర్ ముందుగా నిర్ణయించిన కార్యక్రమాల కారణంగా ఈ విచారణ వాయిదా పడింది. దీంతో తిరిగి నవంబర్ 14,15 తేదీల్లో విచారణ చేపట్టాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఆవరణలో సందర్శకులు, మీడియాపై ఆంక్షలు విధించారు. ఇక ఇద్దరు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై దాఖలైన అనర్హత పిటిషన్లకు సంబంధించిన ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

## నియోజకవర్గం ప్రజల వెన్నంటే ఉంటా

గెలిపించారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలుపించినందుకు ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు పాదాభివందనం చేస్తున్నట్లు చెప్పారు. ఎంతో కష్టపడి జూబ్లీహిల్స్ కార్యకర్తలు తనను గెలిపించుకున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే తన ఎజెండా అని పేర్కొన్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ పార్టీ గెలిచిన సమయంలో కక్ష పూరిత రాజకీయాలు చేశారని గుర్తు చేశారు. కానీ తాను అలాంటి రాజకీయాలు చెయ్యనన్నారు. అందరితో కలుపుకొని వెళ్లి.. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. మన ప్రాంత సమస్యలు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. తనను, తన కుటుంబం వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తూ ఓట్లు అడిగారని.. అందుకు జూబ్లీహిల్స్ ప్రజలు గట్టిగా సమాధానం ఇచ్చారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై బీఆర్ఎస్ చేసిన ఆరోపణలను ఈ సందర్భంగా ఆయన ఖండించారు. రిగ్గింగ్, దౌర్జన్యం అనేవి తప్పుడు మాటలని నవీన్ యాదవ్ వ్యాఖ్యానించారు. మరోవైపు.. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంపై బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత మండిపడ్డారు. అధికార కాంగ్రెస్ దౌర్జన్యాలు, రిగ్గింగ్ వల్లే ఆ పార్టీ అభ్యర్థికి ఈ విజయం సొంతమైందంటూ విమర్శించింది. ఈ నేపథ్యంలో నవీన్ యాదవ్ పై విధంగా స్పందించారు.

# రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలు

డెవలప్మెంట్ బ్యాంక్ ప్రతినిధి బృందంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు శుక్రవారం డా.బీ.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సమావేశమయ్యారు. తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో మౌళిక సదుపాయాల కల్పన, రాష్ట్రంలో వివిధ మున్సిపాలిటీలు, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స లో సివరేజ్ ప్లాంట్ ల నిర్మాణం. రోడ్ల విస్తరణ, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ అనుసంధానం, టి.ఎస్.ఆర్.టి.సి, యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటి లలో చేపట్టే ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్ట్ వివరాలు, ఆర్థిక పరమైన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. పరస్పర సహకారంతో నిర్దేశిరచిన ప్రాజేక్టులను వేగవంతం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అనువైనదని దేశంలో ఫాస్ట్ గ్రోయింగ్ స్టేట్ గా ఉన్నదని అన్నారు. ఈ సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ప్రణాళిక కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి టి.కె. శ్రీదేవి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, టిజిఐఐసి డైరెక్టర్ శశాంక, మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, మూసి రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇ.వి.నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు బీహార్..రేపు బెంగాల్

గెలిచిందన్నారు. ఇక బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ ఉప ప్రాంతీయ పార్టీగా మారిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పని అయిపోయిందని.. ఇక ఆయన పబ్జి ఆడుకోవాలంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుపై మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో గెలిచింది ఎంఐఎం అభ్యర్థి అని చెప్పారు.

తెలంగాణలో హిందూ సమాజం ఒక్కటి కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఇక తెలంగాణ లో బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష నేత ఎవరు అంటూ సందేహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి రాకుండా ప్రధాన ప్రతిపక్ష నేత ఎలా అవుతారంటూ కేసీఆర్‌ను పరోక్షంగా విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ రాకపోయినా వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఖచ్చితంగా గెలుస్తుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి జరగాలంటే బీజేపీని గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. ఎన్డీయేకు బిహార్ ప్రజలు పట్టం కట్టారని టీ బీజేపీ చీఫ్ రామచందర్ రావు తెలిపారు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానానికి మాత్రమే పరిమితం అయ్యిందని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎంఐఎం మద్దతుతోనే కాంగ్రెస్ గెలిచిందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అప్రమత్తం కావాలని సూచించారు. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిందన్నారు. హుజూరాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని గుర్తు చేశారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి బీజేపీ రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజావంచన పాలనపై పోరాటం చేస్తామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ శాసన సభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల ఓట్లు చోరీ చేస్తుందని మండిపడ్డారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలంటూ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ఆయన హితవు పలికారు.

## గ్లోబల్ ట్రేడ్ గేట్‌వేగా విశాఖపట్నం

విశాఖపట్టణం,నవంబర్14 : గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖపట్నం నిలుస్తోందని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఉద్ఘాటించారు. స్టీల్ ఉత్పత్తి, ఆక్వా రంగాల్లో ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందిందని అభివర్ణించారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో ఏపీ సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం అవుతోందని వివరించారు. 2047 నాటికి సుసంపన్నమైన దేశంగా భారత్ అవతరిస్తుందని చెప్పుకొచ్చారు. విజనరీ సీఎం చంద్రబాబు ఉన్న ఏపీలో పుట్టిన ప్రతీ బిడ్డా అదృష్టవంతుడేనని... వారి భవిష్యత్ అంతా ఉజ్వలమైనదేనని గోయల్ వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో పీయూష్ గోయల్ పాల్గొని ప్రసంగించారు. ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే కాదని.. యావత్ భారతదేశం అభివృద్ధి గురించి సీఎం చంద్రబాబు ఆలోచిస్తారని ప్రశంసించారు. టెక్నాలజీ ద్వారా ఈ సుసంపన్నతను సాధిస్తామని పేర్కొన్నారు. టెక్నాలజీ డెమొక్రటైజేషన్ అనే విధానాన్ని పాటిస్తూ అందరికీ దానిని చేరువ చేస్తున్నామని వివరించారు. భారత్ తెచ్చిన డిజిటల్ పేమెంట్ విధానం ఇప్పుడు చాలా దేశాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. 30 బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులతో సెమీ కండక్టర్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నా మని పీయూష్ గోయల్ వెల్లడించారు. 104 శాటిలైట్లను ఒకేసారి అంతరిక్షంలోకి పంపిన దేశంగా సాంకేతికతను ప్రజలకు దగ్గర చేస్తున్నామని నొక్కిచెప్పారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా పనిచేస్తున్నామని వివరించారు. ఇంజినీరింగ్ నైపుణ్యాలు ఉన్న భారత యువత ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. వసుదైక కుటుంబం అనే భారతీయ భావనను కోవిడ్ సమయంలో 110 దేశాలకు వ్యాక్సిన్ సరఫరా చేసి నిరూపించామని ఉద్ఘాటించారు.

## అభివృద్ధి, సంక్షేమంలో బాబు రోల్ మోడల్

తీర్చిదిద్దారన్నారు .30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. ప్రధాని మోడీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోందన్నారు. సంపద సృష్టిస్తేనే ప్రపంచంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు. ఏపీలో సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోందని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏపీని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు.. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారన్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. దేశం, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధి దోహదం చేస్తున్నాయని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామి ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయని ఉపరాష్ట్రపతి వెల్లడించారు. గవర్నెన్సు, డిజిటల్ ఇన్‌ఫ్రా ద్వారా వేగంగా సేవలు అందుతున్నాయన్నారు. టెక్నాలజీ నాలెడ్జి డ్రివెన్ ఎకానమీ సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు. దేశంలోనూ, ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయం అంటూ ఉపరాష్ట్రపతి అందరికీ పిలుపునిచ్చారు.

# విశాఖలో అట్టహాసంగా సిఐఐ సదస్సు

డేటా సెంటర్లు, ఓడరేవులు, సిమెంట్ ఉత్పత్తి తదితర రంగాల్లో అదానీ ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోందని స్పష్టం చేశారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలను కూడా అదానీ సంస్థ కల్పించిందని నొక్కిచెప్పారు. ఏపీ వృద్ధిలో అదానీ సంస్థ కూడా భాగస్వామి అవుతోందని చెప్పుకొచ్చారు. నైపుణ్యం ఉన్న యువత, మానవ వనరులు, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఏపీని మంత్రి నారా లోకేష్ తీర్చిదిద్దుతున్నారని కరణ్ అదానీ ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌కు అనుగుణంగా ఏపీకి అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాలు వస్తున్నాయని జీఎంఆర్ సంస్థ చైర్మన్ గ్రంధి మల్లిఖార్జునరావు వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో మల్లిఖార్జునరావు పాల్గొని ప్రసంగించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంలో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ ఏరో స్పేస్ ఎకోసిస్టంను ఆంధ్రప్రదేశ్‌లో సిద్ధం చేస్తున్నామని వివరించారు. మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్ హాలింగ్ కేంద్రం కూడా భోగాపురం ఎయిర్ పోర్టుకు వస్తోందని వెల్లడించారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలు ఏపీలో ఇప్పుడు సాకారం అవుతున్నాయని మల్లిఖార్జునరావు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ, డేటా యుగం నడుస్తోందని భారత్ ఫోర్జ్ జాయింట్ ఎండీ అమిత్ కల్యాణి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ కూడా ఈ రంగాల్లో ముందడుగు వేస్తోందని తెలిపారు. ఏపీ వృద్ధిలో భారత్ ఫోర్జ్ కూడా భాగస్వామి అవుతోందని వివరించారు. నౌకా నిర్మాణం, పర్యాటక, తదితర రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని భారత్ ఫోర్జ్ నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇప్పటికే డిఫెన్స్ ఉత్పత్తుల తయారీలో ఏపీతో కలిసి పనిచేస్తున్నామని వివరించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు నైపుణ్యాలు కల్పించే అంశంలోనూ భారత్ ఫోర్జ్ సంస్థ భాగస్వామి అయ్యిందని అమిత్ కల్యాణి పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ భారత్ ముందుకెళ్తోందని భారత్ బయోటెక్ ఎండీ, సీఐఐ ఉపాధ్యక్షురాలు సుచిత్రా కె.ఎల్లా ఉద్ఘాటించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో సుచిత్రా కె.ఎల్లా పాల్గొని ప్రసంగించారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో స్వయం ప్రతిపత్తి సాధించేలా దేశం ముందడుగు వేస్తోందని తెలిపారు. భాగస్వామ్యం, ఆవిష్కరణలు, విలువ ఆధారిత ఉత్పత్తులతోనే ఆత్మనిర్భర్ భారత్ ఆవిష్కృతం అవుతోందని చెప్పుకొచ్చారు. కోవిడ్ లాంటి విపత్తు వచ్చినప్పుడు ప్రపంచానికి వాక్సిన్ అందించగలిగిన దేశంగా భారత్ అవతరించిందని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు జీనోమ్ వ్యాలీ లాంటి ఎకోసిస్టమ్‌ను తయారు చేశారని ఉద్ఘాటించారు. అదే జీనోమ్ వ్యాలీలో భారత్ బయోటెక్ కోవిడ్‌కు వ్యాక్సిన్ తయారు చేసి అందించిందని సుచిత్రా కె.ఎల్లా పేర్కొన్నారు.

## దేశానికి గేట్‌వేలా మారుతున్న ఆంధ్రప్రదేశ్

విశాఖపట్టణం,నవంబర్14 : దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్ మారు తోందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖను సురక్షితమైన నగరంగా కేంద్రం ఇటీవల ప్రకటించింది. పెట్టుబడిదారుల లక్ష్యంగా మన రాష్ట్రం ఎదుగుతోందని అన్నారు. ఏపీలో పరిశ్రమలు, ప్రాజెక్టులు ఏర్పాటు చేసే వారికి భూమి కొరత లేదని... వారికి వేగంగా భూములు కేటాయిస్తున్నామని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పెట్టుబడులకు అనుకూలమైన 25 పాలసీలు రాష్ట్రంలో అమల్లో ఉన్నాయని వివరించారు. శుక్రవారం విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. పెట్టుబడులకు అవసరమైన సంస్కరణలు కూడా తెచ్చామని స్పష్టం చేశారు. పరిశ్రమలకు ఇచ్చే ప్రోత్సాహకాల కోసం ఏపీలో ఎస్క్రో ఖాతా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సావరిన్ గ్యారంటీని కూడా ఇస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ పరిపాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉంది. 2047లోగా మనదేశం నంబర్ వన్ ఎకానమీ అవుతుంది. దేశంలోనే అందమైన నగరంగా విశాఖకు పేరుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సదస్సుకు 72 దేశాల ప్రతినిధులు వచ్చారన్నారు. ప్రజలు, వనరులు, సాంకేతికతను సమర్థంగా వాడుకుంటే తిరుగులేదన్నారు. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే పరిస్థితి వచ్చింది. పేదరికం, అసమానతలు రూపుమాపేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.. గ్రీన్‌ఎనర్జీ వినియోగం, స్వచ్ఛాంధ్ర దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఐటీలో మనవాళ్లే ముందుంటున్నారు. ఏపీకి స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ వస్తున్నాయి. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీలో మన రాష్ట్రమే ముందుంది. ఏపీకి అనేక కంపెనీలు వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయి. అరకు కాఫీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. కేవలం 17 నెలల్లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయని ఉద్ఘాటించారు. ఏపీ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కూడా దక్కుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 0.5 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు, 50 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని నొక్కిచెప్పారు. వచ్చే పదేళ్లలో వన్ ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షిస్తామనే విశ్వాసం తమకుందని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
మిషన్ భగీరథ విభాగం
సూపరింటెండింగ్ ఇంజనీర్,మిషన్ భగీరథ,సర్కిల్ హైదరాబాద్
NIT.నం.AE3/MB/2BHK/మొయినాబాద్/అజీజ్‌నగర్/TGHCL/టెండర్లు/16/2025-26 తేదీ:13.11.2025
తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లోని 2BHK కాలనీలలో మౌలిక సదుపాయాలు,అంచనా వ్యయం-రూ.20.35 లక్షలు
టెండర్ నోటీసు నెం.AE3/MB/2BHK/మొయినాబాద్/అజీజ్‌నగర్/TGHCL/ టెండర్లు/16/2025-26, తేదీ :13.11.2025

| | | |
|---|---|---|
| 1 | టెండర్ పత్రాలు: ఇప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి | 19.11.2025 నుండి 03.12.2025 వరకు మధ్యాహ్నం 03:30 వరకు |
| 2 | టెండర్లు ఈ తేదీ వరకు స్వీకరించబడును | 03.12.2025 మధ్యాహ్నం 03:30గంటల వరకు |
| 3 | సాంకేతిక బిడ్ ప్రారంభ తేదీ | 03.12.2025 మధ్యాహ్నం 4.00 గంటల వరకు |
| 4 | ఫైనాన్షియల్ బిడ్ ప్రారంభ తేదీ | 05.12.2025 మధ్యాహ్నం 3.00 గంటలకు |
| 5 | కాల్ నెం | టెండర్-1వ కాల్ |
| 6 | సంబంధిత అధికారి | సూపరింటెండింగ్ ఇంజనీర్, సర్కిల్ హైదరాబాద్ |
| 7 | సెల్ నెంబర్ | 9100121084 |

Sd/
సూపరింటెండింగ్ ఇంజనీర్,
మిషన్ భగీరథ సర్కిల్, హైదరాబాద్
DIPR RO NO.10661 -PP/CL/ADVT/1/2025-26 DT: 14-11-2025

# సంపాదకీయం

## బీహార్ ఫలితాలు రాహుల్‌కు గట్టి గుణపాఠం!

బీహార్ ఎన్నికల ఫలితాలు మొత్తం కేవలం మోడీ, అమిత్ షాల వ్యూహంలోనే నడిచాయి. వారిద్దరే ప్రధాన ప్రచారకులుగా ముందుండి నడిచారు. నితీశ్ కుమార్‌ను ముందు నిలబెట్టి యుద్ధం చేసింది ఈ ఇద్దరే అని చెప్పడంలో సందేహం లేదు. నిజానికి బిజెపికి పూర్తి మెజార్టీ వచ్చే అవకాశం ఉన్నా, నితీశ్‌ను వదులు కోరాదన్న నిర్ణయంతో ముందుకు సాగిన తీరు చూస్తే..బిజెపి వ్యూహం అర్థం చేసుకోవచ్చు. అన్నింటికి మించి సర్ తో లాపతా లేని ఓటర్లను తొలగించాలన్న కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం కూడా బిజెపిదే. బీహార్‌లో చొరబాటుదారులు ఓటర్లుగా మారి శాసించే స్థాయికి వచ్చారు. ఇది బెంగాల్, బీహార్‌ల్లోనే ఎక్కువ శాతంగా ఉంది. దీనిని బిజెపి బాగా అధ్యయనం చేసింది. ఇలా దేశంలో తిష్టవేసిన చొరబాటుదారులు బీహార్‌లో, బెంగాల్లో ఉండకుండా చేసేందుకు పక్కా ప్రణాళిక రచించి సాహసోపేతంగా ఓటర్ల తొలగింపు ప్రక్రియను చేపట్టారు. నిజానికి రాహుల్ దీనిని స్వాగతించి ఉంటే ఆయన ప్రతిష్ట పెరిగేది. కానీ అలా చేయకపోవడం వల్ల ఆయన పట్ల ప్రజల్లో కూడా వ్యతిరేకత వచ్చింది. ఓట్ల తొలగింపు వ్యవహారాన్ని ఓట్ చోరీ పేరుతో రాహుల్ చేసిన యాగీ అంతాఇంతా కాదు. పక్క ఇంట్లో దొంగ ఓట్లు ఉన్నాయని తెలిసినా ఏమీ చేయలేని ప్రజలు ఎన్నికల సంఘం వాటిని తొలగిస్తే స్వాగతించారు. అలాగే వాటి తొలగింపును వ్యతిరేకించిన రాహుల్‌ను తిరస్కరించారు. చోరీ ఓట్ల గురించి సుప్రీంలో కేసు వేశారు. తొలగించిన వారిలో ఒక్కరు కూడా తమ ఓటు పోయిందని అఫిడవిట్ దాఖలు చేసినా సమీక్షిస్తామని సుప్రీం తెలిపింది. అలా ఓట్లు పోయినవారితో అఫిడవిట్ వేయాలని రాహుల్‌కు సుప్రీంకోర్టు సూచించినా..ఆ పని చేయలేకపోయారు. ఎందుకంటే తొలగించిన ఓట్లలో ఉన్నవారంతా చనిపోయినవారు, లేదా బీహార్ వదిలి వెళ్లిన వారు లేదా దొంగతనంగా ఓటర్లుగా చేరిన వారని తేలిపోయింది. అందుకే రాహుల్ ఓట్ చోరీ ప్రచారం ఫలించలేదు. రాహుల్‌తో ఘట్‌బంధన్ పెట్టుకున్న తేజస్వీ యాదవ్ కూడా నిండా మునిగారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్‌ది ధృతరాష్ట్ర కౌగిలి. దానిలో ఎవరు కూడా ఇమడలేదు. వంశపారంపర్య పార్టీగా అనేక సార్లు అధికారం వెలగబెట్టింది. తమ పాలనలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై మాట్లాడకుండా బిజెపిని ఎండగడుతూ పోవడం కూడా కాంగ్రెస్‌కు, దాని వెంట ఉన్న పార్టీలను దెబ్బ కొట్టింది. బాగా లోతుగా విశ్లేషిస్తే...ఆపరేషన్ సిందూర్, సర్జికల్ స్ట్రయిక్స్, ఓటర్ల సవరణ వంటి కీలక అంశాలన్నింటినీ ఏదో రకంగా కాంగ్రెస్ వ్యతిరేకంచడమో లేదా తిరస్కరించడమో జరిగింది. బీహార్ రెండోదశ ఎన్నికలకు ముందు ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపైనా కాంగ్రెస్ విమర్శలు చేసింది. ఇది నిఘా వైఫల్యం అని విమర్శించింది. నిజానికి అంతకుముందే భారీ ఎత్తున పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. దీనిని ప్రస్తుతించలేకపోయారు. ఎవరు అధికారంలో ఉన్నా నిఘా అన్నది కొనసాగుతుంది. కానీ ఇవేవీ తెలియ కుండా బురదజలలే రాజకీయాలను రాహుల్ ముందుకు తీసుకుని వచ్చారు. ఇదికూడా ప్రజల ఆగ్రహానికి కారణమయ్యింది. అందుకే బీహార్‌లో ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. అధికార జేడీ(యూ), బీజేపీ పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమిని దించి ఈసారి ఎలాగైనా అధికారం చేపడదా మని కలలు కన్న కాంగ్రెస్, ఆర్జేడీకి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారనే చెప్పాలి. ఎంతగా అంటే మళ్లీ మాట్లాడ కుండా కోలుకోలేని షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు బీహార్‌లో పనిచేయలేదు. బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. బీహారీలు మళ్లీ ఎన్డీయేకే జై కొట్టారు. ఎన్‌డిఎ కూటమి ఆధిక్యంలో మ్యాజిక్ ఫిగర్ 122ను దాటి 191 స్థానాల్లో జోరు ప్రదర్శించడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ ఎన్నికల్లో తమదే విజయం అంటూ చెప్పుకున్న ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్.. ఫలితాల్లో హాఫ్ సెంచరీని కూడా చేరుకోలేక పోవడం గమనార్హం. 2020 ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీ ఏకంగా 114 స్థానాల్లో గెలుపొందింది. ఈ ఎన్నికల్లో అందులో సగం స్థానాలను కూడా దక్కించుకోలేక పోవడం గమనార్హం. ఇవన్నీ కూడా కాంగ్రెస్, రాహుల్ అనుసరించిన జాతి వ్యతిరేక చర్యలుగా ప్రజలు భావించారు. దేశంలో కొత్తనీరు వస్తోంది. వారంతా దేశం ఏ దిశగా పయనిస్తుందో చూస్తున్నారు. ప్రపంచ దేశాలతో పోల్చి చూస్తున్నారు. ఈ సమయంలో మోడీతో రాహుల్‌ను పోల్చుకున్నప్పుడు వారు తప్పకుండా మోడీవైపు ఉన్నారు. అలాగే లాలూ పరిపాలనా కాలాన్ని, నితీశ్ వ్యవహార శైలిని కూడా గమనిస్తూ వచ్చారు. బీహార్‌లో గత రెండు దశాబ్దాలుగా నితీశ్ కుమార్ ఏకఛత్రాధిపత్యం సాగిస్తున్నారు. ఏ కూటమి అధికారంలోకి వచ్చినా ముఖ్యమంత్రి స్థానంలో మాత్రం నితీశ్ కొనసాగుతున్నారు. 2014-2015లో ఒక ఏడాది మినహా గత 20 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి కుర్చీ నుంచి నితీశ్ తప్పుకోవడం లేదు. ఎన్నికల్లో ఏ పార్టీకి ఎక్కువ స్థానాలు వచ్చినా, ఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసినా నితీశ్ మాత్రం సీఎంగానే కొనసాగుతున్నారు. అయితే ఈసారి నితీశ్ పార్టీ గెలుపు కష్టమని చాలా మంది అంచనా వేశారు. వయస్సు అయిపోయిందన్నారు.. ఈసారి కష్టం అన్నారు. అయినా నితీశ్ మాత్రం ఎన్‌డిఎ ఛత్రం కింద అయితినే విజయం సాధ్యమని నమ్ముకున్నారు. ఎన్నో కలుమత రాజీకాలతో నిండిన బీహార్ రాజకీయాల్లో నితీశ్ తిరుగులేని నేతగా నిలిచారు. సాధారణ కుర్మీ కుటుంబంలో జన్మించిన నితీశ్, చిన్నప్పుడు రాజకీయాలకు చాలా దూరంగా ఉన్నారు. అయితే 1970ల చివర్లో జేపీ ఉద్యమంతో ప్రజా జీవనంలోకి అడుగుపెట్టిన నితీశ్ రాజకీయ ప్రయాణం ఓ విజయగాథగా మారింది. నితీశ్ ఎదుగుదల ఒక్కరోజులో జరగలేదు. నిశ్శబ్దం, పట్టుదల, కష్టపడి పనిచేయడం.. ఇవే ఆయన్ని ముందుకు నడిపించాయి. పాత వారిని వదులుకోవడం, కొత్త కూటములు కట్టడం, మళ్లీ పాత వాటిలోకి తిరిగి పోవడం.. నితీశ్ నిర్ణయాలు ఎప్పుడూ ధైర్యంగా, ఊహించని విధంగా సాగాయి. ఎప్పుడు ఏ కూటమిలోకి వెళ్లాలి, ఏ సమయంలో ఏ కూటమి నుంచి బయటికి రావాలి అనేది నితీష్ కుమార్ బాగా అధ్యయనం చేశారని చెప్పొచ్చు. అందుకే ఎన్‌డిఎలో ఉండడం, వెళ్లిపోవడం జరిగింది. ఎలాంటి నిర్ణయం తీసుకున్నా నితీశ్ అడుగు ముందుకే పడింది. బీహార్ వాసుల జీవితాలను కొంతమేరకు అయినా మెరుగు పరిచిన నాయకుడిగా నితీశ్ మన్ననలు అందుకున్నారు. రాష్ట్రంలో వైద్య, విద్య ప్రమాణాలను మెరుగు పరిచారని పేరు సంపాదించారు. లాలూ హయాంలో మొత్తం కుటుంబపాలన సాగింది. లాలూ లేదంటే రబ్రీ కాదంటే ఇప్పుడు తేజస్వీ వచ్చారు. కాంగ్రెస్‌లో కూడా అదే కనిపిస్తోంది. ఇవన్నీ కూడా బిజెపి బాగా అధ్యయనం చేసి ప్రచారం చేసింది. తగిన వ్యూహం పన్నింది. అందుకే గతం కన్నా మిన్నగా బిజెపి సీట్లను గెలుచుకోగలిగింది. తనకు తిరుగులేదని చాటింది. అన్నింటికి మించి బిజెపి దేశం కోసం పనిచేస్తుందని, కుటుంబ రాజకీయాలను ప్రోత్సహించదని రుజువు చేసుకుంది. రాహుల్ ఈ ఫలితాలతో అయినా తన వ్యూహం మారిస్తే మంచిది. ఇకపోతే వ్యూహకర్తగా పేరున్న ప్రశాంత్ కిశోర్ తానే రంగంలోకి దిగి దెబ్బ తిన్నారు. ప్రశాంత్ కిశోర్‌కు వ్యూహాలే తప్ప అమలు చేసేందుకు తగిన ముఖపరిచయం లేదు. అందుకే ఎన్నికల వ్యూహం బెడిసి కొట్టింది. ఈ ఫలితాలు కాంగ్రెస్‌కు, ముఖ్యంగా రాహుల్‌కు గుణపాఠం కావాలి.

## పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు





ములుగు నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): గురువారం: జెడి మల్లంపల్లి మండల వెంకటేశ్వరపల్లి బిఆర్ఎస్ నాయకులు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ భూక్య పవన్ నాయక్ (పాప) మాతృమూర్తి భూక్య రుక్కమ్మ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ ములుగు జిల్లా నాయకులు పలువురి తో పాటు భూక్య జంపన్న వెంకటేశ్వరపల్లి గ్రామానికి చేరుకొని రుక్కమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి రుక్కమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, నవంబర్- 14 (విజన్ ఆంధ్ర ): రఘునాథపాలెం మండలంలో పర్యటించి శుక్రవారం పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శంఖుస్థాపనలు చేశారు. మంత్రి ఈ సందర్భంగా మండలం లోని ఈర్లపూడి గ్రామం ఎస్సి కాలనీలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్డు, పంగిడి గ్రామం ఎస్సి కాలనీలో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి, గ్రామస్థులతో గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, విద్యుత్ సమస్యలపై ఆరాతీశారు. ఇండ్లపై వెళుతున్న విద్యుత్ తీగల తరలింపు పై కార్యాచరణ చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలో ఇంకనూ ఎన్ని ఎక్స్టెన్షన్ స్తంభాలు అవసరముంది నివేదిక సమర్పించాలన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్న రైతులకు ప్రభుత్వ ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ అధికారి జి. పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## గుండెపోటుతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి మృతి






హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థి ఒకరు గుండెపోటుతో మృతి చెందారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ అన్వర్ గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. కాగా మరి కాసేపట్లో ఫలితాలు వెలువడనున్న క్రమంలో అన్వర్ మృతి చెందడం కలకలం రేపింది.

# మియాపూర్ త్రివేణి 'క్రీడోత్సవ్'లో బాలల విజయ సంబరం!

### భవిష్యత్ ఛాంపియన్‌లకు స్ఫూర్తినిచ్చిన పర్వతారోహకురాలు అన్విత!







శేరిలింగంపల్లి, మియాపూర్ (నవంబర్ 14): స్థానిక మియాపూర్ త్రివేణి స్కూల్ ప్రాంగణంలో మూడు రోజుల పాటు జరిగిన త్రివేణి ప్రైమరీ స్కూల్స్ విద్యార్థుల 'క్రీడోత్సవ్' ముగింపు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆటపాటలు, ఉత్సాహం, విజయకాంక్ష కలగలిసి ఈ సంబురాలు విద్యార్థుల్లో సరికొత్త స్ఫూర్తిని నింపాయి. ఈ వేడుకలకు త్రివేణి స్కూల్స్ డైరెక్టర్ డా. వీరేంద్ర చౌదరి, ప్రముఖ పర్వతారోహకురాలు, విమెన్ పురస్కార్ అవార్డు గ్రహీత పడిమితి అన్విత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్కూల్ డైరెక్టర్ వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, "విద్యార్థులు క్రీడలు, యోగాను తమ దినచర్యలో భాగం చేసుకుంటే, వారు చేసే ప్రతీ పనిలోనూ విజేతలుగా నిలుస్తారు," అని ఉద్ఘాటించారు. కేవలం చదువులే కాకుండా శారీరక దారుఢ్యం కూడా విజయానికి సోపానమని నొక్కి చెప్పారు. పర్వతారోహకురాలు పడిమితి అన్విత మాట్లాడుతూ, "ఆటలు ఆడే బాల్యం నుండే భవిష్యత్ విజేతల ఆచరణ సాధ్యమవుతుంది. పిల్లలు ఎంచుకున్న ఆటలలో మరింత ప్రావీణ్యత సాధించాలి, అప్పుడే వారు నిజమైన ఛాంపియన్స్గా ఎదుగుతారు," అని భవిష్యత్ క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చారు. అన్విత మాటలు మైదానంలో కొత్త ఉత్తేజాన్ని నింపాయి. ఈ సందర్భంగా వివిధ త్రివేణి పాఠశాలల నుండి హాజరై అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు డా. వీరేంద్ర చౌదరి మరియు పడిమితి అన్వితల చేతుల మీదుగా మెమెంటోలు, సర్టిఫికెట్లు అందించారు. అత్యంత ఉత్సాహంగా సాగిన ఈ పోటీలలో, అన్ని జోన్ల విద్యార్థులను అధిగమించి, ఓవరాల్ ఛాంపియన్స్గా మియాపూర్ జోన్ త్రివేణి విద్యార్థులు నిలిచి, ఛాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యా సంస్థల సీఆర్‌వోలు, జాట్ టీం సభ్యులు, పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ఉత్సహపరిచారు. బాలల కేరింతలు, విజయాల ఆనందం, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఈ 'క్రీడోత్సవ్' వేడుకలు చిరస్మరణీయంగా ముగిశాయి.

# బీసీ సేనపై దుష్ప్రచారం మానుకోవా

**బీసీ సేనను రాజకీయ రంగు పూయొద్దు**

**బీసీ ఐక్యతను చూసి కొందరు చిచ్చుపెట్టే ప్రయత్నం**

**బీసీ సేన అభ్యున్నతే లక్ష్యం వదంతులకు చోటు లేదు**

**బీసీ సేన జాతీయ ప్రెసిడెంట్ బర్కా కృష్ణ వెల్లడి**



రంగారెడ్డి బ్యూరో, నవంబర్14(విజన్ ఆంధ్ర): షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో బీసీ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సంస్థ జాతీయ అధ్యక్షుడు బర్కా కృష్ణ మాట్లాడుతూ..., ఇటీవల బీసీ సేనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తక్షణమే నిలిపివేయాలని తీవ్రంగా హెచ్చరించారు. ఎమ్మెల్యే పై చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన అన్నారు. బీసీ సేన ఐక్యత, చైతన్యం చూసి కొందరు కావాలనే వదంతులను సృష్టిస్తున్నారని విమర్శించారు. ఎవరు ఎంత చిత్తశుద్ధితో పని చేస్తున్నారు అనేది ప్రజలందరికీ తెలుసు. బీసీ సేన బలాన్ని చూసి అన్ని రాజకీయ పార్టీలు ఇప్పుడు బీసీ జపం మొదలుపెట్టాయి. జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి జయ శ్రీకాంత్ వ్యాఖ్యల అర్థాన్ని వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని బర్కా కృష్ణ స్పష్టం చేశారు. బీసీ సేనను బలహీనపరచాలనే ప్రయత్నాలు విఫలమవుతాయని హెచ్చరిస్తూ...మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీయాలంటే క్షమించబోము. బీసీ సేన ఎవరి పార్టీకి వశం కాదు. ఇది బీసీ ప్రజా హక్కుల కోసం పోరాడే వేదిక అని తేల్చిచెప్పారు. బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీను మాట్లాడుతూ... షాద్‌నగర్ నియోజకవర్గంలో విస్తృత స్థాయిలో బీసీ సేన విస్తరణ కార్యక్రమాలు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు బీసీ సేనను దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం సిద్ధాంతాలు, నియమ నిబంధనలను గౌరవించే వారికే స్థానం ఉంటుంది. చిల్లర వేషాలు మానుకోవాలి, లేకపోతే దూరంగా ఉండాలని సభ్యులకు హితవు పలికారు. బీసీ సేన ప్రధాన అజెండా బీసీ సమాజ అభ్యున్నతి. విద్య, వైద్యం, ఆర్థికాభివృద్ధి, ఉపాధి, రాజకీయ అవకాశాలు కల్పించడం మా లక్ష్యం. ఆ లక్ష్యాన్ని దారి తప్పించే ప్రయత్నాలు చేయకండని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో క్షేత్రస్థాయి కమిటీ నిర్ణయం మేరకు బీసీ సేన నాయకులు కత్తి చంద్రశేఖరప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి జివ్వ సుధాకర్, మేకల వెంకటేష్, ఫరూక్‌నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజును సస్పెండ్ చేశారు. సంఘం నియమాలను ఉల్లంఘించిన సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇప్పటి నుండి బీసీ సేనకు ఇలాంటి సంబంధం లేదని కోర్ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి నుండి సంఘం నిబంధనలు అతిక్రమిస్తే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# జూబ్లీహిల్స్‌లో కార్ బే కార్

### హంసే హై కాంగ్రెస్.. కాంగ్రెస్సే హమ్ నహి.

### సీనియర్ కాంగ్రెస్ నేత జహీర్ అలీ



ఖమ్మం నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): హైదరాబాద్ లో జరిగిన ఈ కీలకమైన రాజకీయ దురదృష్టకర ఉప ఎన్నికలో 70% ముస్లింలు కాంగ్రెస్ కు ఓటు వేశారు. సీఎం రేవంత్ రెడ్డి హామీలపై ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు ఇచ్చారు, కాంగ్రెస్ కు 30 వేల ఓట్ల మెజారిటీ వచ్చే అవకాశం ఉంది. తెలంగాణలో మాత్రమే కాకుండా భారతదేశంలోని అన్ని ప్రాంతాలలో కూడా కాంగ్రెస్ కు మైనారిటీస్ బ్యాక్ బోన్ మైనారిటీస్‌అని స్పష్టంగా తెలుస్తుంది. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మైనారిటీలను అన్ని రంగాలలో ఉద్ధరించడానికి నిర్లక్ష్యం చేస్తోంది. మైనారిటీలకు అధికారంలో లేదా రాజకీయాల్లో వాటా లేకపోవడం విషాదం. ఇది చాలా బాధాకరమైనది. కాబట్టి "హం సే హై కాంగ్" "హమ్ కాంగ్ సే నహీ" అంటూ సీనియర్ కాంగ్రెస్ నేత జహీర్ అలీ ప్రకటనలు అభిప్రాయానికి తెలియజేశారు. నవీన్ యాదవ్ ఘన విజయానికి జహీర్ అలీ అభినందనలు తెలిపారు.

## సేవా కార్యక్రమాల్లో భాగంగా రోగులకు భోజన పంపిణీ



ములుగు నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): శుక్రవారం అమ్మ బాబా ఖాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి లో ని రోగులకు భోజన సదుపాయం కల్పించారు. రహదారి పక్కన మతిస్థిమితం కోల్పోయి పిచ్చివానిగా తిరుగుతున్న వ్యక్తిని చేరదీసి క్షవరం చేపించి కొత్త బట్టలు వేసి పలు జాగ్రత్తలు చెప్పారు. చలితో బాధపడుతున్న ఇద్దరు పేషెంట్లకు బ్లాంకెట్లు సమకూర్చారు. నిత్యం ప్రజాసేవకే అమ్మ బాబా ఖాన్ ఫౌండేషన్ పనిచేస్తుందని సంస్థ చైర్మన్ బాబా ఖాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్, శంకర్ గౌడ్, బొచ్చు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వారి కార్యాలయంలో వినతుల స్వీకరణ



చిత్తూరు, ( విజన్ ఆంధ్ర ) : చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వారి కార్యాలయం "ప్రజాదర్బార్ లో" శుక్రవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించి వినతులు స్వీకరించారు. ఎమ్మెల్యే వారి ఆదేశాల మేరకు.. మున్సిపల్ డీఈ రమణ, హౌసింగ్ డీఈ శ్రీధర్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల అందించిన అర్జీలపై సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అర్జీలను క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. వివిధ సమస్యలపై మొత్తం 11 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యే సహాయకులు కుమారస్వామి యాదవ్, తెదేపా నగర అధ్యక్షుడు నరేష్, నాయకులు సుబ్రి, గోపాలకృష్ణ, లీలావతి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపుతో సంబరాలను చేసుకున్న కొల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు



కొల్లాపూర్ నవంబర్ 14 : (విజన్ ఆంధ్ర) : హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు శుక్రవారం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 24 వేల 600 పైచిలుకు ఓట్లతో భారీ మెజార్టీతో గెలుపొందడంపై కొల్లాపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాసంచాలతో సంబరాలను జరుపుకున్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు డాన్సులతో బాణాసంచాలను కాల్చి ఒకరినొకరు కరాచలనం చేసుకుంటూ స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి రెండేళ్ల ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు చేసిన అభివృద్ధి పనులే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవును గెలిపించేలా చేశాయి అని టిఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో ఎన్ని జిమ్మిక్కులు చేసినప్పటికీ ఆ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కే పట్టం కట్టారని కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. అలాగే ఇంకా మూడేళ్ల సమయంలో ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా ముందుకు వెళ్తామని వాళ్లు అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికల గెలుపు సంబరాలు



నిర్మల్ నవంబర్ 14 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) నిర్మల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుని సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలను కలుపుకుంటూ పోతూ వారి అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఒక కార్యకర్తల అన్ని తానే జూబ్లీహిల్స్ లోని ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలిపించడం వారి పనికి కాంగ్రెస్ పార్టీ పనికి నిదర్శనమని అన్నారు. రాబోయే అన్ని ఎన్నికల్లో కూడా రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుస్తారని అందర్నీ మెప్పించేలా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు గెలుపు సంబరాలు



నిర్మల్ నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ఖానాపూర్): జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చౌక్ వద్ద టపకాయలు పేల్చి మిఠాయిలు తినిపించి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ వర్గాలు ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ తోట సత్యం,మున్సిపల్ మాజి చైర్మన్ అంకం రాజేందర్,కాంగ్రెస్ పార్టీ జంరల్ సెక్రెటరీ షబ్బీర్ పాషా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్,మాజీ వైస్ చైర్మన్ కావాలి సంతోష్, మైనార్టీ మండల అధ్యక్షులు సలిం ఖాన్,పట్టం మైనార్టీ అధ్యక్షుడు షౌకత్ పాషా,పరిమి సురేష్ జన్నారపు శంకర్

## ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవం



నిర్మల్ నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ఖానాపూర్): ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖానాపూర్‌లో NSS Unit ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆనందం గారు మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ గారు మన దేశానికి మొట్టమొదటి ప్రధాన మంత్రి గా చేసిన సేవలను కొనియాడారు. బాలల దినోత్సవం సందర్భంగా కళాశాల HEC-II year విద్యార్థి అడ నితిన్ ఇటీవల మహబూబాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీ లో కాంస్య పతకం సాధించిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విద్యార్థులు కలిసి విద్యార్థి నితిన్ ను మరియు కోచ్ అంబేద్కర్ గారిని సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో కళాశాల NSS ప్రోగ్రాం అధికారి శ్రీ క్యాతం సంతోష్ రెడ్డి, అధ్యాపకులు శ్రీ రాజేశ్వర్, శ్రీ హమీద్, శ్రీ మోహన్, శ్రీ నాగరాజు, శ్రీ రమేష్, శ్రీ నరహరి, శ్రీమతి నాజ్నీన్, శ్రీ సత్యనారాయణ, శ్రీ రఘువీర్, శ్రీ ఆసిఫ్, శ్రీ బాపు, శ్రీ జాకబ్, శ్రీ సుభాష్, శ్రీ మంజూం,విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు కొండంత అండ ఉచిత చేప పిల్లల పంపిణీ : ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



చిన్న శంకరం పేట నవంబర్, ( విజన్ ఆంధ్ర) : మండలంలోని గజ గట్లపల్లి లో శుక్రవారం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ను చేపట్టింది. మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి 100% రాయితీ తో చేపపిల్లల పంపిణీ చేస్తుందన్నారు. మత్స్య కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్రంలో మత్స్య సంపద పెంచాలని తద్వారా మత్స్య కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జలాశయాలలో నీరు సమృద్ధిగా ఉండడం వల్ల చేప పిల్లల పెంపకానికి అనువైన వాతావరణం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపలను దిగుమతి స్థాయి నుండి ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి ఎదగడం శుభపరిణామంపేర్కొన్నారు. చెరువును కాపాడుకోవాల్సిన బాధ్యత, చేప పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మత్స్యశాఖ అధ్యక్షులు గిర్కల యాదగిరి , వెంకటి గ్రామ మత్స్య శాఖ సభ్యులు గ్రామస్తులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విజ్ఞాన భాండాగారాలు ... గ్రంథాలయాలు

**పఠనాసక్తి పెంచడం గ్రంథాలయ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం**
**రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం. శ్రీనివాసులు**
**జిల్లాలోని అన్ని బ్రాంచ్ లైబ్రరీలలో వివిధ పోటీ పరీక్షల కొరకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశాం**
**ఆర్ వి ఆర్ ఎస్ఎస్ శర్మ**





చిత్తూరు, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ) :పఠనాసక్తి పెంచడం గ్రంథాలయ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఉదయం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం పక్కన ఉన్న జిల్లా గ్రంథాలయ సంస్థ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిత్తూరు ఆర్డీవో పాల్గొన్నారు. జాతీయ బాలల దినోత్సవం మరియు గ్రంథాల వారోత్సవాలు సందర్భంగా, కీర్తిశేషులు ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా రెవెన్యూ అధికారి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ గ్రంథాలయల్లో పోటీ పరీక్షలకు, చిన్నపిల్లలకు ఉపయోగపడే విధంగా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని అందరూ గ్రంథాలయలను సందర్శించి పుస్తకాలను చదువుకోవాలన్నారు. నేను ఈ స్థాయికి రావడానికి గ్రంథాలయాలు నాకు ఎంతగానో ఉపయోగపడ్డాయని వారానికి మూడు రోజులు గ్రంథాలయాలకు వెళ్ళి అర్ధ రోజు అక్కడే ఉండి పుస్తకాలను చదువుకునే వాడినని తెలిపారు. నవంబర్ 14 నుండి 20 తేది వరకు దేశవ్యాప్తంగా గ్రంథాలయ వారోత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న 70 శాఖ గ్రంథాలయాల్లో ఈ సంవత్సరం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ను ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎస్ ఎస్ శర్మ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని బ్రాంచ్ లైబ్రరీలలో వివిధ పోటీ పరీక్షల కొరకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి ఒక్క పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఖచ్చితంగా గ్రంథాలయాలలో ఒక గంట ఉండే విధంగా చూసుకోవాలన్నారు. గ్రంథాలయ సెస్సు నిధులు, దిన, వార పక్ష, మాస పత్రికల వివరాలు, వివిధ పోటీ పరీక్షలు సంబంధించిన పుస్తకాల వివరాలను వివరించారు. గ్రంథాలయాల అభివృద్ధికి సంబంధించి 2025-26 బడ్జెట్ ను ఆమోదించడం జరిగిందని తెలిపారు. చిత్తూరు జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ కార్యాలయం నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. 115 పుస్తక పంపిణీ కేంద్రాల ద్వారా ప్రజలకు ఎనలేని సేవలందిస్తున్నామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న గ్రంథాలయంలో మరియు జిల్లా కేంద్రంలో దాదాపుగా 6,08,614 పుస్తకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, రమారమి 65,746 మంది గ్రంథాలయంలో సభ్యత్వం కలిగి ఉన్నారని తెలిపారు. సంవత్సరానికి సరాసరి 8,90,746 పాఠకులు గ్రంథాలయాలను సందర్శిస్తున్నారని, 1,09,213 మంది పుస్తకాలను ఇళ్లకు తీసుకొని వెళ్లి చదువుకుంటున్నారని తెలిపారు. 2,03,992 మంది పాఠకులు రిఫ్రెషన్ సెక్షన్ నందు పుస్తకములను చదువుకుంటున్నారని తెలిపారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవం సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మరియు శాఖ గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం నుండి రెవెన్యూ డివిజనల్ అధికారి జెండా ఊపి ర్యాలీనీ ప్రారంభించారు. సంబంధిత అధికారులు, విద్యార్థినీ విద్యార్థులతో కలిసి గాంధీ విగ్రహం కూడలి వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో యం.వి. శ్రీధర్ రెడ్డి, అధ్యక్షులు, లయన్స్ క్లబ్ చిత్తూరు, సంబంధిత అధికారులు విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## చిత్తూరు పట్టణంలోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ తుషార్ డూడి సందర్శించి పనితీరును సమగ్రంగా పరిశీలించారు

**కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా చిత్తూరు ప్రజలకు 24/7 రక్షణ అందించడమే చిత్తూరు జిల్లా పోలీసుల దృఢ సంకల్పం**



చిత్తూరు, నవంబర్ 14 ( విజన్ ఆంధ్ర ) : ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాల నివారణ కోసం అత్యాధునిక సాంకేతిక పద్ధతులతో ఏర్పాటు చేసిన ఈ సెంటర్ ను జిల్లా ఎస్పీ ఈరోజు సందర్శించారు. సెంటర్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నియంత్రణ వ్యవస్థ, ట్రాఫిక్ మానిటరింగ్ వ్యవస్థ, అలాగే ఎమర్జెన్సీ రెస్పాన్స్ మెకానిజం వంటి అంశాలను పరిశీలించారు. సెంటర్ నెట్‌వర్క్‌కు అనుసంధానించ బడిన నగరంలోని ముఖ్య కూడళ్లలో ఉన్న సీసీ కెమెరాల దృశ్యాలను లైవ్‌గా పరిశీలించి, వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు మరియు బాలికల రక్షణ కోసం రూపొందించిన శక్తి యాప్‌లో అత్యవసర సమయంలో ఎస్ ఓఎస్ ఓ ఎస్ ఎస్ సంకేతం ద్వారా ఫిర్యాదులు అందిన వెంటనే కంట్రోల్ సెంటర్ సిబ్బంది పనితీరును పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. శక్తి యాప్‌లో అందించే ఎస్ ఓ ఎస్ సంకేతం, మహిళలు మరియు బాలికలకు రక్షణ కవచంగా పరిగణించవచ్చు. ఎస్ ఓ ఎస్ సంకేతం అందగానే, సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం చేరి, మహిళలు లేదా బాలికలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. డయల్ 112 విభాగాన్ని పరిశీలించిన ఎస్పీ, ఇది ప్రజలకు అత్యవసర పోలీసు, వైద్య, అగ్నిమాపక సేవలను అందించే అత్యంత కీలకమైన నంబర్ అని అన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పనిచేసే సిబ్బంది, డయల్ 112 సిబ్బంది, మరియు గస్తీ వాహన సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రతి కాల్ కూడా ఒక ప్రాణాంతక పరిస్థితిని సూచించవచ్చని చెప్పారు. అందుకే, కాల్ వచ్చిన వెంటనే త్వరితగతిన స్పందించడం అత్యంత అవసరం. స్పందన సమయాన్ని (రెస్పాన్స్ టైం) తగ్గించి, బాధితులకు తక్షణ సహాయం అందించడం, నేరాలను అరికట్టడం, ప్రజలలో భద్రత పట్ల నమ్మకం పెంచడం అనేది ముఖ్యమైన లక్ష్యం. ప్రతి క్షణం విలువైనదిగా భావించి, 112 కాల్‌లకు సరైన సమాధానం ఇవ్వడం, పెట్రోలింగ్ వాహనాలు వేగంగా సంఘటన స్థలానికి చేరుకోవడం, పోలీసుల బాధ్యతని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్, ఎస్.ఐ.లు సురేంద్ర, శ్రీమతి మోబీన్ తాజ్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయవాది పుట్ట అనిల్ పై నిర్మల్ లో జరిగిన దాడికి నిరసనగా కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపిన ఖానాపూర్ న్యాయవాదులు



నిర్మల్ నవంబర్14: (ఖానాపూర్ విజన్ ఆంధ్ర): శుక్రవారం కోర్టు ప్రాంగణం వద్ద ఖానాపూర్ న్యాయవాదులు కోర్టు విధులని బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సురేష్ మాట్లాడుతూ నిర్మల్‌లోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో 12-11-2025 న జరిగిన ఈ సంఘటనను ఖానాపూర్ బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోందని పోలీసులు న్యాయవాది శ్రీ పి. అనిల్ కుమార్ వాహనాన్ని ధ్వంసం చేయడం సరి కాదని రక్షణ కల్పించాల్సిన పోలీసులు ఇలా బాధ్యతరహితంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు న్యాయవాదుల పై దాడి న్యాయ వ్యవస్థపై దాడి చేయడమే అవుతుందని అన్నారు.ఈ సందర్భంగా తమ మాతృ బార్ అసోసియేషన్ నిర్మల్ కు సంఘీభావంగా, వారి పిలుపు మేరకు, ఈ చట్టవిరుద్ధమైన చర్యకు వ్యతిరేకంగా మా బలమైన నిరసనను వ్యక్తం చేస్తూ బార్ అసోసియేషన్ 13-11-2025 నుండి 17-11-2025 వరకు కోర్టు విధులను బహిష్కరించి నిరసనలో పాల్గొంటున్నామని తెలిపారు ఈ సంఘటన కు బాధ్యులైన పోలీసు సిబ్బంది పై అధికారులపై తక్షణమే క్రమశిక్షణా మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం సురేష్ ప్రధాన కార్యదర్శి రాజలింగం, న్యాయవాదులు మట్టేరి రాజశేఖర్,వెంకట్ మహేంద్ర, శివ,షబ్బీర్ పాష,సలీమ్ ఖాన్,షేఖ్ ఖదీర్, రచమల్ల అశోక్,ఎర్ర రవి, కదర్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## తైవాన్ లో జరిగిన 50వ అంతర్జాతీయ క్వాలిటీ కంట్రోల్ సర్కిల్స్ కన్వెన్షన్ (ఐసిక్యుసీసీ 2025),లో 13 గోల్డ్ అవార్డులు గెలుచుకున్న అమర రాజ




తిరుపతి, నవంబర్ 14 ( విజన్ ఆంధ్ర ) : టైవాన్‌లోని టైపీ నగరంలో జరిగిన 50వ అంతర్జాతీయ క్వాలిటీ కంట్రోల్ సర్కిల్స్ కన్వెన్షన్ ( ఐసిక్యుసిసి 2025) లో అమర రాజా గ్రూప్ మరోసారి అసాధారణ విజయం సాధించింది. 14 దేశాల నుండి పాల్గొన్న 884 బృందాల పోటీలో, అమర రాజా తరపున పాల్గొన్న 13 బృందాలన్నీ గోల్డ్ అవార్డులను సాధించాయి. ఈ విశేష విజయం సంస్థ యొక్క ప్రపంచ-స్థాయి నాణ్యతా ప్రమాణాలు మరియు నిరంతర మెరుగుదల పట్ల నిబద్ధతను మళ్ళీ నిరూపిస్తుంది. ఐసిక్యుసిసి వేది ప్రపంచవ్యాప్తంగా నాణ్యతా పద్ధతులు, సమస్య పరిష్కార విధానాలు, బృంద ప్రాతిపదికన ఆవిష్కరణల ప్రదర్శనకు అత్యుత్తమ వేదికగా గుర్తింపు పొందింది.

ఈ అంతర్జాతీయ వేదికపై అమర రాజా సాధిస్తున్న వరుస విజయాలు సంస్థలో ఉన్న ఆపరేషనల్ ఎక్సలెన్స్ మరియు ప్రజా-కేంద్రిత సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. ఈ సందర్భంగా అమర రాజా ఎనర్జీ & మొబిలిటీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హర్షవర్ధన్ గౌరీనేని మాట్లాడుతూమా ఉద్యోగుల క్రమశిక్షణ, కృషి, మరియు నిబద్ధతకు ఈ విజయం గొప్ప నిదర్శనం. అంతర్జాతీయ వేదికపై సాధించిన ఈ గౌరవం అమర రాజా నాణ్యత, ఆవిష్కరణ, మరియు సామర్థ్య వికాసంపై ఎంతో దృష్టి పెట్టిన సంస్థ అని మరొకసారి నిరూపిస్తోంది. భవిష్యత్తులో కూడా మా వ్యవస్థలను బలోపేతం చేస్తూ, మా ఉద్యోగ లను ప్రపంచ-స్థాయి ప్రదర్శనకు సిద్ధం చేయడంలో ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాం అని పేర్కొన్నారు.

అమర రాజా ఎనర్జీ & మొబిలిటీ చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ నరసింహులు నాయుడు మాట్లాడుతూ అమర రాజాలో నాణ్యత అనేది ప్రతి చర్యకు మార్గదర్శకమైన ప్రాథమిక దృక్పథం. ఈ అవార్డులు సహకారం మరియు ఆవిష్కరణలతో అసాధారణ ఫలితాలను సాధించగలమనే మా నమ్మకాన్ని మరింత బలపరుస్తాయి అని అన్నారు. ఈ 13 గోల్డ్ అవార్డులు, సంస్థలోని ప్రతి స్థాయి వరకు నాణ్యతా సంస్కృతిని వ్యాప్తి చేయాలనే అమర రాజా యొక్క అచంచల నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయి. బలమైన ప్రాసెసులు, శక్తివంతమైన బృందాలు, మరియు కస్టమర్లకు ,సమాజానికి సుస్థిరమైన విలువను అందించాలనే సంకల్పం ఈ విజయానికి మూలాధారం. ఈ అవార్డ్స్ గెలుచుకున్న అన్ని బృందాలకు అమర రాజా చైర్మన్ గల్లా జయదేవ్ గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాణిపాకం శ్రీ స్వామి వారి హుండీ లెక్కింపు ఆదాయం -1,76,77,666/- రూపాయలు



కాణిపాకం, నవంబర్ 14 ( విజన్ ఆంధ్ర ) : చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలంలో వెలిసిన స్వయంభూ కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి హుండి లెక్కింపు శుక్రవారం కాణిపాకం దేవస్థానం ఆస్థాన మండపము నందు నిర్వహించారు. దీని ద్వారా 28 రోజులకు గాను 1,76,77,666/- రూపాయలు, ఆదాయం వచ్చినట్లు దేవస్థానం ఈవో పెంచల కిషోర్ తెలిపారు. బంగారం - 53 గ్రాములు, వెండి - 790 గ్రాములు, గో సంరక్షణ హుండీ ద్వారా - 15,103/- రూపాయలు. నిత్య అన్నదానం హుండీ ద్వారా - 15,673/- రూపాయలు. ఫారిన్ కరెన్సీ యూఎస్ఏ - 1357. డాలర్స్, ఇంగ్లాడ్ - 35. డాలర్స్, యూఏఈ - 145. దిరామ్స్, కెనడా - 5. డాలర్స్, సింగపూర్ - 2. డాలర్స్, ఆస్ట్రేలియా - 235. డాలర్స్, యూరో - 15. యూరో, ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెంచల కిషోర్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నవారు డి.ఈ.ఓ సాగర్ బాబు, ఏఈఓలు ఎస్వికృష్ణారెడ్డి, రవీంద్రబాబు, హరిమాధవరెడ్డి, ధనంజయ, ప్రసాద్, ధనంజయ , సిఎఫ్ఓ నాగేశ్వరరావు, పర్యవేక్షకులు కోదండపాణి, శ్రీధర్ బాబు, దేవస్థానం సిబ్బంది, సేవకులు, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ, తదితరులు పాల్గొన్నారు.

## బాబాయ్‌ని హత్య చేసి బాత్రూంలో పడేశారు నాడు...

**టీటీడీ పరకామణి చోరీ కేసులో మాజీ ఏవీఎస్ఓ ని చంపి రైల్వే పట్టాల పైన పడేశారు నేడు**



చిత్తూరు, నవంబర్ 14 ( విజన్ ఆంధ్ర ) : పరకామణి కేసులో కీలక సాక్షి , ఫిర్యాదుదారుడైన మాజీ ఏవీఎస్ఓ సతీష్ కుమార్ ది వైసీపీ చేసిన హత్య పరకామణి చోరీ కేసు ను పక్కదారి పట్టించడానికి, అసలు నిందితులను కాపాడడం కోసం వైసీపీ నాయకులు కుట్ర పన్ని సతీష్ కుమార్ ని అత్యంత కిరాతకంగా హత్య చేసి రైల్వే ట్రాక్ పైన పడేశారని, బాబాయ్ వైయస్ వివేకానంద రెడ్డిని హత్య చేసి బాత్రూంలో పడేసినట్లు, పరకామని చోరీ కేసులో కీలక సాక్షి, మరియు ఫిర్యాదుదారున్ని కొట్టి చంపి రైల్వే ట్రాక్ పైన పడేశారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, విమర్శించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశమై వైయస్సార్ పార్టీ పై విమర్శిస్తూ సాక్షుల్ని తారుమారు చేయటం, సాక్ష్యుల్ని అడ్డు తొలగించడం వైసిపికి వెన్నతో పెట్టిన విద్య,. నెయ్యి కల్తీ నెయ్యి కేసు మరియు పరకామణి కేసుల్లో ఇతర సాక్షులకు కూడా వైసీపీ నాయకుల నుండి ప్రమాదం పొంచి ఉందిని తెలిపారు. చిత్తూరు జిల్లా టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రెస్ మీట్ లో కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, సెల్ అధ్యక్షుడు మేషక్ ,తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి హేమాద్రి నాయుడు, బీసీ సెల్ జిల్లా పూతలపట్టు అధ్యక్షుడు ధరణి ప్రకాష్, జిల్లా రైతు సంఘం కార్యదర్శి జైపాల్ లు తదితరులు పాల్గొన్నారు.

## బాలసదనంలో జాతీయ బాలల దినోత్సవ సంబరాలు



ములుగు నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా కేంద్రం లోని బాల సదనం లో "జాతీయ బాలల దినోత్సవం" సందర్భంగా "బాలల హక్కుల వారోత్సవాల్లో" భాగంగా జిల్లా బాల పరిరక్షణ విభాగము ఆధ్వర్యంలో బాల సదనం సూపరింటెండెంట్ కావ్య అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. బాలల దినోత్సవం సందర్భంగా బాల సదనం లోని చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలల దినోత్సవం అనేది చిన్నారులకు పండుగ రోజు అని అన్నారు. చిన్నారులు ఈ సమాజం ఎంతో అమూల్యమైన సంపదని అని, వారి హక్కుల పరిరక్షణ కొరకు అంకితభావంతో పని చేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగం పై మాత్రమే కాకుండా పౌరులు ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాల పరిరక్షణ అధికారి జె.ఓంకార్, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది మీర్జా బేగ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పొలం బాట పట్టిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




ఖమ్మం ఆర్సి, నవంబర్ 14 ( విజన్ఆంధ్ర ): .రఘు నాథ పాలెం మండలంలో పొలాలు సందర్శిం చిన మంత్రి తుమ్మల పామాయిల్ సాగు చేయాలని రైతులకు సూచన చేశారు.పత్తి మొక్కజొన్న సాగుకు బదులు పామాయిల్ సాగుతో రైతులకు లాభాలు పామాయిల్ సాగు ప్రోత్సహించాలని అధికా రులకు నేతలకు దిశానిర్దేశం పత్తి మొక్క జొన్న పంటల సాగుకు ప్రత్యామ్నాయంగా పామాయిల్ సాగు చేపట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు వివరించారు. శుక్రవారం నాడు రఘు నాథపాలెం మండలంలో పర్యటించిన మంత్రి తుమ్మల పోలాల వద్ద ఆగి రైతులతో ముచ్చటించారు.మొక్కజొన్న సాగు చేస్తున్న ఓ రైతు పొలం వద్ద ఆగి పామాయిల్ సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పించారు.తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలం లాభాలు ఉంటాయని వివరించారు.మొక్కలు డ్రిప్ ఎరువులు సబ్సిడీ సాయం అందిస్తామని పామాయిల్ సాగు తో రైతులకు మహర్దశ పట్టనుందని మంత్రి తుమ్మల వెల్లడించారు.గ్రామాల్లో నేతలు ఉద్యాన శాఖ అధికారులు పామాయిల్ సాగు ప్రోత్సహించాలని మంత్రి తుమ్మల దిశానిర్దేశం చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో డివిజన్ల వారీగా బాధ్యతలు తీసుకున్న మంత్రులు




హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో డివిజన్లవారీగా బాధ్యతలు తీసుకున్న మంత్రులు.. రహమత్నగర్లో పూర్తి మెజారిటీ తెచ్చి పెట్టిన మంత్రి పొంగులేటి. వెంగళరావునగర్లో ఓట్లు రాబట్టిన తుమ్మల,వాకిటి శ్రీహరి, వెంగళరావు నగర్లో కమ్మ సామాజిక వర్గాన్ని ఏకతాటిపైకి తీసుకురావడంలో తుమ్మల కీలక పాత్ర.. షేక్పేటలో అంతంత మాత్రమే ప్రభావం చూపించిన మంత్రులు కొండా సురేఖ,వివేక్.. ఎర్రగడ్డలో మెజారిటీ చూపించిన మంత్రి రాజనర్సింహ..యూసుఫ్గూడలో మెజారిటీ సాధించిన మంత్రులు ఉత్తమ్,పొన్నం

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.. నవంబర్ 17 నుంచి భారీ వర్షాలు



హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 14 (విజన్ఆంధ్ర ): బంగాళా ఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నవంబర్ 17న అల్పపీడనం ఏర్పడనుండగా.. అక్కడికి మరో రెండు లేదా మూడు రోజుల పాటు ఏపీ, తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించారు.

ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

బిఈ అల్పపీడన ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో కూడా భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు అంటున్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్, కామారెడ్డి, వరంగల్, సిద్ధిపేట, మెదక్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వర్షాలు, చలి తీవ్రత అధికంగా ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## శ్రీచైతన్య లో పిల్లల దినోత్సవ వేడుకలు



ఖమ్మం నవంబర్14 ( విజన్ ఆంధ్ర ): శ్రీ చైతన్య స్కూల్, మామిళ్లగూడెం బ్రాంచ్లో పిల్లల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పించి కార్యక్రమాలు ప్రారంభించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందర్నీ అలరించాయి.ప్రీ ప్రైమరీ విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్సెస్లో అందరినీ ఆకర్షించారు. ప్రైమరీ విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థుల కోసం వివిధ రకాల ఆటలను నిర్వహించగా, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువైన సందేశాలు అందించి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపాల్ నీరజ, హై స్కూల్ డీన్ ఉమా, ప్రైమరీ ఇన్ఛార్జ్ రేణుక, ప్రీ ప్రైమరీ ఇన్ఛార్జ్ గీత, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో చదువు ప్రధాన లక్ష్యంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): చదువే ధ్యేయంగా ధైర్యంగా ముందుకు సాగాలని, విద్యార్థి దశలో చదువు ప్రధాన లక్ష్యంగా ఉండాలని స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితేనే బలమైన భవిష్యత్తు నిర్మించుకోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా దిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్ లెర్న్ టు రీడ్ కార్యక్రమం లో భాగంగా శుక్ర వారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ని తన ఛాంబర్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్ లో ఇంటర్వ్యూ నిర్వహించి అభిరుచులు, రోల్ మోడల్పై విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముఖాముఖి నిర్వహించారు.

# ప్రజాస్వామ్యం ముసుగులో కల్వకుంట్ల కుటుంబం "పచ్చి రౌడీలు"

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**
**ఇది బిఆర్ఎస్ అహంకారానికి చెంప దెబ్బ**
**జూబ్లీహిల్స్ ప్రజల చక్కని తీర్పు**
**బిఆర్ఎస్ కు కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ రెండు చెంప దెబ్బలు గట్టిగా తగిలాయ్**
**గ్రామాల్లో ప్రజలు ఇచ్చే తీర్పుకు మూడో చెంప దెబ్బ తప్పదు**
**షాద్ నగర్ లో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ గెలుపు సంబరాలు**
**ముందు ప్రజాక్షేత్రంలో.. ఆ తర్వాత జైలుకు ఖాయం..**
**మీడియాకు స్వీట్లు తినిపించిన ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**



రంగారెడ్డి బ్యూరో,నవంబర్ 14(విజన్ ఆంధ్ర): జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు చాలా చక్కని తీర్పు ఇచ్చారని ఈ గెలుపు బిఆర్ఎస్ పార్టీకి కల్వకుంట్ల కుటుంబ నాయకుల అహంకారానికి చెంపపెట్టు లాంటిదని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సంచలన గెలుపును పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడారు. ఫామ్ హౌస్ కు పరిమితమైన కేసీఆర్ ను నమ్ముకుంటే ఏం జరుగుతుందో జూబ్లీహిల్స్ ప్రజలు నిరూపించారని ఇది కల్వకుంట్ల కుటుంబానికి చెంపపెట్టు అని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నామన్న సోయి లేకుండా బాధ్యతగా మాట్లాడకుండా నవీన్ యాదవ్ ఆయన కుటుంబాన్ని రౌడీలు గుండాలు అంటూ విమర్శించారని కానీ ప్రజలు ఎవరు రౌడీలో ఎవరు గుండాలో తేల్చేసారని ఈ గెలుపు దీనికి నిదర్శనం అని అన్నారు. తెలంగాణలో పచ్చి రౌడీలు గుండాలు కల్వకుంట్ల ఫ్యామిలీ అని అన్నారు. వాళ్ల దారుణాలు దౌర్జన్యాలు తెలంగాణ ప్రజలకు తెలియనిది కాదని అన్నారు. ప్రజలు ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని చక్కని తీర్పు ఇచ్చారని అన్నారు. కల్వకుంట్ల కుటుంబమే ఆలీబాబా 40 దొంగలు అని అన్నారు.

రాజకీయ విలువలు దిగజార్చారు..

జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు రాజకీయ విలువలు దిగజార్చారని ఎమ్మెల్యే శంకర్ మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నామన్న సంగతి మరిచి నోటికి హద్దు పద్దు లేకుండా విమర్శలు గుప్పించారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో ప్రజా ప్రభుత్వం ఎన్నో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుంటే వాటిని జీర్ణించుకోలేక ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఎంతో విజ్ఞులని ఏ సమయంలో ఎలా స్పందించాలో వారికి తెలుసని అందుకే ఎవరికి ఎక్కడ కరువు కాల్చి వాత పెట్టాలో అక్కడ పెట్టారని అన్నారు. కెసిఆర్ ను తెలంగాణ ప్రజలు ఫామ్ హౌస్ కు పరిమితం చేశారని ఇక ఇది కంటిన్యూ అవుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అయ్యాక బిఆర్ఎస్ పార్టీకి మొదటి చెంపదెబ్బ కంటోన్మెంట్ ద్వారా తగిలిందని రెండవ చెంప దెబ్బ జూబ్లీహిల్స్ కొట్టిందని ఇక మూడో చెంప దెబ్బ గ్రామాల్లో ప్రజలు స్థానిక రూపంలో కుట్టబోతున్నారని ఎమ్మెల్యే శంకర్ జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ గెలుపు చారిత్రాత్మకమని పేరుకే సంపన్నులు ఉంటారని చెబుతారని కానీ ఇక్కడ మొత్తం పేద ప్రజలే ఎక్కువ శాతం ఉన్నారని అన్నారు. నవీన్ యాదవ్ ను గెలిపించిన ప్రజలకు కోటి దండాలు పాదాభివందనాలు అంటూ శంకర్ తెలిపారు.

ముందు ప్రజాక్షేత్రంలో.. ఆ తర్వాత జైలుకు ఖాయం.. : తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం చేసిన ఆర్థిక దోపిడీ దౌర్జన్యాలు అక్రమాలపై జైలు శిక్ష తప్పదని ముందుగా ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్పి ఆ తర్వాత చివర కొరకు జైలు చిప్పకూడు తప్పదని ఎమ్మెల్యే శంకర్ హెచ్చరించారు. కల్వకుంట్ల కుటుంబానికి జైలు ఊచలు లెక్కపెట్టే రోజులు దగ్గర పడ్డాయని అంతకంటే ముందు ప్రజాక్షేత్రంలో శిక్షించి ఆ తర్వాత చట్టం తన పని తాను చేసుకోబోతుందని శంకర్ సూచనప్రాయంగా తెలిపారు. అహంకారంతో విర్రవీగుతూ గత పదేళ్లలో ఎన్నో కుంభకోణాలు చేశారని ఆరోపించారు. చేసిన పాపానికి శిక్ష అనుభవించక తప్పదని అన్ని దశలవారీగా జరుగుతాయని శంకర్ అన్నారు.

మీడియాకు స్వీట్లు తినిపించిన ఎమ్మెల్యే : షాద్ నగర్ మీడియా సమావేశం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియా ప్రతినిధులకు సంతోషంతో స్వీట్లు తినిపించారు. జూబ్లీహిల్స్ గెలుపు సందర్భంగా ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కూడా ఎంతో గొప్పదని వారు అనేక విషయాలు జూబ్లీహిల్స్ ఎన్నికల ద్వారా ప్రజలకు వివరించారని అందుకే మీడియా కూడా ఈ సంతోషంలో భాగస్వాములే అంటూ ఎమ్మెల్యే శంకర్ మీడియా ప్రతినిధులకు స్వీట్లు తినిపించారు.

ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంలో సంబరాలు: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున జూబ్లీహిల్స్ సంబరాలు జరిపారు. బ్యాండ్ బాజాలతో స్వీట్ల పంపిణీ తో కార్యాలయాన్ని హోరెత్తించారు. ఎమ్మెల్యే శంకర్ ను కాసేపు పైకి ఎత్తుకొని కార్యకర్తలు నృత్యాలు చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ రఘునాయక్ చెన్నయ్య విశ్వం బాలరాజ్ గౌడ్ అగ్గనూర్ బస్వం శ్రీకాంత్ రెడ్డి ఇబ్రహీం శ్రీను నాయక్ పురుషోత్తం రెడ్డి, హరినాథ్ రెడ్డి, జగదీశ్వరప్ప, చిలకమర్రి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు కృష్ణ, కావలి శ్రీశైలం, జంగారి రవి, మహమ్మద్ ఇబ్రహీం, బాబా, వీర్లపల్లి అన్వర్, జంగా నరసింహా యాదవ్, సుదర్శన్ గౌడ్, జివిఎస్ శీను నాయక్, గంగమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలలే భావి భారత పౌరులు

**కుంగ్ ఫూ మాస్టర్ అహ్మద్ ఖాన్**
**కరాటే శిక్షణ స్థలంలో ?చాచా నెహ్రూ చిత్రపటానికి కు నివాళులు అర్పించిన చిన్నారులు**
**ఘనంగా చాచా నెహ్రూ జయంతి వేడుకలు**



రంగారెడ్డి బ్యూరో, నవంబర్14(విజన్ ఆంధ్ర): ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీని భారతదేశంలో బాలల దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటారు. భారతదేశపు మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా ఈ పండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా షాద్ నగర్ పట్టణంలోని సత్యనారాయణ స్వామి ఆలయ సమీపంలో ఉన్న శిక్షణ స్థలంలో కుంగ్ ఫూ మాస్టర్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో చిన్నారులు పండిట్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ అహ్మద్ మాట్లాడు తూ...?చాచా నెహ్రూ... చిన్నారుల ఆరాధ్యుడని, పండిట్ నెహ్రూకు పిల్లలంటే అపారమైన ప్రేమ, ఆప్యాయత ఉండేవని, పిల్లలు ఆయనను ముద్దుగా చాచా నెహ్రూ అని పిలిచేవారని ఆయన చిన్నారులకు సూచించారు. వారి అమాయకత్వం, స్వచ్ఛమైన మనసు అంటే ఆయనకు ఎంతో ఇష్టమని, అందుకే ఆయన తన పుట్టినరోజును దేశంలోని బాలలందరికీ అంకితం చేశారన్నారు. పిల్లలు జాతి సంపద, భావి భారత పౌరులని నెహ్రూ తరచూ చెబుతుండేవారని ఆయన గుర్తు చేశారు. బాలల దినోత్సవం కేవలం వేడుక మాత్రమే కాదు, మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే చిన్నారుల హక్కులు, సంక్షేమం, విద్య, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తుందన్నారు. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడం, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్యను అందించడం, లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించడం వంటి అంశాలపై ఈ రోజున ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ ప్రత్యేకమైన రోజున చిన్నారులందరూ తమ హక్కులను తెలుసుకుని, దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని, దేశాన్ని ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించాలన్నారు. అనంతరం చిన్నారులకు నోట్ పుస్తకాలను అందజేసి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు తదితరులు ఉన్నారు.

# పొలం బాట పట్టిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## పామాయిల్ సాగు చేయాలని రైతులకు సూచన



ఖమ్మం, నవంబర్- 14 ( విజన్ ఆంధ్ర ): పత్తి మొక్కజొన్న సాగుకు బదులు పామాయిల్ సాగుతో రైతులకు లాభాలు వస్తాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి రఘునాథపాలెం మండలంలో శుక్రవారం పర్యటన సందర్భంగా మార్గమధ్యలో రజబ్ అలీ నగర్ గ్రామం లోని పొలాలను సందర్శించారు. బాణోత్ వీరన్న- విజయ లకు చెందిన పొలం వద్దకు వెళ్లి, ఏ పంట వేస్తున్నది, గతంలో ఎంత దిగుబడి వచ్చింది అడిగి తెలుసుకున్నారు. పత్తి, మొక్కజొన్నల పంటల సాగుకు ప్రత్యామ్నాయంగా పామాయిల్ సాగు చేపట్టాలని మంత్రి రైతులకు వివరించారు. మొక్కజొన్న సాగు చేస్తున్న రైతు పొలం వద్ద ఆగి పామాయిల్ సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలం లాభాలు ఉంటాయని వివరించారు. మొక్కలు, డ్రిప్ పరికరాలు, ఎరువులు సబ్సిడీ సాయం అందిస్తామని పామాయిల్ సాగు తో రైతులకు మహర్దశ పడుతుందని మంత్రి వెల్లడించారు. ఆకాలవర్షాలు, రాళ్ళవానలు, చీడపీడలు, కోతులు, అడవి పందులతో ఇబ్బందులు ఉండవని, మందులు, ఖర్చులు తక్కువని అన్నారు. మంచి డిమాండ్ ఉందని, పండిన పంట మార్కెటింగ్ కి ఎలాంటి సమస్యలు లేవని తెలిపారు. గ్రామాల్లో నేతలు, ఉద్యాన శాఖ అధికారులు పామాయిల్ సాగు ప్రోత్సహించాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# దేశ ప్రధాన ప్రధాని నెహ్రు చేసిన సేవలు మరవలేనివి

**జవహర్ లాల్ నెహ్రూకు బాలలంటే ఇష్టం**
**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**నెహ్రూ జన్మదిన సందర్భంగా నివాళులు అర్పించిన కలెక్టర్**



వనపర్తి నవంబర్ 14( విజన్ ఆంధ్ర ప్రతినిధి) భారత స్వాతంత్ర్య సమరయోధులు, దేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొనియాడారు. శు క్రవారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల సమీపంలో ఉన్న బాలసదనంలో భారత ప్రథమ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జిల్లా మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ నెహ్రూ చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించారు. అనంతరం అక్కడే ఉన్న చిన్నారులతో కేకు కట్ చేయించి, బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధులు, దేశ ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. నెహ్రూ కి చిన్నారులు అంటే అమితమైన ప్రేమ ఉండేదని గుర్తు చేశారు. బాలసదనంలో ఉండే విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను, చిన్నారులను వారు కోరినట్లుగా హైదరాబాద్ పర్యటనకు తీసుకువెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ బాలల దినోత్సవం సందర్భంగా బాలసదనంలోని చిన్నారులకు విద్యార్థులకు కలెక్టర్ స్వెటర్లు పంపిణీ చేశారు. అదేవిధంగా వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రశంసా పత్రాలు మెమెంటోలు అందజేశారు. క్విజ్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి ప్రత్యేక ప్రశంసలు తెలిపారు. బాలసదనానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సహకరించిన జిల్లా కలెక్టర్కు సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, బాలల సంరక్షణ కమిటీ సభ్యులు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అఖిల భారత సహకార మహోత్సవాలు

### ప్రారంభించిన చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు



ఖమ్మం, నవంబర్ 14 ( విజన్ ఆంధ్ర): ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం నందు 72 వ అఖిల భారత సహకార వారోత్సవాలు, బ్యాంకు చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భం గా బ్యాంకు ఉద్యోగులు అందరూ సహకార బలోపేతం కు, బ్యాంకు అభివృద్ధి కి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం నందు కాకతీయ సహకార శిక్షణ కేంద్రం.. వరంగల్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీ. రాజయ్య , ఖమ్మం జిల్లా కేంద్ర సహకార అధికారి గంగాధర్ ,బ్యాంకు సీఈఓ వెంకట ఆదిత్య , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహకార అధికారి శ్రీనివాసరావు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివే బీసీ/ ఈబీసీ విద్యార్థులు ప్రీమెట్రిక్ స్కాలర్షిప్ కు దరఖాస్తు చేసుకోవాలి

నిర్మల్ నవంబర్ 14 (విజన్ ఆంధ్రా జిల్లా ప్రతినిధి): నిర్మల్ జిల్లాలోని 9, 10వ తరగతి చదువుతున్న ప్రభుత్వప్రభుత్వ గుర్తింపు పొందిన మరియు ఎయిడెడ్ పాఠశాలల బీసీ మరియు ఈబీసీ విద్యార్థులు ప్రీమెట్రిక్ స్కాలర్ కొరకు డిసెంబర్ 15sÅre http://telangana వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికాల శ్రీనివాస్ తెలిపాడు. వీరికి మ్నె సంక్షేమ శాఖా తరపున 2025-26 విద్యా సంవత్సరానికి రూ.4000 ప్రీమెట్రిక్ స్కాలర్షిప్ మంజూరు చేయబడుతుందని తెలిపారు. విద్యార్థి ఆధర్ కార్డు, కుల, ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.20 లక్షలు మరియు పట్టణ ప్రాంతాల వారికి రూ. 2 లక్షల లోపు ఆదాయము ఉండాలి. పాస్ పోర్ట్ పైజ ఫోటో, బుక్ కాపీ, బోనఫైర్ సరిఫితో దగ్గరలోని మీసేవ కేంద్రములో దరఖాస్తు చేస్కోవాలి. మిగత వివరాలు కొరకు 190043 సంప్రదించగలరు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ గెలిచినట్లుగా ధృవీకరణ పత్రం ఇచ్చిన అబ్జర్వర్, రిటర్నింగ్ ఆఫీసర్ సాయిరామ్..



హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ): కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు పోలైన ఓట్లు 98,988. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు పోలైన ఓట్లు 74,259. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి పోలైన ఓట్లు 17,061. 24,729 ఓట్ల మెజార్టీతో మాగంటి సునీతపై నవీన్ యాదవ్ విజయం

# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయి

## హెచ్చరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం బ్యూరో నవంబర్ -14 ( విజన్ ఆంధ్ర ): రెవెన్యూ భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను హెచ్చరించారువిన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, భూ భారతి దరఖాస్తులు, పెండింగ్ సాదా బైనామా , రెవెన్యూ సదస్సు దరఖాస్తులు యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. గతంలో పలు మార్లు సమావేశాలు నిర్వహించి సూచనలు చేసినప్పటికీ కొన్ని మండలాల్లో ఆశించిన పురోగతి లేదని అన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వరకు సెలవుల్లో కూడా అధికారులు పూర్తి స్థాయిలో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు. ఆన్ లైన్ లో ఉన్న సాదా బైనామా దరఖాస్తుల పరిశీలన వెంటనే ప్రారంభించాలని, డెస్క్ పరిశీలన ద్వారా అనర్హుల దరఖాస్తులను తిరస్కరించి అర్హులకు ఫార్వార్డ్ చేయాలని అన్నారు. నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులకు జి.పి.ఓ., ఆర్.ఐ, సర్వేయర్ ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సాదా బైనామా దరఖాస్తులలో అమ్మకందారుల రికార్డ్ సరిగ్గా లేకపోతే తిరస్కరించాలని, ప్రభుత్వ భూములు, నాలాలు, చెరువు ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో భూముల పట్టా కోసం సాదా బైనామా దరఖాస్తులు వస్తే నేరుగా తిరస్కరించవచ్చని, వీటిని డెస్క్ పరిశీలన ద్వారా గుర్తించాలని, ఈ ప్రక్రియ ప్రతి మండలంలో ఆదివారం నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి భూ సమస్య దరఖాస్తు సంబంధించి తిరస్కరిస్తే కారణాలు స్పష్టంగా తెలియజేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. మండలాలను ఆకస్మికంగా తనిఖీ చేసే సమయంలో తిరస్కరించిన దరఖాస్తులను ర్యాండంగా చెక్ చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన సాదా బైనామా దరఖాస్తులు, అసైన్మెంట్ దరఖాస్తులు పక్కన పెట్టి మిగిలిన 16 వేల దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. సమీక్షలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ప్రతి మండల పరిధిలో 2 నుంచి 3 బయోమెట్రిక్ డివైజ్ లు పెట్టుకొని త్వరగా పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. అనంతరం మండలాల వారీగా సాదా బైనామా, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ప్రగతి సమీక్షిస్తూ పలు సూచనలు చేశారు. ఈ వీడియో సమావేశంలో కల్లూరు నుండి సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, వివిధ మండలాల నుండి తహసిల్దార్లు, కలెక్టరేట్ ఏఓ. కె. శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 16 సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

## సిసి కెమెరాల వల్ల ఊరిలో కొంతవరకు నేరాలు జరగకుండా ఉంటాయి. ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్



భూపాలపల్లి జిల్లా 14 నవంబర్ (విజన్ ఆంధ్ర): భూపాలపల్లి మండల కేంద్రంలోని కాసింపల్లి గ్రామంలో ఈరోజు 16 సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ :- గ్రామంలోని ప్రజలు ఐక్యతగా ఉండి గ్రామంలో కొంతవరకు ఎలాంటి నేరాలు జరగకుండా ఉండేందుకు 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం దీనికి పోలీసుల ప్రోత్సాహం, వారి సహకారం ఉండటం చాలా సంతోషమని అన్నారు. ఒక సీసీ కెమెర పదిమంది పోలీసు తో సమానం అన్నారు. చిల్డ్రన్ డే సందర్భంగా పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా సహకార ఉత్సవాలు మరియు గ్రంథాలయ ఉత్సవాలు జరుపుకోవడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు అశోక్, సీఐ నరేష్ కుమార్ ఎస్ఐ సాంబమూర్తి , సింగిల్ విండో చైర్మన్ సంపత్, చంద్రయ్య మరియు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు


# గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి పై ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 14,(విజన్ ఆంధ్ర): గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం పెద్దంపేట్ గ్రామపంచాయతీ పరిధిలోని కొలాంగూడ గ్రామంలో మండల ప్రభుత్వ ఉద్యోగులచే సేకరించిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై గిరిజన కుటుంబాలకు దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం చలి తీవ్రత మరింత అధికంగా ఉన్నందున చలి ప్రభావిత ప్రాంతాలలో ప్రజల సంరక్షణ కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, హాజీపూర్ మండలం ప్రభుత్వ ఉద్యోగులు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని తెలిపారు. గ్రామంలోని 40 కుటుంబాల వారికి దుప్పట్లు అందజేయడం జరిగిందని, చలి తీవ్రత అధికంగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో పి.వి.టి.జి. లకు 200కు పైగా ఇండ్లు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇంటి స్థలం కలిగి ఉన్నవారికి ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందిస్తున్నామని, లబ్ధిదారులు వినియోగించుకోవాలని తెలిపారు. గిరిజన పిల్లలు చదువుకునేందుకు పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో అంతర్గత రహదారులు, త్రాగునీటి సమస్య లేకుండా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బీ, మున్సిపల్ రోడ్ల నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం, నవంబర్ -14 ( విజన్ ఆంధ్ర ): ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, ఖమ్మం నగర పరిధిలో ఆర్ అండ్ బీ, మున్సిపల్ రోడ్ల నిర్వహణ, మరమ్మత్తు పనులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఖమ్మం నగరంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న 20 బ్లాక్ స్పాట్స్ లు గుర్తించి, అక్కడ స్పీడ్ కంట్రోల్ కు రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోడ్లపై లైన్ మార్కింగ్ ఉండేలా చూడాలని, లైన్ మార్కింగ్ వినియోగం వల్ల ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో ప్రధాన జంక్షన్ల వద్ద రోడ్డుపై గో స్లో వైట్ పేయింట్ వేయాలని అన్నారు. ఐరాడ్ (ఇంటిగ్రేటెడ్ రోడ్డు ఆక్సిడెంట్ డిటెక్షన్ సెంటర్) వంటివి పరిశీలించి ప్రమాదాల నియంత్రణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నియంత్రణకు పటిష్ట కార్యాచరణ వెంటనే సిద్ధం చేసి, నెల రోజులలో మార్పు చూపించాలని అన్నారు. నగర పరిధిలో నూతన రోడ్లు వేసే సమయంలో ఖచ్చితంగా డ్రైయిన్ కూడా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రోడ్డుపై దుమ్ము అధికంగా ఉండటం వల్ల గాలి నాణ్యత కూడా తగ్గుతుందని అన్నారు. ఖమ్మం బైపాస్ రోడ్ దానవాయిగూడెం నుండి రామన్నపేట ఆర్ అండ్ బీ రోడ్డు నూతనంగా ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దానవాయిగూడెంలో టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్. పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు) మరమ్మత్తు పనులకు సంబంధించి పిల్లలకు ఇచ్చిన మాట మేరకు మంత్రివర్యులు 3 కోట్ల 80 లక్షల కేటాయించడం జరిగిందని, అట్టి నిధులతో కాంపౌండ్ వాల్, ల్యాండ్ ఫిల్లింగ్, జనరేటర్ ఏర్పాటు, స్పోర్ట్స్ ఇన్ ఫ్రా (వాలీ బాల్ కోర్టు) కల్పనకు ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. విద్యార్థినులకు అవసరమైన వసతులు ఉండేలా భవనంలో మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబు, ఇఇ పవార్, పబ్లిక్ హెల్త్ ఇ ఇ రంజిత్, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, మునిసిపల్ డిఇ ధరణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పుస్తక పఠనాన్ని పెంచుకోవాలి



ఖమ్మం ఆర్ సి , నవంబర్ 14 ( విజన్ ఆంధ్ర ): విద్యార్థులు నిరంతరం గ్రంథాలయాన్ని సందర్శించడం ద్వారా జ్ఞాన సముపార్జన చేయాలని ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ.ఎల్.ఎన్.శాస్త్రి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం కళాశాల లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా , గ్రంథాలయ విభాగం నిర్వహించిన పుస్తక ప్రదర్శన ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం వలన బహుళ ప్రయోజనాలుఉన్నాయని వివిధ పోటీ పరీక్షలకు డిగ్రీ చదువుతూనే సిద్ధమయ్యేందుకు ఉపయుక్తమన్నారు. వారంరోజులపాటు గ్రంథాలయ విభాగం -బుక్ రీడర్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యాసరచన, వక్తృత్వ , పుస్తక సమీక్ష పోటీ ల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో సైన్స్ విభాగ వైస్ ప్రిన్సిపాల్ డా. సిహెచ్. శ్రీనివాస్, లైబ్రరీ సైన్స్ విభాగాధిపతి డా. పి. విజయ్ కుమార్ వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బీసీ దీక్షలతో కేంద్రం దిగి రావాలి..

## రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి: బీసీ సంఘాల జేఏసీ




హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ): బీసీలను నమ్మించి మోసం చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటే ఇందిరాపార్క్ ధర్నా చౌక్లో ధర్మ పోరాట దీక్ష హాజరైన దత్తాత్రేయ, కోదండరాం, అద్దంకి, మధుసూదనాచారి, ఎల్ రమణ, మధు యాష్కీ, జాజుల తెలంగాణ ఉద్యమం తరహాలో.. బీసీ ఉద్యమం చేస్తే కేంద్రం దిగిరాక తప్పదని బీసీ సంఘాల జేఏసీ స్పష్టం చేసింది. పార్టీలకు అతీతంగా బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ ఉద్యమం ఉధృతం చేయాలని పిలుపునిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి అఖిలపక్షంతో వెళ్లాలని కోరింది. పార్లమెంటు వేదికగా కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై పోరాడడానికి రాజకీయ కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేసింది. పోరాడకుండా బీసీలను నమ్మించి మోసం చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించింది. బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్లో రిజర్వేషన్లు ఎవరు ఇచ్చే బిక్ష కాదు.. ఇది మా హక్కు.. బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లు పెంచాలని పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని ప్రధాన డిమాండ్ తో బీసీల ధర్మ పోరాట దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు బండారు దత్తాత్రేయ, కోదండరాం, అద్దంకి దయాకర్, మధుసూదనాచారి, ఎల్ రమణ మధు యాష్కీ, గుజ్జ కృష్ణ, కుందారం గణేష్ చారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హాజరై మద్దతు పలికారు.

రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు వాటా ఇయ్యాలి

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం న్యాయమైనదేనని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. బీసీల వాటా బీసీలకు దక్కితేనే దేశంలో అందరికీ న్యాయం జరుగుతుందని, ఈ విషయంలో ప్రధాని మోదీతో మాట్లాడుతానని తెలిపారు. బీసీ రిజర్వేషన్లతో పాటు రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు వాటా ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. బీసీల డిమాండ్ న్యాయమైనది ప్రజాస్వామ్యమైనదని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. పరిష్కరించే బాధ్యత పెద్దన్నగా కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని.. రాష్ట్ర ప్రభుత్వం కూడా చర్యలు చేపడుతుందని తెలిపారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడానికి సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పిస్తామని అద్దంకి దయాకర్ తెలిపారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించకుండా అడ్డు తగులుతుందని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రంపై ఒత్తిడి పెంచడానికి పార్లమెంట్ వేదికగా బీసీల తరపున పోరాడడానికి రాహుల్ గాంధీని కోరతామని మధుయాష్కీ గౌడ్ అన్నారు. అలాగే, బీసీ రిజర్వేషన్ల అమలు కోసం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచడానికి కార్యాచరణ రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డిని, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ను కలిసి కోరతామని తెలిపారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత కల్పించకుండా స్థానిక సంస్థలకు వెళితే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఈ దఫా బీసీ రిజర్వేషన్లు సాధించడం కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా బీసీలు పోరాడతారని.. 42% రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. బిబీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ రిజర్వేషన్లపై.. వెనక్కి తగ్గకుండా పోరాటం నడుపుతామన్నారు. కో ఆర్డినేటర్ గుజ్జ కృష్ణ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో బీసీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో కుల్కచర్ల శ్రీనివాస్, కనకాల శ్యాంకర్మ, వీరస్వామి, ప్రొఫెసర్ బాగయ్య, మనీ మంజరి సాగర్, శ్రీనివాస్ గౌడ్, వేముల రామకృష్ణ, నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలి

## కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14(విజన్ ఆంధ్ర): మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పక్కా ప్రణాళిక ప్రకారం నిర్వహించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన జిల్లా స్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, వ్యవసాయ, సహకార, పౌరసరఫరాలు, డిఆర్డిఏ, ఎంపీడీవోలు తదితర శాఖలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ధాన్యం కొనుగోళ్ల నిర్వహణ, సంక్షేమ వసతి గృహాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల ప్రకారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఐకేపీ, గిరిజన కార్పొరేషన్, డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఇప్పటికే ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం స్వీకరణ, తూకం, నిల్వ, రవాణా వంటి ప్రక్రియలు రైతులకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రత్యేక అధికారులు మండలాల పర్యటనలో ధాన్యం కేంద్రాలు, సంక్షేమ వసతి గృహాలను తప్పనిసరిగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. శీతాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని వసతి గృహాల్లో విద్యార్థులకు తగిన రక్షణ చర్యలు, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రత వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థుల మానసిక స్థితిగతులపై పర్యవేక్షణ కొనసాగిస్తూ అవసరమైతే నిపుణులచే కౌన్సెలింగ్ అందించాలని, విద్య-క్రీడా కార్యక్రమాల్లో ప్రావీణ్యం పెంచేలా విద్యాబోధనలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఉద్యోగి తన పరిధిలో షెడ్యూల్ ప్రకారం క్రమం తప్పకుండా విధులను నిర్వర్తించాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఈరోజు ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, సంబంధిత సిబ్బంది ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వసతి గృహాల తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని విభాగాల సమన్వయంతో కొనుగోలు కేంద్రాలను విజయవంతంగా నిర్వహించడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు.


క్షేత్ర స్థాయి తనిఖీలు: అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్ తొర్రూరు మండలంలోని వెలికట్టే, అమ్మాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. వెలికట్టులో మిల్లులకు తరలించేందుకు సిద్ధం చేసిన ధాన్యంలో మాయిశ్చర్ స్థాయి సరైనదా కాదా అన్నది స్వయంగా తనిఖీ చేశారు. పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ ఈ పరిశీలనలో పాల్గొన్నారు. ఇనుగుర్తి మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, వసతి గృహాన్ని పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు, ఆరోగ్య- పోషకాహార ఏర్పాట్లు, పరిశుభ్రతపై సమగ్రంగా సమీక్షించారు. సిరోలు మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ పున్నం చందర్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించి అవసరమైన సూచనలు జారీ చేశారు. కేసముద్రం మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవం



నిర్మల్ నవంబర్ 14 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ఖానాపూర్): ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖానాపూర్లో NSS Unit ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆనందం గారు మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ మన దేశానికి మొట్టమొదటి ప్రధాన మంత్రి గా చేసిన సేవలను కొనియాడారు. బాలల దినోత్సవం సందర్భంగా కళాశాల HEC- II year విద్యార్థి అడ నితిన్ ఇటీవల మహబూబాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీ లో కాంస్య పతకం సాధించిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విద్యార్థులు కలిసి విద్యార్థి నితిన్ ను మరియు కోచ్ అంబేద్కర్ గారిని సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో కళాశాల NSS ప్రోగ్రాం అధికారి శ్రీ క్యాతం సంతోష్ రెడ్డి, అధ్యాపకులు శ్రీ రాజేశ్వర్, శ్రీ హమీద్, శ్రీ మోహన్, శ్రీ నాగరాజు, శ్రీ రమేష్, శ్రీ నరహరి, శ్రీమతి నాజ్నీన్, శ్రీ సత్యనారాయణ, శ్రీ రఘువీర్, శ్రీ ఆసిఫ్, శ్రీ బాపు, శ్రీ జాకబ్, శ్రీ సుభాష్, శ్రీ మంజూర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు గెలుపు సంబరాలు



నిర్మల్ నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ఖానాపూర్): జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చౌక్ వద్ద టపకాయలు పేల్చి మిఠాయిలు తినిపించి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ వర్గాలు. ఈ సందర్భంగా ఆత్మ చైర్మన్ తోట సత్యం మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుని సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలను కలుపుకుంటూ పోతూ వారి అభివృద్ధి ద్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఒక కార్యకర్తల అన్ని తానే జూబ్లీహిల్స్ లోని ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలిపించడం వారి పనికి కాంగ్రెస్ పార్టీ పనికి నిదర్శనమని అన్నారు. రాబోయే అన్ని ఎన్నికల్లో కూడా రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుస్తారని అందర్నీ మెప్పించేలా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ తోట సత్యం,మున్సిపల్ మాజి చైర్మన్ అంకం రాజేందర్,కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాషా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్,మాజీ వైస్ చైర్మన్ కావాలి సంతోష్, మైనార్టీ మండల అధ్యక్షులు సలిం ఖాన్,పట్టం మైనార్టీ అధ్యక్షుడు షౌకత్ పాషా,పరిమి సురేష్ జన్నారపు శంకర్

## రోడ్లు మరమ్మతుకు చర్యలు తీసుకోవాలి : కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్



అల్వాల్, నవంబర్ 14: విజన్ ఆంధ్ర.:- మచ్చ బొల్లారం డివిజన్ లో రోడ్లు మరమ్మతులు చేయాలని స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కోరారు. శుక్రవారం ఆయన, అల్వాల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్ రెడ్డిని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీకాంతిను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల వర్షాలు బాగా కురవడంతో రోడ్లు బాగా దెబ్బతిన్నాయన్నారు. ప్రధానంగా హైటెన్షన్ లైన్ లో రోడ్డుపై ఏర్పడిన పెద్ద గుంతలకు సత్వరమే మరమ్మతులు చేయాలని ఆయన కోరారు. రూ 4 కోట్ల 50 లక్షల వ్యయంతో సిసి రోడ్డు టెండర్ ప్రాసెస్ లో ఉందన్నారు. ఇకనైనా రోడ్ల మరమ్మత్తు పనులపై అధికారులు దృష్టి సారించాలని కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కోరారు.

## ఆధునిక భారత నిర్మాత పండిట్ నెహ్రూ



ఖమ్మం బ్యూరో, నవంబర్ 14 ( విజన్ ఆంధ్ర ): పంచశీల సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన శాంతిదూత పండిట్ నెహ్రూ నవభారత నిర్మాతగా పేరు గాంచారని సీనియర్ జర్నలిస్ట్ ఎస్. వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక విజ్ఞాన్ విద్యా సంస్థ నిర్వహించిన బాలల దినోత్సవ సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత 17 సం. ప్రధాని గా పని చేసి బహుళార్ధ సాధక ప్రాజెక్టుల ద్వారా సాగునీరు , తాగునీరు , విద్యుత్ ఉత్పత్తి కై కృషి చేసారని , సహకార సంఘాల ద్వారా గ్రామీణ అభివృద్ధి కై పంచవర్ష ప్రణాళికల్లో ప్రాధాన్యత కల్పించారని అన్నారు. గ్లింసెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ , డిస్కవరీ ఆఫ్ ఇండియా అనే పుస్తకాలు ఆయన లోని మేధో సంపత్తికి తార్కాణమని విషదీకరించారు. విద్యా సంస్థ అధిపతి సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ పిన్న వయసులోనే అత్యున్నత విద్యను అభ్యసించి , సర్వస్వం దేశం కోసం త్యాగం చేసి క్విట్ ఇండియా ఉద్యమం ద్వారా స్వాతంత్ర్య సమరం లో పాల్గొని గాంధీ నేత్రుత్వం లో క్రియాశీలపాత్ర పోషించారని తెలిపారు. చివరగా విద్యాసంస్థ కరస్పాండెంట్ మాట్లాడుతూ దాదాపు 9 సం. జైలు జీవితం గడిపినా ఆయన చిత్తశుద్ధి , కార్యదక్షత , దేశభక్తి నేటి తరానికి ఆదర్శమని, భావి భారత వికాసానికి విద్యాసంస్థలే పునాదులు వేయాలని పేర్కొన్నారు. తదుపరి విద్యార్థులకు చాచా నెహ్రూ జీవిత చరిత్ర తెలిపే షార్ట్ ఫిల్మ్ ప్రదర్శన తో సమావేశాన్ని ముగించారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

మధిర నవంబర్ 14 ( విజన్ ఆంధ్ర ): బాలల దినోత్సవం సందర్భంగా భారత్ స్కూల్లో విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ డ్రాయింగ్ కాంపిటీషన్లో విద్యార్థులు చాలా చక్కగా బొమ్మలను గీసి వాటికి రంగులు అలంకరించారు. అనంతరం ఈ డ్రాయింగ్ కాంపిటీషన్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానం నిర్వహించారు. విద్యార్థులను మాట్లాడుతూ....డ్రాయింగ్ కాంపిటీషన్ లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని బొమ్మల గీయడం అంటే భయపడే మాలాంటి వాళ్లకు టీచర్ చాలా ఈజీగా బొమ్మలు గీయడం చెప్పడం వలన కాంపిటీషన్లో పాల్గొన్నామని అన్నారు. 1 నుంచి 3వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మ్యూజికల్ చైర్, ఫ్రాగ్ జంపింగ్ డ్రాయింగ్, ఎస్సే రైటింగ్, హ్యాండ్ రైటింగ్ అనే అంశంపై పోటీ నిర్వహించారు. 4 నుంచి 6వ తరగతి విద్యార్థులకు ఫుడ్ ఫెస్టివల్, డ్రాయింగ్, 7 నుంచి 10వ తరగతి వాళ్లకు ఎస్సే రైటింగ్ డ్రాయింగ్ అనే అంశంపై పోటీలు ఏర్పాటు చేసినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమం లో భరత్ విద్యానికేతన్ డైరెక్టర్ వెంకట రెడ్డి, కరస్పాండెంట్ శ్రీమతి విద్యాలత, ప్రిన్సిపల్స్ కోటేశ్వరరావు , ఉమ, ఇన్చార్జ్ రవీందర్ రెడ్డి ,బెల్లంకొండ స్రవంతి . ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పూజిత, ధనుష, ప్రియాంక , రాజేశ్వరి ,పద్మావతి, రాజ్యలక్ష్మి, శిల్ప,ఇషిత,పిఈటి నీలిమ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




జగిత్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 14 ( విజన్ ఆంధ్ర ) : జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో కర్ర్యులం పాఠశాలలో నవంబర్ 14 చాచా నెహ్రూ జయంతి సందర్భంగా ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపజేశాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సచిన్ మాట్లాడుతూ విద్యతో పాటు సృజనాత్మక నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని బావి భారత పౌరులుగా తీర్చిదిద్దరమే శ్రీ చైతన్య టెక్నో కర్ర్యులం పాఠశాల ల లక్ష్యం అని అన్నారు . ఈ కార్యక్రమంలో ఏజీఎం రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, ప్రిన్సిపాల్ సచిన్, వైస్ ప్రిన్సిపల్ సారిక, డీన్ నిరోష, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంపూర్ణ పారదర్శకత దిశగా సహకార సంఘాలు



జగిత్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 14 ( విజన్ ఆంధ్ర ) : జగిత్యాల జిల్లా సహకార సంఘాలు సంపూర్ణ పారదర్శకత దిశ గా అభివృద్ధి చేస్తున్నామని జిల్లా సహకార అధికారి సి హెచ్ . మనోజ్ కుమార్ పేర్కొన్నారు. 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఆయన శుక్రవారం నాడు గొల్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పాక్స్ లను పూర్తిగా కంప్యూటరైజ్ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. భవిష్యత్ లో సహకార రంగాన్ని పూర్తి స్థాయి పారదర్శకత రంగం దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. జగిత్యాల జిల్లాలో ప్రస్తుతమున్నా 51 పీ.ఏ.సీ.ఎస్ లకు అదనంగా కొత్త సంఘాల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ ఆర్గనైజేషన్ ల కింద జిల్లాలో 16 సహకార సంఘాలను అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్లు నాగ సంకీర్త్, మహేష్, శ్రీనివాస్, పాక్స్ సిబ్బంది రామ్, సుధాకర్ రావు, మధుకర్, పవన్, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వైద్యులు



ములుగు నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు పుట్టిన రోజును శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి కేకుతో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్ ,వైద్యాధికారులు డాక్టర్ ప్రసాద్, డెమో సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం ముసుగులో కల్వకుంట్ల కుటుంబం "పచ్చి రౌడీలు"

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**
**ఇది బిఆర్ఎస్ అహంకారానికి చెంప దెబ్బ**
**జూబ్లీహిల్స్ ప్రజల చక్కని తీర్పు**
**బిఆర్ఎస్ కు కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ రెండు చెంప దెబ్బలు గట్టిగా తగిలాయ్**
**గ్రామాల్లో ప్రజలు ఇచ్చే తీర్పుకు మూడో చెంప దెబ్బ తప్పదు**
**షాద్ నగర్ లో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ గెలుపు సంబరాలు**
**ముందు ప్రజాక్షేత్రంలో.. ఆ తర్వాత జైలుకు ఖాయం..**
**మీడియాకు స్వీట్లు తినిపించిన ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**



హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ): జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు చాలా చక్కని తీర్పు ఇచ్చారని ఈ గెలుపు బిఆర్ఎస్ పార్టీకి కల్వకుంట్ల కుటుంబ నాయకుల అహంకారానికి చెంపపెట్టు లాంటిదని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సంచలన గెలుపును పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడారు. ఫామ్ హౌస్ కు పరిమితమైన కేసీఆర్ ను నమ్ముకుంటే ఏం జరుగుతుందో జూబ్లీహిల్స్ ప్రజలు నిరూపించారని ఇది కల్వకుంట్ల కుటుంబానికి చెంపపెట్టు అని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నామన్న సోయి లేకుండా బాధ్యతగా మాట్లాడకుండా నవీన్ యాదవ్ ఆయన కుటుంబాన్ని రౌడీలు గుండాలు అంటూ విమర్శించారని కానీ ప్రజలు ఎవరు రౌడీలో ఎవరు గుండాలో తేల్చేసారని ఈ గెలుపు దీనికి నిదర్శనం అని అన్నారు. తెలంగాణలో పచ్చి రౌడీలు గుండాలు కల్వకుంట్ల ఫ్యామిలీ అని అన్నారు. వాళ్ల దారుణాలు దౌర్జన్యాలు తెలంగాణ ప్రజలకు తెలియనిది కాదని అన్నారు. ప్రజలు ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని చక్కని తీర్పు ఇచ్చారని అన్నారు. కల్వకుంట్ల కుటుంబమే ఆలీబాబా 40 దొంగలు అని అన్నారు.

రాజకీయ విలువలు దిగజార్చారు..

జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు రాజకీయ విలువలు దిగజార్చారని ఎమ్మెల్యే శంకర్ మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నామన్న సంగతి మరిచి నోటికి హద్దు పద్దు లేకుండా విమర్శలు గుప్పించారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో ప్రజా ప్రభుత్వం ఎన్నో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుంటే వాటిని జీర్ణించుకోలేక ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఎంతో విజ్ఞులని ఏ సమయంలో ఎలా స్పందించాలో వారికి తెలుసని అందుకే ఎవరికి ఎక్కడ కరువు కాల్చి వాత పెట్టాలో అక్కడ పెట్టారని అన్నారు. కెసిఆర్ ను తెలంగాణ ప్రజలు ఫామ్ హౌస్ కు పరిమితం చేశారని ఇక ఇది కంటిన్యూ అవుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అయ్యాక బిఆర్ఎస్ పార్టీకి మొదటి చెంపదెబ్బ కంటోన్మెంట్ ద్వారా తగిలిందని రెండవ చెంప దెబ్బ జూబ్లీహిల్స్ కొట్టిందని ఇక మూడో చెంప దెబ్బ గ్రామాల్లో ప్రజలు స్థానిక రూపంలో కుట్టబోతున్నారని ఎమ్మెల్యే శంకర్ జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ గెలుపు చారిత్రాత్మకమని పేరుకే సంపన్నులు ఉంటారని చెబుతారని కానీ ఇక్కడ మొత్తం పేద ప్రజలే ఎక్కువ శాతం ఉన్నారని అన్నారు. నవీన్ యాదవ్ ను గెలిపించిన ప్రజలకు కోటి దండాలు పాదాభివందనాలు అంటూ శంకర్ తెలిపారు.

ముందు ప్రజాక్షేత్రంలో.. ఆ తర్వాత జైలుకు ఖాయం..

తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం చేసిన ఆర్థిక దోపిడీ దౌర్జన్యాలు అక్రమాలపై జైలు శిక్ష తప్పదని ముందుగా ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్పి ఆ తర్వాత చివర కొరకు జైలు చిప్పకూడు తప్పదని ఎమ్మెల్యే శంకర్ హెచ్చరించారు. కల్వకుంట్ల కుటుంబానికి జైలు ఊచలు లెక్కపెట్టే రోజులు దగ్గర పడ్డాయని అంతకంటే ముందు ప్రజాక్షేత్రంలో శిక్షించి ఆ తర్వాత చట్టం తన పని తాను చేసుకోబోతుందని శంకర్ సూచనప్యాయంగా తెలిపారు. అహంకారంతో విర్రవీగుతూ గత పదేళ్లలో ఎన్నో కుంభకోణాలు చేశారని ఆరోపించారు. చేసిన పాపానికి శిక్ష అనుభవించక తప్పదని అన్ని దశలవారీగా జరుగుతాయని శంకర్ అన్నారు.

మీడియాకు స్వీట్లు తినిపించిన ఎమ్మెల్యే

షాద్ నగర్ మీడియా సమావేశం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియా ప్రతినిధులకు సంతోషంతో స్వీట్లు తినిపించారు. జూబ్లీ హిల్స్ గెలుపు సందర్భంగా ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కూడా ఎంతో గొప్పదని వారు అనేక విషయాలు జూబ్లీహిల్స్ ఎన్నికల ద్వారా ప్రజలకు వివరించారని అందుకే మీడియా కూడా ఈ సంతోషంలో భాగస్వాములే అంటూ ఎమ్మెల్యే శంకర్ మీడియా ప్రతినిధులకు స్వీట్లు తినిపించారు.

ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంలో సంబరాలు : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున జూబ్లీహిల్స్ సంబరాలు జరిపారు. బ్యాండ్ బాజాలతో స్వీట్ల పంపిణీ తో కార్యాలయాన్ని హోరెత్తించారు.

ఎమ్మెల్యే శంకర్ ను కాసేపు పైకి ఎత్తుకొని కార్యకర్తలు నృత్యాలు చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ రఘునాయక్ చెన్నయ్య విశ్వం బాలరాజ్ గౌడ్ అగ్గనూర్ బస్వం శ్రీకాంత్ రెడ్డి ఇబ్రహీం శ్రీను నాయక్ పురుషోత్తం రెడ్డి, హరినాథ్ రెడ్డి, జగదీశ్వరప్ప, చిలకమర్రి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు కృష్ణ, కావలి శ్రీశైలం, జంగారి రవి, మహమ్మద్ ఇబ్రహీం, బాబా, వీర్లపల్లి అన్వర్, జంగా నరసింహా యాదవ్, సుదర్శన్ గౌడ్, జివిఎస్ శీను నాయక్, గంగమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేపటి పౌరులు



హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ): బాలల పట్ల అవ్యాజమైన ప్రేమను, వారి పరిపూర్ణ వ్యక్తిత్వవికాసానికి అవసరమైన నిర్భంధ ఉచిత విద్యను కల్పించిన వారు భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ.అందుకే ఆయన జన్మదినం నవంబర్ 14ను పురస్కరించుకుని ప్రతియేటా దేశవ్యాప్తంగా 1957 నుంచి "బాలల దినోత్సవం" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది.వారి హక్కులను పరిరక్షిస్తూ రేపటి భావిభారత పౌరుల అభ్యున్నతికి పునాదులు వేయగలగడంలో ప్రథమస్థానంలో ఉంటాడు నెహ్రూ కానీ, నేడు చూస్తే స్వతంత్ర భారత శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడానికి ఉవ్విళ్లూరుతున్న భారతంలో బాలల సమస్యలు ఇంకా మనల్ని వెంటాడుతూనే ఉన్నాయి. అందరికీ విద్య అందడం లేదు. పేదరికంలో మగ్గుతూ పోషకాహారానికి దూరమవుతున్నారు. బాల కార్మిక వ్యవస్థ మనల్ని వెక్కిరిస్తున్నది. బాలల అక్రమ రవాణా సంక్షోభం దినదినం పెరుగుతున్నది. బాల్య వివాహాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అందరికీ ఆరోగ్యం అందని ద్రాక్షే అవుతున్నది. నాణ్యమైన ఉచిత విద్య కలగానే మిగిలి పోయింది. వీధి బాలలు నేటి డిజిటల్ భారతాన్ని వెక్కిరిస్తున్నారు. బలవంతపు భిక్షాటన మన కండ్ల ముందు జడలు విప్పుతోంది. బాలికలను అక్రమ రవాణా చేసి బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి దించుతున్న దుర్భర పరిస్థితి నెలకొంది. దీన్ని అరికట్టాలి. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఎండమావులే అవుతున్నాయి. ప్రమాదకరమైన పరిశ్రమల్లో చిన్నారుల భవిష్యత్తు మడి మసిబొగ్గు అవుతున్నది. నేటి ప్రతి చిన్నారి రేపటి ఓ అద్భుత నిధి. భావిభారత బాలల పెంపకం, విద్య, పోషకాహారం, బాలల హక్కులు, ఆరోగ్యం లాంటి పలు సమస్యల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి నేటి బాలల దినోత్సవ వేదికలు వినియోగించబడాలి. రేపటి భారత చరిత్రను ప్రభావితం చేయగల నేటి చిన్నారులపై నిర్లక్ష్యం దేశానికే పెనుశాపంగా మారుతుందని తెలుసుకోవాలి. బాలల దినోత్సవ వేదికగా పిల్లలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించడం అనాదిగా జరుగుతోంది. విద్యాలయాల్లో పోటీలు, కల్చరల్ ఆక్టివిటీస్, ర్యాలీలు, వ్యాసరచన, ప్రసంగాల వంటి పలు కార్యక్రమాలను నిర్వహించడం, చిన్నారుల భవిష్యత్తుకు పెద్దలు కంకణబద్దులు కావడం చేయాలి. దీనికితోడు ప్రభుత్వాలు వారి ఎదుగుదలకు కావాల్సిన పునాదుల్ని వేయడంలో కీలకపాత్ర పోషించాలి. రేపటి భారతావనికి వారే అమూల్య వనరులు, సుస్థిరాభివృద్ధికి ఊతం ఇవ్వగల పౌరులు. నేటి చిన్నారుల సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తూ తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు అందరూ కలిసి పిల్లల తలరాతను మార్చాలి. నేటి బాలలే రేపటి పౌరులని గుర్తెరిగి ముందుకు సాగాలి.

## దేవుని గుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న డీఎఫ్ఓ



ములుగు నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): శుక్రవారం: ములుగు మండల కొత్తూరు గ్రామ దేవుని గుట్టపై గల పురాతన ఆలయాన్ని అటవీ శాఖ డి ఎఫ్ ఓ కిషన్ జాదవ్ , ఎఫ్ ఆర్ వో శంకర్ లు సందర్శించి దేవుని గుట్టపై గల పురాతన ఆలయంలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని రాతి కట్టడమైన శిల్పాలను, గుట్టపై గల కోనేటిని, ఎంతో ఆసక్తిగా తిలకించగా వారికి ఆలయ ధర్మకర్తలు దేవుని గుట్ట యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ గుట్టపై ప్రతి సంవత్సరం తొలకరి వర్షాకాలం వరద పాశం నిర్వహించగానే వర్షాలు సమృద్ధిగా పడి పాడిపంటలకు తిరుగుండదని , కోరిన కోర్కెలు తీర్చేడి కోనేటి రాయుడని, కొంగు బంగారమై వెలసిన దేవుడని, పరిసర గ్రామాల ప్రజలకు( మాకు) నమ్మకం అన్నారు. ఆ స్వామి వారి మహిమలు చక్కగా వివరించగా ఎంతో ఆసక్తిగా ఆలకించారు. డీఎఫ్ఓ మాట్లాడుతూ మహిమగల దేవుడు లక్ష్మీ నరసింహ స్వామి అనీ మంచి టూరిజం స్పాట్ గా తయారై అటు పర్యాటకులకు, ఇటు భక్తులకు అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రవికుమార్ , బీట్ ఆఫీసర్ భద్ర నాయక్, కొత్తూరు గ్రామపెద్దలు వీరంనేని రవీందర్ రావు, దేవస్థానం పాలకమండలి సభ్యులు చైర్మన్ వీరంనేని కిషన్ రావు, వైస్ చైర్మన్ అక్కల సంపత్, కమిటీ సభ్యులు దొమ్మడి మల్లయ్య, గోపు రాజ్ కుమార్, అప్పని రాంబాబు ,కోరే సుమన్, చిమ్మ కుమారస్వామి, గ్రామస్తులు ,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల భద్రత కోసం ముందస్తు భద్రతా చర్యలు


**నిర్మల్ షీ టీమ్ విస్తృత పహారా**
**పార్కులు నుంచి కాలేజీల వరకు ప్రత్యేక నిఘా**
**"మహిళల రక్షణ కొరకు నిర్మల్ పోలీసు ఎల్లప్పుడూ ముందుంటుంది"**
**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్**




నిర్మల్ నవంబర్ 14 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): నిర్మల్ జిల్లాలో మహిళలపై జరిగే నేరాలను అరికట్టడం, మహిళలు అధికంగా ఉండే ప్రదేశాల్లో భద్రతను బలోపేతం చేయడం లక్ష్యంగా నిర్మల్ షీ టీమ్ బృందం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది.జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో మహిళలు, బాలికలపై ఎలాంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా షీ టీమ్ బృందాలు పార్కులు, స్కూళ్లు, కాలేజీలు, దేవాలయాలు, మార్కెట్లు, బస్ స్టాండ్లు, పబ్లిక్ ప్లేసులులి వంటి ప్రాంతాల్లో విస్తృత పర్యటనలు నిర్వహిస్తున్నాయి. ఈ సందర్శనల్లో భాగంగా అవగాహన కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తూ మహిళల భద్రత, సైబర్ సెక్యూరిటీ, ఈవ్‌టీజింగ్ నివారణ చర్యలపై ప్రజలకు సూచనలు చేస్తున్నారు. అకతాయిలను నియంత్రించడానికి షీ టీమ్ ప్రత్యేక పహారా కొనసాగిస్తూ, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి,వెంటనే అదుపులోకి తీసుకొని మైనర్ ఆకతాయిలయితే,తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహిస్తారు.మేజర్లపై మాత్రం సంబంధిత చట్టాల ప్రకారం పెట్టీ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటోంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో మహిళల భద్రత ఎల్లప్పుడూ మా తొలి ప్రాధాన్యం ఉంటుంది.మహిళల రక్షణ కోసం షీ టీమ్ ఎప్పుడూ అలర్ట్‌గా పనిచేస్తుంది. మహిళలపై వేధింపులు, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఆకతాయిలు ఎక్కడైన గమనించిన వెంటనే డయల్ 100 లేదా షీ టీమ్ హెల్ప్‌లైన్ 87126 59550 కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## న్యాయవాది పుట్ట అనిల్ పై నిర్మల్ లో జరిగిన దాడికి నిరసనగా కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపిన ఖానాపూర్ న్యాయవాదులు

నిర్మల్ నవంబర్14: (ఖానాపూర్ విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): శుక్రవారం కోర్టు ప్రాంగణం వద్ద ఖానాపూర్ న్యాయవాదులు కోర్టు విధులని బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సురేష్ మాట్లాడుతూ నిర్మల్‌లోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో 12-11-2025 న జరిగిన ఈ సంఘటనను ఖానాపూర్ బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోందని పోలీసులు న్యాయవాది శ్రీ పి. అనిల్ కుమార్ వాహనాన్ని ధ్వంసం చేయడం సరి కాదని రక్షణ కల్పించాల్సిన పోలీసులు ఇలా బాధ్యతరహితంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు న్యాయవాదుల పై దాడి న్యాయ వ్యవస్థపై దాడి చేయడమే అవుతుందని అన్నారు.ఈ సందర్భంగా తమ మాతృ బార్ అసోసియేషన్ నిర్మల్ కు సంఘీభావంగా, వారి పిలుపు మేరకు, ఈ చట్టవిరుద్ధమైన చర్యకు వ్యతిరేకంగా మా బలమైన నిరసనను వ్యక్తం చేస్తూ బార్ అసోసియేషన్ 13-11-2025 నుండి 17-11-2025 వరకు కోర్టు విధులను బహిష్కరించి నిరసనలో పాల్గొంటున్నామని తెలిపారు ఈ సంఘటన కు బాధ్యులైన పోలీసు సిబ్బంది పై అధికారులపై తక్షణమే క్రమశిక్షణా మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం సురేష్ ప్రధాన కార్యదర్శి రాజలింగం, న్యాయవాదులు మట్టేరి రాజశేఖర్,వెంకట్ మహేంద్ర, శివ,షబ్బీర్ పాష,సలీమ్ ఖాన్,షేఖ్ ఖదీర్, రచమల్ల అశోక్,ఎర్ర రవి, కదర్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యం

### ఎస్.డి.ఆర్. సేవలు ప్రశంసనీయం

### జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.



ములుగు నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామం లోని తెలంగాణ స్పెషల్ పోలీస్ ఐదవ బెటాలియన్ లో నూతన జిమ్, ఓపెన్ ఏరియా జిమ్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ములుగు జిల్లా లాంటి ప్రాంతంలో ప్రభుత్వ ఉద్యోగుల పని చేయడం సాహసం చేయడం లాంటిదేనని, ఏ పని చేసిన ప్రజల మన్ననలు పొందడానికి కృషి చేయాలని అన్నారు. విపత్కర పరిస్థితులలో ఎస్ డి ఆర్ ఎఫ్ చేసిన సేవలు ప్రశంసనీయమని, ములుగు జిల్లాలోని కాకుండా వరంగల్ జిల్లాలో సైతం వారి సేవలను అందించడం హర్షించ దగ్గ విషయమని అన్నారు.ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని కాపాడే విషయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సాహసం చేయడం గొప్ప విషయమని అన్నారు. కష్టంతోనే ఫలితం దక్కుతుందని, ప్రతి ఒక్కరూ తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని సూచించారు.

## ప్రమాదవశాత్తు దగ్ధమైన ఇంటిని పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ..!!



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని మర్లపెల్లి గ్రామానికి చెందిన ఇందుర్ మల్లేష్ ఇల్లు ఇటీవలే ప్రమాదవశాత్తు దగ్ధమైన విషయాన్ని తెలుసున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఈ అక్కడికి వెళ్లి దగ్ధమైన ఇంటిని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు తక్షణ సహాయం కింద 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు అనంతరం అధికారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సహాయం చేస్తాను అని చెప్పారు వీరితో పాటు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన సత్యం శ్రీరంగం



కూకట్‌పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 14: ఉపఎన్నికల్లో జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేసి, ఘన విజయం సాధించిన శుభ సందర్భంగా విజయ సారధి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో చేస్తున్న సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగడ్బందీగా అమలు చేయడంతో రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకుపోతుందని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధినీ కోరుకున్నారు కాబట్టి కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు తెలంగాణ ప్రజానీకానికి చేసిన ద్రోహానికి జూబ్లీహిల్స్ ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఘన విజయం
### మల్కాజిగిరిలో కాంగ్రెస్ నేతల సంబురాలు



మల్కాజిగిరి, నవంబర్ 14 విజన్ ఆంధ్ర: జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీ గెలుపొందిన సందర్భంగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు శుక్రవారం మల్కాజ్గిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పై బీఆర్ ఎస్ చేసిన దుష్ప్రచారాన్ని ప్రజలు తమ ఓటుతో తిప్పికొట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీని 25 వేల పై చిలుకు మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఇన్చార్జి లక్ష్మీకాంతరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బీసీ శ్రీను, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్ జి ఎన్ వి సతీష్ కుమార్ డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్ వైనాల ప్రవీణ్ సత్యమూర్తి,సంతోష్ రాందాస్ ముదిరాజ్, పిట్టల నాగరాజు, మైనార్టీ నాయకులు సయ్యద్ మబ్బు, ఫరీద్ సామాజి శంకర్,బ్రహ్మయ్య,ఇందిరా ప్రియదర్శిని,ఆశా, ప్రభా, శారద, ఆగమయ్య కొండగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాడి వదులుతున్న రైతన్నను కాపాడేదెవరు



హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ): దేశానికి అన్నం పెట్టే అన్నదాత బతుకు నేడు అధోగతి పాలవుతున్నది. వ్యవసాయ రంగం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న దివాళాకోరు విధానాలే దీనికి ప్రధాన కారణం. ఓ వైపు విత్తనాలు, ఎరువుల కొరత, మరోవైపు బ్యాంకు రుణాలు, పంట గిట్టుబాటు ధరలు లేక నానా యాతన పడుతున్నారు. దీంతో కాడిని వదిలి పట్టణాలకు వలసెల్లి కూలీనాలి చేసుకొని జీవనం గడుపుతున్నారు. కనీసం పంటలు దెబ్బ తింటే నష్టపరిహారం అందించి వారిని కాపాడుకోవాలన్న సోయి కూడా పాలకులకు లేకపోవడం సిగ్గుచేటు. వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడులు వెళ్లక, తెచ్చిన అప్పులు తీర్చలేక, మానసిక ఒత్తిడికి గురై రాష్ట్రంలో ప్రతియేటా 450 మంది రైతులు పాల్పడ్డారు. వారికి ఈ దుస్థితి రావడానికి పాలకవర్గాలు కారణం కాదా? గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021-22 నుంచి వ్యవసాయ ప్రణాళికను ప్రకటించటం నిలిపివేసింది. దాన్ని నేడున్న కాంగ్రెస్ కూడా అదే నిషేదాన్ని కొనసాగి స్తున్నది. ఎలాంటి ప్రణాళికలు రూపొందించకపోవడం వలన రైతులు వారికి తోచిన పద్ధతిలో సాగు చేస్తున్నారు. ఎక్కువమంది కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) ఆశించి వరి, పత్తి, పంటల వైపు మొగ్గుచూపినా వారికి గిట్టుబాటు అందడం లేదు. దీనికితోడు ఒకే రకం పంటల్లో రైతులు ఉండటంతో పప్పు ధాన్యాలు, నూనె గింజలు,కూరగాయలు, పండ్ల తోటల విస్తీర్ణాలు ప్రతియేటా తగ్గిపోతున్నవి. దీనివలన ఇతర రాష్ట్రాల నుండి వాటన్నింటినీ మన అవసరాలకు దిగుమతి చేసుకోవలసి వస్తుంది. పంటల ప్రణాళిక ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు 2014 నుండి 2025 వరకు కరువులు, వరదల వలన ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున పంటల నష్టం వాటిల్లుతున్నది. వీటికి తోడు ప్రాణ, ఆస్తి నష్టాలు కూడా సంభవిస్తున్నాయి. ప్రభుత్వాల సహకారం లేకపోవడంతో రైతుల్లో అయోమయ స్థితి నెలకొంది. కేంద్ర ప్రభుత్వం 14వ ఆర్థిక కమిషన్ (2015-20), 15వ ఆర్థిక కమిషన్ (2020-25) వరకు ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన రైతులకు పరిహారం ప్రకటించారు. అయినప్పటికీ సక్రమంగా రైతులకు అందించకపోవడం విచారకరం. కేంద్ర ప్రభుత్వం అప్పట్లో వేసిన నూరుల్ హుడా కమిషన్ నష్టపరిహారంగా ఎకరాకు రూ. 25వేలివ్వాలని, 2018 సంవత్సరంలో మోడీ ప్రభుత్వానికి సూచించింది. ప్రధానంగా వరి, పత్తి, సోయ, పప్పు ధాన్యాలు, మొక్క జొన్న, ఉద్యానవన పంటలు బాగా దెబ్బతిన్నాయి. రాళ్లవర్షాల వల్ల 2019లో, 2024లో లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం జరిగింది. ప్రతియేటా సగటున ఐదువేల కోట్ల నష్టం వాటిల్లింది. వరదల వల్ల 2014-26లో 58.46 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం జరిగింది. కరువుల వల్ల రూ. 14,812 కోట్ల నష్టం వాటిల్లగా, వరదల వల్ల 2014-26 వరకు రూ. 22,700 కోట్ల నష్టం వాటిల్లింది. ఈ నష్టానికి ఆర్థిక కమిషన్ పదిశాతం సహాయం కూడా అందించలేదు. 9 డిసెంబర్ 2023న అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేండ్లు ప్రకృతి వైపరీత్యాల సహాయం కోసం కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసింది. కేంద్ర బృందాలు వచ్చి, పరిశీలించి వెళ్లాయి తప్ప, ఎలాంటి సహాయం ఇవ్వలేదు. మోడీ ప్రభుత్వం బీజేపీయేతర రాష్ట్రాలకు సహాయం చేయడానికి సుముఖంగా లేదు. 2021-26 సంవత్సరానికి 15వ ఆర్థిక కమిషన్ కింద అన్ని రాష్ట్రాలకు 1.61 లక్షల కోట్ల నిధులు కేటాయించింది. తెలంగాణ రాష్ట్రానికి మాత్రం కేవలం రూ. 2,872కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంది. కేంద్రం ప్రకటించిన కమిషన్ మద్దతు ధరలు అమలు జరగడం లేదు. వరి, పత్తి, మొక్క జొన్న, పప్పు ధాన్యాలు, కూరగాయలు, పండ్ల తోటలు చేతికందే సమయంలో ధరలు తగ్గించి మధ్య దళారులు కొనుగోలు చేస్తున్నారు. రైతుల నుండి వ్యాపారస్తులకు సరుకు చేరగానే ధరలు పెంచి ప్రజల మీద భారాలు వేసి అధిక లాభాలు పొందుతున్నారు. ముఖ్యంగా ముడి వ్యవ సాయ ఉత్పత్తులు కొనుగోలు చేసి ప్రాసెసింగ్ చేసి, అంటే వడ్లను బియ్యంగా మార్చి నూనె గింజల నుండి నూనె తీసి పప్పు ధాన్యాలను ప్రాసెసింగ్ చేసి యాభై శాతం నుండి 120 శాతం వరకు లాభం పొందుతున్నారు. ఈ రాష్ట్రంలో కనీస మద్దతు ధరలు అమలు జరుగక పోవడం రైతు సంఘం సర్వే ప్రకారం వరి, పత్తి, సోయా, వేరుశనగా, పప్పు ధాన్యాలు, పండ్లు, కూరగాయలు ప్రతియేటా 4.5 కోట్లు నష్టపో తున్నారు. ఈ గణాంకాలను కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సలహాదారు అశోక్ గులాటి ఆమోదించారు. రాష్ట్ర ప్రభుత్వం రికమండేషన్ చేసిన వ్యవసాయ ఉత్పత్తుల ధరలు కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం లేదు. ఉదాహరణకు వరి ధాన్యానికి రాష్ట్రంలో ఉత్పత్తి వ్యవయం క్వింటాళ్లకు రూ. 2100 ఖర్చు అవుతున్నట్లు తేల్చింది. దీనికి యాభైశాతం అదనంగా కలిపి రూ. 3,500క్వింటాల్‌కు ఇవ్వాలని నిర్ణయించాలి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి రికమండేషన్ చేసినా, అన్ని రకాల పంటలకు ధరలు తగ్గించింది. దీనివలన రైతులకు పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో నకిలీ విత్తనాలు, కల్తీ పురుగుమందుల వ్యాపారం విచ్చలవిడిగా సాగుతున్నది. మన రాష్ట్రానికి అన్ని పంటలకు కలిపి 20 లక్షల క్వింటాళ్ల విత్తనాలు కావాలి. రాష్ట్రంలో 444 విత్తన కంపెనీలు, 467 సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పనిచేస్తున్నాయి. దేశంలో 80 శాతం విత్తనాలు విదేశీ కంపెనీలు వ్యాపారం చేస్తున్నాయి. ప్రతియేటా 18 వేల కోట్ల విత్తన వ్యాపారం సాగుతున్నది. ఇందులో 25 శాతం రాష్ట్ర వాటా వున్నది. కల్తీ విత్తన వ్యాపారులపై పీడీ యాక్ట్ పెడతామని గొప్పగా ప్రకటించిన బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇప్పటివరకు ఒక్క లైసెన్సు కూడా రద్దు చేయలేక పోయాయి. కల్తీ విత్తన వ్యాపారులతో అధికార యంత్రాంగానికి లావాదేవీలున్నాయని రైతుల ఆవేదన. ఈ అక్రమాల్ని అరికట్టేలా పర్యవేక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాల్సింది ప్రభుత్వమే. ఎరువుల కొరత కేంద్ర ప్రభుత్వం రైతులకు సరిపడా ఎరువులు అందించలేకపోతున్నది. కృత్రిమ కొరతను సృష్టించి ఎరువుల ధరలు అడ్డగోలుగా పెంచుతున్నది. మార్కెట్‌లో 40 కేజీల యూరియా బస్తా రూ. 267లు కాగా రూ. 330లకు, డి.ఎ.పి. ధర రూ. 1350ల నుండి రూ. 1500లకు, కాంప్లెక్స్ ధర రూ. 1500లు కాగా రూ. 2000లకు అమ్ముతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎరువులపై సబ్సిడీ బాగా తగ్గించడంతో ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. 2022-23లో కేంద్రం రూ. 2,51,369కోట్లు సబ్సిడీ ఇవ్వగా, 2025-26లో రూ. 1,67,227కోట్లకు సబ్సిడీని తగ్గించింది. ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ వ్యవసాయం చేయాలని ప్రచారం చేస్తూనే మరోవైపు నానో యూరియా, నానో డిఏపిలను ఉత్పత్తి చేసి ధరలు పెంచారు. రాష్ట్రంలో 2014 నుండి ఇప్పటికి మూడుసార్లు 2014, 2018, 2024లలో రుణమాఫీ ప్రకటించారు. మొదటి రెండుసార్లు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు విడతలు రుణమాఫీ చేయడం వల్ల రైతులు బ్యాంకులకు అప్పులు చెల్లించక బాకీపడ్డారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 25లక్షల మందికి రూ. 21వేల కోట్లు రుణమాఫీ చేసింది. కానీ, రాష్ట్రంలో 72 లక్షల మంది రైతులుండగా బ్యాంకులు 42 లక్షల మందికే రుణాలిస్తున్నది. మిగిలిన వారు ప్రయివేటు రుణాలు తెచ్చుకుంటున్న దుస్థితి నెలకొంది. పైగా ఐదెకరాల్లోపు ఉన్న సన్న, చిన్నకారు రైతులు కౌలు రైతులకు రుణాలివ్వడం పోవడం వల్ల అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి సాగు చేస్తున్న పరిస్థితి ఉంది. రిజర్వు బ్యాంకు ఆదేశాల ప్రకారం బ్యాంకు డిపాజిట్లలో నలభై శాతం వ్యవసాయ రుణాలివాల్సి ఉండగా, అందులో 18 శాతం పంట రుణాలకివ్వాలి. ప్రస్తుతం రాష్ట్రంలోని బ్యాంకుల్లో (2025 మార్చి) రూ. 4.5 లక్షల కోట్ల డిపాజిట్లు ఉన్నాయి. ఆర్‌బిఐ ఆదేశాల ప్రకారం పంట రుణాలు 81 వేల కోట్లివ్వాలి. 2025-26లో 32 వేల కోట్లు మాత్రమే పంట రుణాలిచ్చారు. బ్యాంకులు ప్రయివేటు వారికి రుణాలివ్వటం వల్ల 'మైక్రో ఫైనాన్స్' పేరుతో అధిక వడ్డీలకు రైతులకు రుణాలిస్తూ లాభాలు గడిస్తున్నారు. దీంతో ప్రయివేటు రుణాలు తీర్చలేక ప్రతియేటా వందలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతు భరోసా ఇవ్వడం వల్ల కొంత ఉపయోగం వున్నా అందరికీ అందకపోవడం వల్ల చాలామంది నిరాశకు గురవుతున్నారు. అర్హులైన రైతులందరికీ పాస్ పుస్తలకాలిచ్చి, రైతు భరోసా అమలు చేయడంతో పాటు, బ్యాంకు రుణాలివాల్సిన అవసరం ఉన్నది. ఇప్పటికైనా వ్యవసాయ రంగం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే పాలకులు కండ్లు తెరిచి, వ్యవసాయ నిపుణులు, రైతు సంఘాల ప్రతినిధులు సూచించిన ప్రకారం వ్యవసాయ ప్రణాళికలు రూపొందించాలి. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి. రైతు సమస్యలను పరిష్కరించటానికి అన్ని రకాల చర్యలు చేపట్టి, రైతులను ఆదుకుని, వ్యవసాయ రంగాన్ని కాపాడాలి.

# సేవ రంగంలో కెమిస్ట్ డ్రగ్గిస్టులు

**సామాజిక కార్యక్రమాల్లో ముందంజ**
**ఆపద వచ్చిన వారిని ఆదుకుంటా**
**కెమిస్ట్ డ్రగ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి ప్రశాంత్**



మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్14 (విజన్ ఆంధ్ర): ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని కెమిస్ట్రీలకు ఏ సమస్య ఉన్న తాను ముందుండి పరిష్కరిస్తానని జిల్లా కెమిస్ట్ డ్రాగెస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు వి ప్రశాంత్ అన్నారు. అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం విజన్ ఆంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ. మెడికల్ రంగంలో వ్యాపారవేత్తలకు బీదర్లకు సాయం చేయడమే లక్ష్యంగా తమ సంఘం ముందుంటుందని అన్నారు. 2025 నుంచి 2028 వరకు జిల్లా అధ్యక్ష పదవిలో తాను కొనసాగుతానని స్పష్టం చేశారు. దాదాపు 75 మంది కార్యవర్గం లో ఉన్నారన్నారు. మెడికల్ రంగంలో సేవ దృక్పథంతో పాటు సామాజిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. వ్యక్తిగత సమస్యలతో పాటు సామాజిక సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తామని ప్రశాంత్ అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ధరల ప్రకారం రిటైల్ కు 20 శాతం, ఎమ్మార్పీ 10% డిస్కౌంట్ పై మందుల విక్రమ్ కొనసాగుతుందన్నారు. మహబూబ్నగర్ జిల్లాలో హోల్సేల్ డ్రగ్స్ డీలర్ అసోసియేషన్ తరపున అనేక సామాజిక కార్యక్రమం చేపట్టినట్లు ప్రశాంత్ తెలిపారు. వరదలు భారీ వర్షాల కారణంగా నష్టపోయిన బాధ్యతలకు అండగా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన అన్నారు. వరద బాధితులకు నిత్యవసర సరుకులైన బియ్యం సరఫరా ఇతర వస్తువుల సరఫరా ఉచితంగా చేపట్టినట్లు తెలియజేశారు. కృష్ణ రాజోలి వంటి మండలాల్లో వరదల కారణంగా అనేకమంది బాధితులకు తాము అండగా నిలిచామన్నారు. అదేవిధంగా పేద విద్యార్థుల సౌకర్యార్థం ఆర్థిక సాయం లాంటి కార్యక్రమాలు కూడా చేపట్టినట్లు ప్రశాంత్ తెలిపారు. కరోనా వంటి మహమ్మారి సమయంలో కూడా ఎంబిబిఎస్ సీట్లు సాధించిన అనేకమంది బీద విద్యార్థులకు అండగా ఉన్నట్లు పేర్కొన్నారు. నాలుగు ఏళ్ల కోర్సు కు సంబంధించి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం పేదలకు 25 కిలోల బియ్యం చొప్పున ఎంతోమందికి బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. కేరళలో జరిగిన వరద కారణంగా అక్కడి బాధితులకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టినట్లు అన్నారు. నిత్యవసర సరుకులతో పాటు ముఖ్యమైన మెడికల్ కిట్లు కూడా పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. పేద ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారని తెలిసే వెంటనే స్పందించే ప్రశాంత్ తన సంఘం పేరిట చేస్తున్న సేవలు పలువురిని ఆకట్టుకుంటున్నాయి.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సత్యశారద



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్14(విజన్ ఆంధ్ర) : వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట మండల కేంద్రంలోని మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా శుక్రవారం ప్రారంభించారు. రాయపర్తి మండల కేంద్రంలో ఐకెపి, పిఎసిఎస్, పెరికేడు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని. అదేవిధంగా పర్వతగిరి మండలంలోని అన్నారం గ్రామంలో, రావూరు గ్రామాల్లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి సమర్థ నిర్వహణకు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రావూరు కొనుగోలు కేంద్రం అనుకూలంగా లేనట్టు గమనించిన కలెక్టర్ వెంటనే ఈ కేంద్రాన్ని వేరే ప్రదేశంలోకి మార్చాలని ఆదేశించారు. ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను వద్ద నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ లో నమోదు చేసి వెంటనే లారీల ద్వారా మిల్లులకి తరలించాలన్నారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు. తేమా శాతం చెక్ చేయాలని, ప్రతిరోజు సంబంధిత అధికారులు, మండల అధికారులు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ట్యాబ్ ఎంట్రీలు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరను అందిస్తూ ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు 2389 రూపాయలు, సాధారణ రకానికి 2369 రూపాయలు చొప్పున మద్దతు ధర చెల్లించడంతోపాటు సన్న రకానికి అదనంగా 500 రూపాయలు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈవో, ఇంచార్జ్ డిఆర్డిఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు కేంద్రాల నిర్వహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే మంచి పౌరులుగా ఎదిగితేనే సమాజాభివృద్ధి సాధ్యం....
### జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం మన్నూర్ పీఎం శ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆరోగ్య పాఠశాలలో అంతర్భాగమైన ఆరోగ్య జాతర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశ తొలి ప్రధానమంత్రి, భారతరత్న పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు అంటే ఆయనకేంతో ఇష్టమని, విద్య సంస్థలు, పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రధాని ఉన్న సమయంలోనే ప్రారంభం అయ్యామని, ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులకు ఆరోగ్య పాఠశాల ద్వారా అన్ని అంశాలపై వారంలో రోజుకు ఒక అంశం చొప్పున అవగాహన కల్పిస్తున్నామని, విద్యార్థులు వారి తల్లి దండ్రుల్లో మార్పులు రావడం జరిగిందన్నారు. ఈ రోజుతో ఆరోగ్య పాఠశాల కార్యక్రమం సంవత్సరం పూర్తి చేసుకున్నామని, ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పదవతరగతి లో టాప్ 10 విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్ లను అందజేయడం జరుగుతుందని, అదేవిధంగా ఉన్నత స్థాయి విద్య సంస్థల్లో సీట్ ఫ్రీ గా లభిస్తుందని అన్నారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతుందని తెలిపారు. గ్రామంలో మెడికల్ షాప్ మంజూరుకు స్వయం సహాయక సంఘాల ను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని డిఆర్డీఓ ఆదేశించారు. అంతకుముందు ఉపాధి హామీ(జల్ సంచయ్ జన్ బాగిదారి) పథకం అమలులో భాగంగా న్యూట్రీ గార్డెన్, %=హ% వాటర్ ప్లాంట్ ప్రారంభించి కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, డిఆర్డీఓ రవీందర్, మండల ప్రత్యేక అధికారి సునీత, ఎంపీడీవో, ఎంఈఓ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పోటీ పరీక్షల్లో బ్యాంక్ సాధించాలంటే పట్టుదల ఆత్మవిశ్వాసం అవసరం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14, (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ పోటీ పరీక్షల్లో ర్యాంక్ సాధించాలంటే పట్టుదల, ఆత్మవిశ్వాసం అవసరమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కోర్ట్ కాంప్లెక్స్ లోని బార్ అసోసియేషన్ హాల్ లో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ల నియామకం కోసం అభ్యర్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోటీ పరీక్షల్లో రాణించాలంటే ప్రాక్టీస్ అత్యవసరమని, పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలన్నారు. అభ్యర్థులు గత పరీక్షల ప్రశ్నపత్రాలు ప్రాక్టీస్ చేయాలనీ, ఒక్కకరికి ఒక విధంగా జ్ఞాపకశక్తి ఉంటుందని అన్నారు. సిలబస్ వారిగా ముఖ్యమైన అంశాలను నోట్ చేసుకొని, స్మార్ట్ గా చదవాలనీ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఐఏఎస్ ప్రిలిమ్స్ పాసైన అభ్యర్థులకు 1 లక్ష రూపాయల ప్రోత్సాహకం, ఫైనల్ అయ్యాక మరో లక్ష రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా న్యాయవాదులకు సంక్షేమ శాఖల ద్వారా ప్రోత్సాహకం అందించడం జరుగుతుందన్నారు. తను చాలా ఇష్టంతో ఐఏఎస్ చదివానని, ఐఏఎస్ చదివే సమయంలో పొందిన అనుభవాలను అభ్యర్థులతో పంచుకున్నారు. ఆదిలాబాదు జిల్లా ప్రజలతో ఎనలేని అనుబంధం ఏర్పడిందని, జిల్లాలో పని చేయడం చాలా సంతాషంగా ఉందని అన్నారు. అనంతరం కలెక్టర్ ను బార్ అసోసియేషన్ అధ్వర్యంలో సన్మానించారు. ఈ అవగాహన సదస్సులో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నగేష్, న్యాయవాదులు, శిక్షణ అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత ఎస్పి పరదేశి నాయుడు వర్ధంతి
### పూలమాలలు వేసి నివాళులర్పించిన అడిషనల్ ఎస్పీ ఎన్బి రత్నం

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 14( విజన్ ఆంధ్ర): దివంగత ఎస్పి పరదేశి నాయుడు వర్ధంతిని జిల్లా పోలీస్ అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సోమశిల సంఘటనలో వీరమరణం పొందిన పరదేశి నాయుడుతో పాటు 8 మంది వీరమరణం పొందిన పోలీసులకు కూడా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం, వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అమరుడు పరదేశి నాయుడు చిత్రపటానికి, విగ్రహానికి అడిషనల్ ఎస్పీ ఎన్ బి రత్నం పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ. 1993 నవంబర్ 14న సోమశిల వద్ద జిల్లా ఎస్పీ సిబ్బంది ప్రయాణిస్తున్న ప్రభుత్వ బస్సును నక్సల్స్ ల్యాండ్ మైన్స్‌తో పేల్చిన సంఘటనలో పరదేశి నాయుడు , 8 మంది సిబ్బంది వీరమరణం పొందారని, ఈ ఘటనకు నేటితో 32 ఏళ్లు పూర్తైనా ఆ విపరీత దుఃఖం ఇప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు. ఆ సంఘటన పోలీస్ వ్యవస్థలో కలిగించిన బాధాకరమైన జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేష్ కుమార్, కెసిఆర్బి డిఎస్పి రమణా రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ బాలరాజు , వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, వుమెన్స్ పీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐ కృష్ణయ్య, సిబ్బంది మరియు పాల్గొన్నారు.

# గాడి తప్పిన ఆబ్కారి శాఖ

**నేరాల అదుపులో లేని శ్రద్ధ**
**మామూళ్ల పైనే దృష్టి అంతా**
**వైన్ షాపులు, బార్, రెస్టారెంట్లు,**
**కల్లు దుకాణాలే టార్గెట్**
**డ్రైవర్లు కానిస్టేబుళ్లే వసూల్ రాజాలు**
**ఎక్సైజ్ మంత్రి ఇలాఖలో మామూళ్ల పర్వం**

ఉమ్మడి జిల్లా బ్యూరో, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ): రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ పనితీరు గాడి తప్పింది .నేరాల అదుపు సంగతి అటు ఉంచితే మామూళ్లకే ప్రాధాన్యత ఇస్తున్న కొంతమంది అవినీతి అధికారుల వల్ల శాఖ పనితీరు ప్రజల్లో అభాస్పాలవుతుంది. ఎక్సైజ్ శాఖలో డ్రైవర్లుగా కానిస్టేబుల్ గా పనిచేస్తున్న కొంతమంది వసూల్ రాజాలుగా తయారయ్యారు. ఉన్నతాధికారులకు ఈ విషయం తెలిసిన పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. బార్ అండ్ రెస్టారెంట్లు, మద్యం దుకాణాలు ,బెల్టు షాపులు, కల్లు దుకాణాలు టార్గెట్గా చేసుకొని వసూళ్ల దందా జోరుగా సాగుతున్నాయి.అవినీతిఅధికారుల పట్ల ఉన్నతాధికారులు గాని ప్రభుత్వం గాని పట్టించుకోకపోవడం విమర్శలకు దారి తీస్తుంది. కుకైన్ సరఫరా, గంజాయి రవాణా వంటి నేరాల సంఘటనలు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో కొన్నిచోట్ల జోరుగా సాగుతుండగా వీటిపై దృష్టి పెట్టలేని ఎక్సైజ్ అధికారులు టెన్షన్ గా మామూళ్లపై మాత్రం ఖచ్చితమైన విధులు నిర్వహిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఎక్సైజ్ స్టేషన్ అధికారులు మొదలుకొని రూరల్ మండలాల అధికారుల వరకు ఈ వ్యవహారం యదేచ్ఛగా సాగుతున్న ఆబ్కారి శాఖ మొద్దు నిద్రలో ఉంది. మహబూబ్నగర్ జిల్లాలోని జడ్చర్ల పోలేపల్లి సెజ్ వద్ద ఇటీవల పోలీసులు, ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన దాడుల్లో గంజాయి , కోకైన్ వంటి మత్తు పదార్థాలు పట్టుబడగా ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ ఎక్కడుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. మద్యం వ్యాపారంలో రాట్టు తేలిన వ్యాపారుల నుంచి మొదలుకొని చిరు వ్యాపారస్తుల వరకు ఆబ్కారి శాఖ సిబ్బంది ముక్కుపుండి నెలసరి మామూలు వసూలు చేస్తున్న కారణంగా ఆ శాఖ పైనే తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. బార్ అండ్ రెస్టారెంట్లు, లిక్కర్ షాపులు, బెల్టు షాపులు, కల్లు దుకాణాల నెలవారి మామూలు ఇచ్చేవరకు కదిలేది లేదని సిబ్బంది మద్యం విక్రయాలపై ప్రభుత్వ టార్గెట్ మాదిరిగా ప్రైవేటు టార్గెట్లు కూడా వసూలు చేయడమే పనిగా పెట్టుకోవడం వివాదాస్పదానికి దారి చూస్తుంది. మహబూబ్నగర్ జిల్లా కేంద్రం నుండి వివిధ బెల్ట్ షాపులకు మద్యం తరలించే వైన్ షాప్ ల నుండి ఎక్సైజ్ అధికారులు నెల నెల టెన్షన్ గా మామూలు పొందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా బార్ అండ్ రెస్టారెంట్ల నుండి కల్లు దుకాణాల నుంచి ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే వసుళ్ల పర్వం కొనసాగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. వేలకు వేలు డిమాండ్ చేయడంతో పాటు వసూలు చేయడంలో కూడా ఎక్సైజ్ సిబ్బంది రాటు తేలినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఎక్సైజ్ శాఖ జిల్లా సూపర్డెంట్ నుంచి మొదలుకొని స్టేషన్ హౌజ్ అధికారి ,మండల స్థాయి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ వరకు ఈ వ్యవహారం తెలిసినప్పటికిని ఎవరికి వారుగా నోరు విప్పకపోవడం వల్ల మద్యం మాఫియా కల్లు మాఫియా రెచ్చిపోయి విక్రాయలు సాగిస్తుండడం వల్ల పేద అమాయక ప్రజలు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. వైన్ షాప్ లో నుండి బెల్ట్ షాపులకు మద్యం సప్లై చేస్తున్న దుకాణాల నుండి ఎక్సైజ్ అధికారులు నెలకు రూ .8000 నుండి 10,000 రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా వైన్ షాపులు పట్టణ కేంద్రాలు ఉన్నందున వారు కూడా నెలకు నాలుగు నుంచి 6,000 రూపాయలు మామూలు చెల్లించాల్సిందేనని తెలుస్తుంది. బార్ అండ్ రెస్టారెంట్ల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నందున నెలకు ఎక్సైజ్ అధికారులకు నాలుగోల రూపాయలు ముడుపులు చెల్లించాల్సిందేనని పలువురు అంటున్నారు. దీనికి తోడు కళ్ళు దుకాణాలనుంచి ప్రతినెల జనాభా ప్రాతిపదికను బట్టి వసూలు రాబడతారని తెలుస్తోంది. ఇటీవల ఓ ఎక్సైజ్ అధికారి కోటకద్ర రహదారిలో కళ్ళు వ్యాపారం చేస్తున్న వ్యాపారి నుండి 50 వేల రూపాయలు డిమాండ్ చేసిన విషయం వెలుగు చూసింది. మద్యం పాలసీ మారడంతో కొత్త దుకాణాలకు టెండర్లు నిర్వహించిన ఎక్సైజ్ అధికారులు పాతబకాయలు వసూళ్లలో కూడా నిమ్మగ్నం అయ్యారు. ఉత్తరప్రదేశ్ మహారాష్ట్ర న్యూఢిల్లీ బీహార్ వంటి రాష్ట్రాల్లో కొకైన్ గంజాయి వంకే వ్యసనాలకు అలవాటు పడ్డ విద్యార్థులు ఇక్కడి యూనివర్సిటీలో కాలేజీలలో విద్యను అభ్యసిస్తూ ఈ వ్యసనాలకు పాల్పడడం వల్ల అనేక అనర్థాలకు దారితీస్తుంది. దీన్ని ఆసరాగా చేసుకున్న ఎక్సైజ్ అధికారులు అక్కడ కూడా మామూళ్లకు కాపు కాస్తున్నారని సమాచారం. పైన పేర్కొన్న విధంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కూడా ఇదే తరహాలో వసూళ్ల పర్వం కొనసాగుతున్నట్లు పలువురు అంటున్నారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇలా కాలో ఈ దందాను ఆపేది ఎవరని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## అంద విద్యార్థులకు బహుమతుల ప్రదానం



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 14(విజన్ ఆంధ్ర) జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అందుల ఆశ్రమ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులకు నిర్వహించిన ఆటలు ,సంకృతిక పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ మహబుబ్ నగర్ , లయన్స్ క్లబ్ ఆఫ్ సుప్రబాత్ క్లబ్స్ సంయుక్తంగా బహుమతులు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో 2వ వి డి జి డాక్టర్ శశికాంత్ , క్లబ్ అధ్యక్షులు పి. సుదర్శన్ యాదవ్ మండ్ల రాములు , మోహన్ గౌడ్ , చిన్నయ్య ,ప్రవీణ్ ,నాగరాజు , రాఘవేందర్ , వినోద్ బుచ్చిబాబు లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి తేమశాతం తగ్గించి దళారుల నుంచి రైతులను ఆదుకోవాలి : జిల్లా కలెక్టర్ కి వినతి

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య శంకర్ గౌడ్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) నవంబర్ 14: తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లాలోని పత్తి కాటన్ మిల్లులో సి సి ఐ అధికారులు రైతులను బాస్ట్ పట్టిస్తున్నారని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య శంకర్ గౌడ్.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పత్తి కాటన్ మిల్లులో సిసిఐ అధికారులు మరియు మిల్లు యజమానులు కుమ్మక్కై పత్తి తీసుకొని పోయిన రైతులను తేమ శాతం తక్కువగా ఉందన్న నెపంతో చెప్పి ఒక ట్రాక్టర్ లోడ్ పత్తికి రెండు క్వింటాలు బోనస్ ఇవ్వాలి.లారీ లోడు పత్తి కైతే మూడు క్వింటాలు బోనస్పత్తి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతులను ఉదయం నుండి సాయంత్రం వరకు పత్తి దించకుండా తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వారు కమిషన్ క్రింద పత్తి మామూలు ఇస్తేనే అప్పుడు పత్తి మిల్లులో దించుతున్నారు . అంతేకాకుండా మిల్లులో సిసిఐ అధికారులు రైతులను రకరకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు కావున తమరు దయచేసి రైతులకు జరుగుతున్న మోసాన్ని అరికట్టి రైతాంగానే ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈర్ల చంద్రమౌళి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, వేనేపల్లి రవీందర్, సాయిలు పర్వతాలు బుగ్గ స్వామి దేశామోని ఆంజనేయులు పాల్గొనడం జరిగింది.

## మహాలక్ష్మి ఆలయ కమిటీ అధ్యక్షులుగా బక్కశెట్టి లక్ష్మణ్

ఖానాపూర్ నవంబర్ 14( విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : ఖానాపూర్ పట్టణంలోని శివాజీ నగర్ లో గల తిమ్మాపూర్ మహాలక్ష్మి ఆలయ కమిటీ కార్యవర్గం శుక్రవారం జరిగింది గౌరవ అధ్యక్షులుగా కారింగుల గోపాల్ కిషన్ అధ్యక్షులుగా బక్కశెట్టి లక్ష్మణ్ ఉపాధ్యక్షులుగా మంత్రారాజ్యం దేవేందర్ తాళ్లపల్లి రాజా గంగన్న గుగ్గిళ్ళ రాజేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా ద్యావతి రాజేశ్వర్ కోశాధికారిగా కారంగుల రాములు ఉప కోశాధికారిగా పిస్పాటి వెంకటప్పయ్య సహకార దర్శిగా గోడ పురం సందీప్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తుమ్మనపల్లి లక్ష్మణ్ సంస్కృత కార్యదర్శిగా పచ్చిమట్ల సాగర్ గౌడ్ ముఖ్య సలహాదారులుగా గంజి నరసయ్య ఆకుల శ్రీనివాస్ బక్కశెట్టి కిషోర్ వెంకట మహేంద్ర కరప శ్రీనివాస్ సూర్యప్రకాష్ రెడ్డి తుమ్మనపల్లి వెంకటరమణ అక్షంతల ప్రభాకర్ అమరవీణ శంకర్ గౌడ్ బుర్ర రాజారాం గౌడ్ జి ఎల్ వి ప్రసాద్ కారింగుల సుమన్ కాసరపు మల్లయ్య లతోపాటు కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ రాము దాసరి రాజన్న గుగ్గిల శంకర్ గౌడ్ బక్కశెట్టి శ్రీనివాస్ సల్ల జలంధర్ కంకట జనార్ధన్ నల్ల రాజేశ్వర్ అమంద రాజు సింగు ప్రవీణ్ ఎంపికైనరు

## నాగర్ కర్నూల్ మండలంలో మెఫ్మా వారి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): నవంబర్ 14 నెల్లికొండ చౌరస్తా దగ్గర ఉన్న మార్కెట్ యార్డ్ లో మెఫ్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర (మెఫ్మా) ప్రకారం ఈ కొనుగోలు కేంద్రాల్లో A గ్రేడ్ వరికి క్వింటాల్‌కు 2389, అలాగే సాధారణ రకం (C గ్రేడ్) వరికి 2369 చొప్పున చెల్లింపు జరగనున్నదని వివరించారు. రైతులు ఎలాంటి మధ్యవర్తులపై ఆధారపడకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా తమధాన్యాన్ని విక్రయించాలని ఎమ్మెల్యే సూచించారు. పంట సేకరణలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి రైతుకూ సమయానికి చెల్లింపులు జరిగేలా వ్యవస్థను పటిష్ఠం చేస్తున్నామని తెలిపారు. అలాగే ఈ సీజన్‌లో రైతులు పంట నాణ్యతపై దృష్టి పెట్టాలని, ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్కమిటీచైర్మన్రమణరావు ,మాజీ కౌన్సిలర్స్, డైరెక్టర్లు, వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## పురుషుల్లో వయస్సు పెరిగేకొద్దీ ప్రొటెస్ట్ గ్రంధి పెరుగుతుంది

**యశోద హాస్పిటల్ యూరాలజిస్ట్, అన్రాలజిస్ట్, ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్, అమన్ చంద్ర దేశ్ పాండే**




ఉమ్మడి కరీంనగర్ బ్యూరో నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): పురుషుల్లో వయస్సు పెరిగేకొద్దీ ప్రొటెస్ట్ గ్రంధి పెరగడం ఒక సాధారణ సమస్యగా వైద్యులు చెబుతున్నారు. యశోద హాస్పిటల్ యూరాలజిస్ట్, అన్రాలజిస్ట్, ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ అమన్ చంద్ర దేశ్ పాండే కరీంనగర్ యశోద హాస్పిటల్ బ్రాంచ్ లో శుక్రవారం రోజున ఏర్పాటు, చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ... వైద్యపరంగా బెనైన్ ప్రోస్టాటిక్ హైపర్ ప్లేసియా అని పిలుస్తారని తెలిపారు. ఇది క్యాన్సర్ కాకపోయినా, మూత్రం రావడంలో తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని అన్నారు. ప్రోస్టేట్ ఎందుకు పెరుగుతుంది అంటే వయస్సుతో హార్మోన్ మార్పుల కారణంగా, ముఖ్యంగా (డైహైడ్రో టెస్టోస్టెరాన్) ప్రభావంతో ప్రోస్టేట్ కణాలు పెరుగుతాయని, ఇది సహజ ప్రక్రియ అయినప్పటికీ కొందరికి అధికంగా పెరిగి సమస్యలు కలిగిస్తుందని వివరించారు. ఈ లక్షణాలు మూత్ర ప్రవాహం నెమ్మదిగా రావడం, ఆపి, ఆపి రావడం, పూర్తిగా వెళ్ళలేదనే భావన, రాత్రిళ్లు పలుమార్లు మూత్రం రావడం, అకస్మాత్తుగా మూత్రం రావడం. కారణాలు అన్నారు.చివర్లో చుక్కలుగా రావడం, అని తెలిపారు. వ్యాధి లక్షణాలు.వైద్యపరంగా లూట్స్ (లోయర్ యూరినరీ ట్రాక్ట సిఎంపీతోమ్స్)గా వర్గీకరిస్తారు. దీనికి చికిత్సలు కన్జర్వేటివ్ థెరపీ మందులతో చికిత్స , ప్రారంభ దశల్లో మందులు ఉపయోగించి ఉప శమనం పొందవచ్చు. ఆల్ఫా బ్లాకర్స్ – ప్రోస్టేట్ కండరాలను సడలించి మూత్ర మార్గం విప్పవచ్చు, హార్మోన్ నిరోధక మందులు ప్రోస్టేట్ పరిమాణాన్ని తగ్గిస్తాయి కొన్నిసార్లు రెండింటిని కలిపి వాడతారు .మందులు పని చేయని రోగులకు ఆధునిక చికిత్సలు అవసరం అవుతాయని తెలిపారు. ప్రచలితమైన శస్త్రచికిత్స పద్ధతి.ఎలక్ట్రిక్ కరెంట్‌తో అదనపు ప్రోస్టేట్ కణజాలాన్ని తొలగిస్తారు. కొన్నిసార్లు, వంటి దుష్ప్రభావాలు ఉండవచ్చని చెప్పారు,ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కి ప్రత్యామ్నాయంగా అత్యుత్తమ ఫలితాలు ఇస్తున్న పద్ధతి అని అన్నారు దీనివల్ల ప్రయోజనాలు రక్తస్రావం చాలా తక్కువ,తొలగించిన కణజాలాన్ని మోర్సెలెటర్‌తో బయటకు తీస్తారు, త్వరితగతిన కోలుకునే అవకాశం, కొత్త మినిమల్ ఇన్వేసివ్ పద్ధతులు,రేజుమ్ స్టీమ్ థెరపీ,ప్రోస్టేట్‌లోకి ఆవిరిని పంపి అదనపు కణజాలాన్ని కరిగిస్తారు. డే-కేర్ ప్రొసీజర్లో కల్ యానస్థీషియా చాలు లైంగిక సామర్థ్యం కాపాడబడుతుంది.త్వరగా జీవితంలోకి తిరిగి చేరవచ్చు ఊరోలిఫ్ట్ ప్రోస్ స్టేట్ గోడలను చిన్న మెటల్ క్లిప్స్‌తో వైపులా లాగడం ద్వారా మూత్రం వెళ్లే దారి విప్పుతారు.తక్షణ ఫలితం క్యాథెటర్ అవసరం చాలా తక్కువ అదే రోజు ఇంటికి వెళ్ళవచ్చులైంగిక సామర్థ్యం దెబ్బతినదు అని తెలిపారు. ఈ సమావేశం లో పిఆర్ఓ రాజు యశోద సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపుపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్14(విజన్ ఆంధ్ర): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎప్పుడు ఏ ఏలక్షన్లు వచ్చిన కాంగ్రెస్ పార్టీ విజయ దుందిబిక మోగిస్తుందని రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ప్రజలు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ వైపు ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అయినవోలు దేవస్థానం డైరెక్టర్ దారం పూర్ణచందర్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ భాస్కర్, మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు పట్టణ అధ్యక్షులు కుసం రామచందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, కల్లెడ గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురకోల రమేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాంబరాజు,వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్, యూత్ ఉపాధ్యక్షులు మూడు దేవరాజు సినియర్ నాయకులు బుద్దె కుమారస్వామి,పోకల శంకర్ కంటెం సుధాకర్, బోట్ల వెంకన్న,బోట్ల కూమార్,విరస్వామి, వడ్లకొండ ప్రసాద్,బుద్దె రాకేష్, పిట్టల లోకేష్ ,రాజేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మతో నిండిన బైబిల్ సందేశం

- **అనారోగ్య వ్యక్తుల కోసం ప్రత్యేక స్వస్థత ప్రార్థన**
- **ధారూరు మెథడిస్ట్ 103వ జాతర ఉత్సవం**
- **ధారూరు మెథడిస్ట్ జాతర అధ్యక్షుడు బిషప్ ఎ.సిమోన్**
- **జాతర కమిటీ సభ్యులు రెవరెండ్ కే మార్క్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 14 విజన్ ఆంధ్ర : ధారూరు మెథడిస్ట్ 103వ జాతర ఉత్సవాలను చూడటానికి దేశ విదేశాల నుండి ప్రజలు తండోపతండాలుగా తరలి వస్తారని ధారూరు మెథడిస్ట్ జాతర అధ్యక్షుడు బిషప్ ఎ.సిమోన్, జాతర కమిటీ సభ్యులు రెవరెండ్ కే మార్క్ సంయుక్తంగా తెలిపారు. ప్రతిదినం పాటలు సందేశాల ద్వారా ఏసుప్రభువును ఆరాధిస్తారని వారు స్పష్టం చేశారు. శుక్రవారం ధారూర్ మండల కేంద్రానికి సమీపములో గల స్టేషన్ దారూర్, దోర్నాల గ్రామాల మధ్య ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కోటపల్లి రాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ జెడ్పిటిసి కోటపల్లి సంతోష రాజు ఆధ్వర్యంలో ధారూర్ మెథడిస్ట్ జాతర ఉత్సవాన్ని పురస్కరించుకొని వారు మీడియాతో మాట్లాడారు. 1921లో గుల్బర్గా నుండి రెవరెండ్ సీమోన్ అతని మిత్రుడు జేటి సీమండ్ తో కలిసి హైదరాబాద్ కు బయలుదేరారని అన్నారు. ధారూరు స్టేషన్లో రైలు సాంకేతిక లోపంతో మూడు గంటల పాటు ఆగిపోయిందని తెలిపారు. వారిద్దరూ రైళ్ల నుంచి దిగి కాగ్నా నది పక్కన ఉన్న ఇప్ప చెట్టు కింద కూర్చొని యేసుక్రీస్తును ప్రార్థించారని వారు గుర్తు చేశారు. వారి మనసు ఎంతో ప్రశాంతంగా మారిందని చెప్పారు. హైదరాబాదులో తమ పనికి ఎలాంటి ఆటంకాలు లేకుండా ముగిస్తే ఈ స్థలంలో ఏటా జాతర నిర్వహిస్తామని వారి మనసులో ధ్యానించుకున్నారని వెల్లడించారు. వారి కోరిక నెరవేరిందని దీంతో వారు 1922లో ఇప్పచెట్టు కింద ఏసుక్రీస్తు సిలువను స్థాపించి జాతర నిర్వహించారని వివరించారు. నాటి నుంచి నేటి వరకు జాతర ఉత్సవాలను ఆనవాయితీ ప్రకారం కొనసాగుతుందని వారు సంతోషం వ్యక్తం చేశారు.

## మేడారం జాతరకు స్పెషల్ బస్సులు : ఆర్ఎం డి.విజయభాను



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్14(విజన్ ఆంధ్ర): తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిచెందిన మేడారం జాతరకు భక్తులందరూ సమ్మక్క-సారలమ్మ దేవతలను దర్శించుకుని మొక్కులను సమర్పించుకునేందుకు ఆర్టీసీ వరంగల్ రీజియన్ నుంచి స్పెషల్ బస్సులను నడిపిస్తున్నట్లు రీజినల్ మేనేజర్ డి.విజయభాను తెలిపారు. జనవరి 25 నుంచి ఫిబ్రవరి 1 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ మేడారం జాతర సందర్భంగా వరంగల్ రీజియన్ భక్తుల సౌకర్యార్థం హనుమకొండ నుంచి మేడారంకు ప్రత్యేక బస్సులు ఈనెల 16(ఆదివారం) నుంచి నడపడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుంచి భక్తుల రద్దీకనుగుణంగా మేడారంకు బస్సులు నడపబడుతుందని, మేడారం ప్రత్యేక బస్సుల ఆపరేషన్ నిర్వహణకు హనుమకొండ బస్టేషన్‌లో ఆర్టీసీ అధికారులు 24 గంటలు ప్రయాణికుల సేవలకు అందుబాటులో ఉంటారని, అన్ని ఎక్స్??ప్రెస్, పల్లెవెలుగు బస్సులలో మహిళలకు, ఆడపిల్లలకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందన్నారు. ఉచిత ప్రయాణానికి అనుమతించబడుతుందని కావున మేడారం జాతరకు వెళ్లే భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని సురక్షితంగా వారి మొక్కులను తీర్చుకోగలరని కోరారు.

మేడారం జాతరకు బస్సుల వివరాలు

హనుమకొండ బస్టేషన్ నుంచి మేడారంకు బస్సులు బయలుదేరు సమయం: 6.10,7.00,8.00,9.00, 12.10,13.00,13.40, 14.30,20.20 మేడారం నుంచి హనుమకొండకు బస్సులు బయలుదేరు సమయం: 5.45,9.45,10.15,11.15,13. 10,16.00,17.00, 17.30,18.00 ఛార్జీల వివరాలు: పల్లె వెలుగు బస్సు ఛార్జీలు పెద్దలకు రూ.130, పిల్లలకు రూ.80, ఎక్స్‌ప్రెస్ బస్సు ఛార్జీలు పెద్దలకు రూ.180, పిల్లలకు రూ.110. దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


## లక్ష్మీ పల్లిలో వైభవంగా బాలల దినోత్సవ వేడుకలు...

**బాలల నేస్తం...చాచా నెహ్రూ**
**జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్ర శేఖర్**
**ప్రతిభా చాటిన విద్యార్థులకు మెడల్స్, సరిఫికెట్ల ప్రదానం**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 14(విజన్ ఆంధ్ర): నేటి బాలల చేతిలోనే రేపటి దేశ భవిత దాగి ఉందని జూనియర్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్ర శేఖర్ అన్నారు. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని దేవరకద్ర మండలం లక్ష్మి పల్లి ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్, ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం ఎస్. కల్పన, ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ యం మురళీధర్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. బాలల దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు చిత్ర లేఖనం, వ్యాసరచన, వక్తృత్వ తదితర అంశాలపై నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వరుసగా ప్రథమ ,ద్వితీయ, తృతీయ బహుమతులను, మెడల్స్ , సరిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం ఎస్.కల్పన అధ్యక్షతన జరిగిన సమావేశంలో జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్ర శేఖర్ మాట్లాడుతూ బాలల నేస్తం చాచా నెహ్రూ అని అన్నారు. నేటి బాలలే రేపటి నిజమైన శక్తి రూపాలని అన్నారు. పిల్లలంటే పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కు ఎంతో ప్రేమ అని అందుకే పిల్లలంతా ఆయనను చాచా నెహ్రూ అని పిలిచే వారని అన్నారు. ఆయన జన్మ దినం సందర్భంగా ప్రతి ఏడాది నవంబర్ 14న బాలల దినోత్సవం నిర్వహించుకోవడం గర్వించ దగ్గ విషయమన్నారు. నేటి బాలలే రేపటి పౌరులనే విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తెరిగి బాగా చదువుకొని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం ఎస్. కల్పన, ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ యం కె.మురళీధర్, ఉపాధ్యాయులు ఆశ్ర ఖాద్రి, విజయలక్ష్మి, సుజాత, మదన్ మోహన్ వెంకట్రాములు,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తబస్తీ, వెంకట్రావుపేటలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి పర్యటన



అల్వాల్, నవంబర్ 14 విజన్ ఆంధ్ర: అల్వాల్ డివిజన్ పరిధిలోని కొత్త బస్తీ, వెంకట్రావుపేటలో స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి అధికారులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో సాఫీగా రోడ్డు వేయడానికి రోడ్డు ఆక్రమణలు తొలగించాలని, మ్యాన్‌హోల్స్ ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ వరుణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రామారావు, హెచ్ఎండబ్ల్యూ ఎస్ఎస్‌బీ శేఖర్, ప్రేమ్, సాజిద్, ఇమ్రాన్ పాల్గొన్నారు

# మెగా జాబ్ మేళా మెగా విజయవంతం



జగిత్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 14 ( విజన్ ఆంధ్ర ) : జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ సహకారంతో ప్రముఖ మొబైల్ ఫోన్ విడిభాగాల తయారీ కంపెనీ ఫాక్స్ కాన్ కంపెనీ లో బ్లూ ఓషన్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ కంపెనీ జగిత్యాల పద్మనాయక కళ్యాణ మండపం లో నిర్వహించిన మెగా జాబ్ మేళా లో దాదాపు 1000 మంది మహిళా నిరుద్యోగులు పాల్గొనగా దాదాపు 350 మంది ఫాక్స్ కాన్ కంపెనీ లో ఉద్యోగాలు పొందారని నిర్వాహకులు తెలిపారు. సోమవారం నియామక పత్రాలు తీసుకొని విధుల్లో చేరడానికి జగిత్యాల నుండి బస్సు లను ప్రారంభిస్తారని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన మహిళా నిరుద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉపాధి లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ఈ ఉద్యోగం కొండంత అండ అని వారు అన్నారు.కంపెనీకి సెలెక్ట్ అయిన నిరుద్యోగులతో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ చరవాణి ద్వారా మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ కాన్ ఆఫీస్ ఇంచార్జ్ వీర మహేష్ కుమార్, కో ఆర్డినేటర్ సదా శివ రెడ్డి, రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, మాజీ ఏ ఎం సి ఛైర్మెన్ గన్నె రాజిరెడ్డి, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,, నాయకులు శ్రీనివాస్, మల్లేష్, మహేంద్ర బాబు, డా.రాజీ రెడ్డి, పాల్గొన్నారు.

## జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం డీసీసీ కార్యాలయం వద్ద జోష్‌తో సంబురాలు



నిర్మల్ నవంబర్ 14 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం వద్ద నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు చిన్ను నాయకులు, కార్యకర్తలు భారీ సంబురాలు జరుపుకున్నారు. కార్యాలయం పరిసరాలు టపాసుల ధ్వనులతో, కాంగ్రెస్ పార్టీ నినాదాలతో సందడి చేశాయి. నాయకులు పరస్పరంమిఠాయి లు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పటాకులు పేల్చి మిఠాయిలు పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఈ విజయంతో ప్రజలు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంపై నమ్మకం వ్యక్తం చేశారని, నగరంలో కూడా కాంగ్రెస్ పార్టీ మరింత బలపడిందని తెలిపారు.

## భారత తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి...



నిర్మల్ నవంబర్ 14 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ (చాచా నెహ్రూ) జయంతిని పురస్కరించుకుని, నేడు డీసీసీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు చిన్ను,జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీమ్ రెడ్డి మాట్లాడుతూ దేశ నిర్మాణం, ప్రజాస్వామ్యం బలపరిచే దిశగా, శాంతి–సౌభ్రాతృత్వాలపై నెహ్రూ గారి చూపిన దారిని మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలని, ఆయన సిద్ధాంతాలు నేటికీ యువతకు ప్రేరణగా నిలుస్తున్నాయని ,నెహ్రూ సేవలను స్మరించారు.

## గిరిజన గురుకుల విద్యాలయంలో పుస్తక ప్రదర్శన

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా.మహబూబ్ నగర్, తిరుమలా హిల్స్ లోని గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో శుక్రవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు . ఈ పుస్తక ప్రదర్శనను కళాశాల ప్రిన్సిపల్ డా. వసంతి పిల్లై జ్యోతి ప్రజ్వలన చేసి పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని పుస్తకాలను ఆసక్తిగా తిలకించారు.

## ఆచూకీ కోసం



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 14(విజన్ ఆంధ్ర): వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట మండలం లోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే హాస్టల్ నుండి శుక్రవారం తెల్లవారుజామున 2:40 గంటలకు ఏడో తరగతి చదువుతున్న అన్విత్ అనే వ్యక్తి స్కూల్ నుండి బయటకు వెళ్లి తిరిగి హాస్టల్ కు రాలేదు, అన్విత్ ఆచూకీ కొరకు ఉపాధ్యాయులు ఎక్కడ వెతికిన ఆచూకీ లభించలేదు, అన్విత్ ఆచూకీ తెలిసినచో ఈ కింది నెంబర్లకు వర్ధన్నపేట ఎస్ హెచ్ ఒ 8712685215 వర్ధన్నపేట PS 8712685041 సంప్రదించగలరు అని ప్రకటన రూపంలో తెలిపారు

# మధుమేహ "దృష్టి" కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) జిల్లాలో దయాబెటిస్ రోగులందరూ "దృష్టి" రెటినోపతి స్క్రీనింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. జిల్లాలో కలెక్టర్ ప్రత్యేక చొరవతో మధుమేహ వ్యాధిగ్రస్తులకు "దృష్టి" కార్యక్రమం పేరుతో వంద రోజులపాటు నిర్వహించనున్నారు. శుక్రవారం ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా గాంధీనగర్ ఆసుపత్రిలో "దృష్టి" రెటినోపతి స్క్రీనింగ్ శిబిరాన్ని కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధికమంది ప్రస్తుతం దయాబెటిస్ బారిన బాధపడుతున్నారని అన్నారు. దయాబెటిస్ వచ్చిన వారిలో కంటిచూపు సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని, ఆ సమస్యలను జటిలం కాకుండా రెటినోపతి స్క్రీనింగ్ ద్వారా నిర్ధారణ చేసుకొని చికిత్స పొందవచ్చని తెలిపారు. ఇప్పుడు జిల్లాలోని మధుమేహంతో బాధపడుతున్న వారందరికీ ఉచితంగా రెటినోపతి స్క్రీనింగ్ చేసేందుకు శ్రీకారం చుట్టామని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ,అన్ని పీహెచ్సి ల పరిధిలో స్క్రీనింగ్ చేయడం జరుగుతుందని మధుమేహ వ్యాధిగ్రస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెటినోపతి స్క్రీనింగ్ కోసం ప్రత్యేకంగా పరికరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, కంటి వైద్య నిపుణులు శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ స్క్రీనింగ్ చేసి చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఈ స్క్రీనింగ్ చేయించుకోవాలంటే కనీసం మూడు నుంచి నాలుగు వేల రూపాయలు వసూలు చేయడం జరుగుతుందని, ఇప్పుడు ప్రభుత్వం ప్రజల కోసం ఉచితంగా ఈ అవకాశాన్ని అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా అక్కడికి స్క్రీనింగ్ కోసం శిబిరానికి వచ్చిన మధుమేహ యాదిగ్రస్తులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఒక దయాబెటిస్ పేషెంట్ కు రెటినోపతి స్క్రీనింగ్ చేయడాన్ని పరిశీలించి రిపోర్టు వచ్చిన అనంతరం అతనికి రిపోర్టును అందజేసి వివరాలను తెలియజేశారు.

ఉచిత వైద్య శిబిరానికి హాజరైన కలెక్టర్

వనపర్తి పట్టణాన్ని అత్యంత సుందరంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుల ది కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ అన్నారు. కార్మికులందరూ తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా పురపాలక కార్యాలయ సమావేశ మందిరంలో సాయి రత్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. మున్సిపాలిటీ కార్మికులందరూ తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని మధుమేహం బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఇప్పటికే మధుమేహం వ్యాధి బారిన ఎవరైనా పడి ఉంటే జిల్లాలో రెటినోపతి స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆ శిబిరానికి వెళ్లి స్క్రీనింగ్ చేయించుకుని కంటి సమస్యలు లేకుండా కాపాడుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ యాదయ్య మాట్లాడుతు మధుమేహ దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘం లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్మికుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రపంచంలోనే అత్యధికంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు కలిగిన దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉందని, ఈ వ్యాధి చాప కింద నీరు ల విస్తరిస్తుందని మధుమేహం బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డిఎంహెచ్ఓ సాయినాథ్ రెడ్డి, కంటి వైద్య నిపుణులు శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

## కిట్స్ వరంగల్ కళాశాలలో ఘనంగా ప్రారంభం



హన్మకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 14 ( విజన్ ఆంధ్ర ): 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని నవంబర్ 14 నుండి 20 వరకు కిట్స్ వరంగల్ కళాశాల గ్రంథాలయంలో వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల రిజిస్టర్, ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి మాట్లాడుతూ "పుస్తకాలే జ్ఞానానికి ఆధారం. విద్యార్థులు ప్రతిరోజూ గ్రంథాలయాన్ని వినియోగించి తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి" సమాజ అభివృద్ధికి, వ్యక్తి మానసిక వికాసానికి గ్రంథాలయాలు కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి. జ్ఞానాన్ని విస్తరించే కేంద్రాలుగా గ్రంథాలయాలు విద్యార్థులకు, పరిశోధకులకు, పాఠకులకు మార్గదర్శకాలు.అని తెలిపారు. "గ్రంథాలయ వారోత్సవాల ద్వారా పఠనాభిరుచిని పెంపొందించాలనే ఉద్దేశ్యం ఉన్నది" అన్నారు. డీన్ అకాడమిక్ డాక్టర్ కె. వేణుమాధవ్ మాట్లాడుతూ నేటి విద్యార్థుల్లో సమాచార సేకరణ సామర్థ్యాన్ని పెంపొందించడంలో గ్రంథాలయాల పాత్ర అత్యంత ముఖ్యమని తెలిపారు. పుస్తక చదువుతోపాటు డిజిటల్ వనరులను వినియోగించుకోవడం ద్వారా విద్యార్థులు సమగ్ర అభ్యాసం సాధించాలన్నారు. కళాశాల లైబ్రేరియన్ డా. కోమల్ల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ , నవంబర్ 14 నుండి 20 వరకు జరగబోయే జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా కళాశాల గ్రంథాలయంలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఇందులో పుస్తక ప్రదర్శనలు, పఠన పోటీలు, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో పఠనాభిరుచిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు . నేటి డిజిటల్ యుగంలో పుస్తకాల విలువలను గుర్తు చేస్తూ గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలియజేయడమే జాతీయ గ్రంథాలయ వారోత్సవాల యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అనంతరం లైబ్రరీ సమాచార బ్రోచర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ లు డాక్టర్ ఎం. వీరారెడ్డి, డాక్టర్ వి.రాజగోపాల్, డాక్టర్ ఎం శ్రీలత, డాక్టర్ సి వెంకటేష్, డాక్టర్ యు. శ్రీనివాస్ బాలరాజు మరియు లైబ్రరీ కమిటీ సభ్యులు గ్రంథాలయ సిబ్బంది డాక్టర్ ఎం. నిరంజన్, డాక్టర్ ఎం. అరుణ్ కుమార్, టి. రాజు, సిహెచ్. ప్రకాష్ మరియు విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు కళాశాల ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ డి. ప్రభాకరా చారి పాల్గొన్నారు.


# డిపాజిట్ పోలేదనే కేటీఆర్ ఆనందం !



హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ): ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలిచినా సరే కేటీఆర్ ఉత్సాహంగా ఉన్నారు. ఫలితం అధికారికంగా ప్రకటించకముందే తెలంగాణ భవన్ లో ప్రెస్మీట్ పెట్టారు. తనలో నిరాశ ఎక్కడా కనిపించలేదు. అలా కనిపించకుండా ఆయన చూసుకున్నారని కూడా అనుకోలేరు. ఎందుకంటే ఆయన నిజంగానే సంతోషంగా ఉన్నారు. అందరికీ థ్యాంక్స్ చెప్పారు. కేటీఆర్ ఆనందం ఎందుకో ఆయన మాటల్లోనే స్పష్టం అయింది. కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం తామేనని నిరూపించుకున్నామని.. ఓడిపోయినా 38 శాతం ఓట్లు వచ్చాయన్నారు. బీజేపీ డిపాజిట్ కోల్పోయిందని గుర్తు చేశారు. అంటే తమ పార్టీ కరిగిపోతుందని.. కనుమరుగు అయిపోతుందని ఇక ప్రచారం జరగదని.. తామే ప్రత్యామ్నాయంగా ఉంటాయమన్న భరోసాకి ఆయన వచ్చారు. బీజేపీ ఎదగదనితమ స్థానాన్ని ఆక్రమించదని ఆయనకు ధైర్యం వచ్చింది. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇతర చోట్లా ఉనికి కోల్పోతుంది కాబట్టి వచ్చే ఎన్నికల నాటికి తామే గెలుస్తామన్న నమ్మకాన్ని పెంచుకున్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉపఎన్నికలు జరిగితే ఒక్క చోట కూడా కాంగ్రెస్ గెలవలేదు సరి కదా.. డిపాజిట్లు కూడా తెచ్చుకోలేదు. కేటీఆర్ ఇదే గుర్తు చేసినారు.

# ఆరోగ్యకరమైన అలవాట్ల ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చు

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 14,(విజన్ ఆంధ్ర): ఆరోగ్యకరమైన అలవాట్ల ద్వారా మధుమేహం, రక్తపోటు లను నియంత్రించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. ప్రపంచ మధుమేహ దినం సందర్భంగా శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కలెక్టరేట్ అధికారులు, సిబ్బందికి నిర్వహించిన మధుమేహం, రక్తపోటు పరీక్షల కార్యక్రమానికి జిల్లా వైద్య–ఆరోగ్యశాఖ అధికారి డా? అనిత, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, వైద్యాధికారులతో కలిసి హాజరై మొదటగా పరీక్షలు చేసుకొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ "ఆరోగ్యసిరికి సరైన జీవనశైలి" అనే నినాదంతో ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలు, స్వచ్ఛంద సంస్థలు, రాష్ట్ర–కేంద్ర ప్రభుత్వాలు వైద్య–ఆరోగ్యశాఖ తరపున మధుమేహ నివారణ చికిత్సల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలు చేయడం, చికిత్స అందించడం, దయాబెటిస్ వెల్ బీయింగ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మధుమేహ వ్యాధి శరీర భాగాలను దెబ్బతీస్తుందని, దేశంలో దయాబెటిస్ ఆందోళనకర స్థాయిలో విస్తరిస్తుందని, మధుమేహం అంటే రక్తంలో గ్లూకోజ్ శాతం సాధారణం కంటే అధికంగా ఉండటం, మధుమేహాన్ని నిర్లక్ష్యం చేస్తే కీలకమైన అవయవాలు దెబ్బతింటాయని, చికిత్సతో పాటు నివారించడం ముఖ్యమని తెలిపారు. శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గడం, ఉత్పత్తి అయిన ఇన్సులిన్ నిరుపయోగంగా మారడం వలన మధుమేహ వ్యాధి వ్యాపిస్తుందని తెలిపారు. వయోజనులలో ఎక్కువగా కనిపిస్తుందని, అనారోగ్యకర ఆహార అలవాట్లు, ఆధునిక జీవనశైలి, అధిక స్థాయిలో కొవ్వు, ఆమ్లాలు, పిండి పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం, మద్యపానం తీసుకోవడం వలన కాలేయం, ప్లీహం ప్రభావితమై పనితీరు మందగిస్తుందని, తద్వారా మధుమేహం పెరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 24 వేల 430 మందిలో మధుమేహాన్ని గుర్తించి చికిత్స అందించడం జరుగుతుందని, జిల్లాలో 30 సం?లు పైబడిన వారందరికీ అసంక్రమణ వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కార్యక్రమాల ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చని, లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్ష చేసుకొని మందులు వాడటం వలన నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో 92 మంది అధికారులు, సిబ్బంది మధుమేహం, రక్తపోటు పరీక్షలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా? అప్పాల ప్రసాద్, ప్రోగ్రాం ఇన్చార్జ్ లింగారెడ్డి, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేమన శతకం పుస్తకాలు పంపిణి



కల్లూరు,నవంబర్14(విజన్ ఆంధ్ర): స్థానిక ప్రాథమిక పాఠశాల నందు వేమన శతక,లేఖన పోటీల కొరకు ఆషా స్వచంద సేవా సంస్థ ప్రచురించిన వేమన శతకము పుస్తకాన్నీ మండలంలోని ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి పి. నివేదిత అందజేశారు. ఈ సందర్భంగా యం.ఈ.వో మాట్లాడుతూ విద్యార్థులలో విలువలు, పఠన, లేఖన సామర్థ్యాలతో పాటు మాతృభాషపై పట్టు సాధించడానికి ఈ వేమన శతకం ఎంతగానో ఉపయోగ పడుతుంది అని తెలిపారు,త్వరలో మండల స్థాయిలో విద్యార్థులకు వేమన శతకం పద్య పోటీలు నిర్వహిస్తామని కాబట్టి పిల్లలకు పద్యాలు నేర్పించాలని కోరారు. అనంతరం ప్రధానోపాధ్యాయులకు సుమారు 400 ల వేమన శతక పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో వేమన శతక పఠన కార్యక్రమ నిర్వహణా బాధ్యులు తుంబూరు సత్య నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు బి.బాలాజీ నాయక్, దంతాల సుధాకర్, జి సుధీర్ కుమార్, లక్ష్మీ, వి.నాగమణి, సి.హెచ్ అనిత, నవీన్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ కాలనీ లో ఘనంగా బాలల దినోత్సవం



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 14(విజన్ ఆంధ్ర) జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీ లోని అంగన్ వాడి కేంద్రం–3లో శుక్రవారం జవహర్ లాల్ హ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ వసీమా సుల్తానా తదితరులు కేక్ కట్ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కౌన్సిలర్ సీజే బెనహర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన విద్యతోపాటు వివిధ ఆటలను ఆడిపించడం జరుగుతుందన్నారు. దేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ జయంతి సందర్భంగా ప్రతి ఏడాది నవంబర్ 14వ తేదీన బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ వసీమా సుల్తానా, అంగన్ వాడి టీచర్లు కళారంజని,, సువర్ణ, లలిత, ప్రమీల, చంద్రకళ, వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాలల రణభేరి మహాసభ ను విజయవంతం చేద్దాం

## షాద్ నగర్ డివిజన్ అధ్యక్షులు సుంకం నరసింహ

### మాలలు పోరాటానికి సిద్ధం కావాలి: ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు శేఖర్



రంగారెడ్డి బ్యూరో, నవంబర్14(విజన్ ఆంధ్ర): షాద్ నగర్ నియోకవర్గం, ఫరూక్ నగర్ మండలంలోని అన్నారం, కిషన్ నగర్ గ్రామాలలో మాలల రణభేరి మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు షాద్ నగర్ డివిజన్ అధ్యక్షులు సుంకం నరసింహ, ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు శేఖర్ పాల్గొని మాట్లాడుతూ నవంబర్ 23వ తేదీన సరూర్నగర్ లోని జరగబోయే మాలల రణభేరి మహాసభను చేయాలని పిలుపునిచ్చారు. మాలలు హక్కులకై ఉద్యమించాలని కోరారు. మాల ప్రజలు తమ ఉనికి చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ మాల మహానాడు డివిజన్ కార్యదర్శి , బర్ల శ్రీనివాస్, శివ శంకర్, లింగం, రవి, అనిల్, రామచంద్రయ్య, చెన్నయ్య, మానెమ్మ, పద్మమ్మ, పార్వతమ్మ, చిన్నమ్మ, అండాలు, అంజమ్మ, సబిత, కిష్టమ్మ, అంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రోప్‌వే గ్లాస్ బ్రిడ్జ్ స్కై వాక్ ప్రాజెక్ట్ ప్రెజెంటేషన్ల సమావేశంలో పాల్గొన్న కూడా వైస్ చైర్మన్ అథారిటీ వైస్ చైర్మన్ చాహాత్ బాజ్ పాయ్



వరంగల్ జిల్లా ప్రతినిధి.నవంబర్14(విజన్ ఆంధ్ర): భద్రకాళి దేవాలయం నుండి భద్రకాళి బండ్ వరకు ప్రతిపాదిత రోప్‌వే మరియు గ్లాస్ బ్రిడ్జ్ స్కై వాక్ ప్రాజెక్ట్ అమలు కోసం పలు సంస్థల ప్రతినిధులు తమ ప్రెజెంటేషన్లు సమర్పించారు. ఈ ప్రెజెంటేషన్లను కుడా కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ చాహాత్ బాజ్ పాయ్, సమీక్షించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ, రోప్‌వే మరియు గ్లాస్ బ్రిడ్జ్ స్కై వాక్ ప్రాజెక్టులు అమలుతో పర్యాటక అభివృద్ధికి కొత్త ఊపునిస్తాయని, నగర సౌందర్యాన్ని మరింత పెంచుతాయని తెలిపారు. రోప్‌వే నిర్మాణానికి సంబంధించి సాంకేతిక, ఆర్థిక అంశాలను సమగ్రంగా పరిశీలించిన తరువాత తుది నిర్ణయం తీసుకునే ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కుడా పిఓ అజిత్ రెడ్డి,తెలంగాణ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కుష్మాన్, ఐ డెక్, ఫైన్ సంస్థ ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం కోసం భర్త వేధింపులు తాళలేక మహిళ మృతి

కల్లూరు,నవంబర్14(విజన్ ఆంధ్ర): మండల పరిధిలో పెద్ద కోరుకొండి గ్రామానికి చెందిన బండి నాగమణి భర్త బండి శ్రీనివాసరావు అదనపు కట్నం వేధింపులకు గురి చేయడంతో 13వ తారీకు గురువారం సాయంత్రం సుమారుగా 6గంటలకు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిందగా మృతురాలి తల్లి ఫిర్యాదు చేయగా మృతిరాలి భర్త బండి శ్రీనివాసరావు,అత్త బండి తిరుపమ్మపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై డి హరిత తెలిపారు.

# నేటి తరంలో దేశభక్తిని పెంపొందించేందుకు యూనిటీ మార్చ్

## ఉక్కుమనిషి ఆశయాలను నెరవేర్చడమే ప్రధాన లక్ష్యం. నాగర్ కర్నూల్ లో యూనిటీ మార్చ్ మేరా యువ భారత్ కోఆర్డినేటర్ కోట నాయక్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) నవంబర్ 14 : భారతదేశంలోని 500 కు పైగా ఉన్న సంస్థానాలను భారత్లో విలీనం చేసి భారత ఐక్యతను చాటిచెప్పిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా యూనిటీ మార్చ్ కార్యక్రమాన్ని చేపట్టిందని, అందులో భాగంగానే శనివారం నాగర్కర్నూల్ పట్టణంలో యూనిటీ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మేరా యువ భారత్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కోట నాయక్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కన్వీనర్ నాగేంద్రం గౌడ్, కోకన్వీనర్లు విజేందర్ రెడ్డి నరసింహ తదితరులతో కలిసి కోట నాయక్ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశానికి తొలి హెూంమంత్రిగా ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశ భూభాగాలను ఏకం చేశారని, మనమంతా వారి కలలను ఏకం చేయాలని ఆయన దేశాన్ని భౌగోళికంగా ఏకం చేస్తే మనం హృదయాలను మనసులను ఏకం చేయాలని ఏకైక లక్ష్యంతో భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలలో యూనిటీ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రధాన సంకల్పమైన భారతదేశం ఒకటే విడదీయరానిదని ఎప్పటికీ విడదీయరానిదనే అంచెంచల నమ్మకంతో ఉన్న ఉక్కుమనిషి లక్ష్యసాధన కోసం నేటి యువత ముందుకు సాగాలని ఏకైక లక్ష్యంతో ఆయన 150 వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన ఆశయాన్ని నేటి తరానికి తెలియజేసేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ అక్టోబర్ 6న కేంద్ర యువజన క్రీడా వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని దేశంలోని అన్ని జిల్లాలలో మేరా యువభారత్ కేంద్రాల ద్వారా నిర్వహిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే ఈనెల 15న శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణంలో ఉదయం 9 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో యువత పరుగు ప్రారంభమై కొల్లాపూర్ చౌరస్తా వరకు కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ తో పాటు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రారంభమైన యూనిటీ మార్చ్ కార్యక్రమం ద్వారా జిల్లా స్థాయిలో ప్రతి ప్రాంతం నుండి ఐదుగురు చొప్పున రోడ్డు మార్గంలో నవంబర్ 25 నాటికి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మించిన కరమ్ సద్ కు చేరుకొని అక్కడి నుండి నాలుగు బృందాలుగా ఏర్పడి ఢిల్లీ జైపూర్ నాగపూర్ ముంబై గుండా వెళ్తాయని తెలిపారు. ఈ నాలుగు ప్రాంతాల నుండి బయలుదేరిన బృందాలు సర్దార్ పటేల్ జన్మస్థలమైన కరమ్సద్ కు రాజ్యాంగ దినోత్సవం అయిన నవంబర్ 26న చేరుకొని అక్కడి నుండి ఐక్యత విగ్రహం వరకు 152 కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా యువత పరుగులో పాల్గొన్న యువకులు ఆత్మనిర్భర్ భారత్ అనే ప్రతిజ్ఞను చేస్తారని తెలిపారు. నాటి తరం కలను ఆత్మ నిర్భర్ మరియు విక్షిత్ భారత్ గా మార్చడం మన ధర్మం మన బాధ్యత అనే నినాదంతో కొనసాగుతుందని తెలిపారు. శుక్రవారం నాగర్కర్నూల్ పట్టణంలో నిర్వహించే యూనిటీ మార్చిలో జిల్లాలోని యువకులు, విద్యార్థులు మేధావులు పెద్ద సంఖ్యలో రాజకీయాలకు, సంఘాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# క్రిస్మస్ వేడుకలకు భాగ్యనగరం సిద్ధం : ఘనంగా కేక్ మిక్సింగ్ కార్యక్రమం



హైదరాబాద్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : క్రిస్మస్ వేడుకలకు భాగ్యనగరం సిద్ధమవుతోంది. శనివారం లక్డీకపుల్లోని అశోక హెూటల్లో కేక్ మిక్సింగ్ ఫెస్ట్ తో క్రిస్మస్ సంబరాలు ప్రారంభించారు. హెూటల్ సిబ్బందితో కలిసి హెూటల్ ఎండి డాక్టర్ తేజస్విని రెడ్డి కేక్ మిక్సింగ్ చేశారు. ఈ కేక్ మిక్సింగ్ను డిసెంబర్ రెండో వారం వరకు నానబెట్టి సోక్ చేసి చివరగా కేక్ తయారీని ప్రారంభిస్తామని హెూటల్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జావేద్ తెలిపారు. నెలరోజులపాటు కేకులు తయారు చేసి క్రిస్మస్, న్యూ ఇయర్ సంబరాలు జరుపుతామని పేర్కొన్నారు. కేక్ మిక్సింగ్ చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని హెూటల్ సిబ్బంది, యాజమాన్యం బంధాన్ని మరింత దృఢంగా చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. గత కొన్ని ఏళ్లుగా ఈ కేక్ మిక్సింగ్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లలో సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబరు 1800 425 3424 ఫోన్ నంబర్ 9154252936



వరంగల్ జిల్లా ప్రతినిధి.నవంబర్14(విజన్ ఆంధ్ర) : వరి ధాన్యం కొనుగోల లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లుకు చేరేవరకు పర్యవేక్షణపై ఫిర్యాదుల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ఉదయం 7 నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదుల స్వీకరణకు అధికారులకు విధులు కేటాయించినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు, లారీలు, గోనె సంచులు, కొనుగోళ్ల ప్రక్రియ మానిటరింగ్, తదితర సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ లిటోల్ ఫ్రీ నెంబరు 1800 425 3424 ఫోన్ నంబర్ 9154252936లి ను సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్ సేవలను జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు

# ఆధార్ సేవల్లో వేగం, ఖచ్చితత్వం పెంచాలి – జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో ఆధార్ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జడ్పీ సమావేశ మందిరంలో ఆధార్ ఆపరేటర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఇటీవల నిర్వహించిన ఆధార్–మీసేవ ప్రత్యేక సమీకృత శిబిరాల్లో దరఖాస్తు చేసిన విద్యార్థులకు మంజూరైన ఆధార్ కార్డులు, ఆదాయ, నివాసతో పాటు పలు ధ్రువీకరణ పత్రాలను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే ఆధార్ కేంద్ర నిర్వాహకులకు ల్యాప్టాప్లను కూడా అందజేశారు. బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సేవల్లో ఆధార్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. జిల్లాలో ఆధార్ నమోదు, అప్డేట్ ప్రక్రియల్లో కొన్ని సాంకేతిక సమస్యలు వస్తున్న నేపథ్యంలో వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. మీసేవ, ఆధార్ ఆపరేటర్లు పరస్పర సమన్వయంతో పని చేస్తే మాత్రమే ప్రతి దరఖాస్తు ఖచ్చితత్వంతో, నిర్ణీత గడువులో పూర్తి చేయగలమని స్పష్టం చేశారు. దరఖాస్తులు పెండింగ్లో ఉండకూడదని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా సేవల నాణ్యతను పెంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, ఈ. డి.యం రవి, సెక్టోరల్ అధికారి రఘురమణ, ఆధార్, మీసేవ కేంద్రాల నిర్వాహకులు, మండల తహశీల్దార్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భార్యను చంపిన కేసులో భర్తకు జీవితకారాగార శిక్ష



మల్కాజిగిరి, నవంబర్ 14 విజన్ ఆంధ్ర: భార్యను చంపిన కేసులో భర్తకు న్యాయస్థానం జీవిత కారాగార శిక్ష విధించింది. ఈ కేసు పూర్వపరాలిలా ఉన్నా యి. పాస్తం ఎల్లేష్, పాస్తం మంగకు గత 19 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు సంతానం. ఇద్దరి కూతుర్లు పెళ్లి చేసుకొని అత్తగారింటికి వెళ్లిపోయారు. కుమారుడు సంపత్ సెంట్రింగ్ పని చేస్తుంటాడు. నేరస్తుడు అయిన ఎల్లయ్య మద్యానికి బానిసై తరచూ భార్యతో గొడవపడి ఆమెను హింసించేవాడు. పెద్దల సమక్షంలో ఎన్ని సార్లు నచ్చ చెప్పినప్పటికీ అతనిలో మార్పు రాలేదు. దీంతో విసిగిపోయిన భార్య మంగ, 2023 సంవత్సరంలో భర్తపై గృహింస కేసు పెట్టింది. అయినప్పటికీ అతనిలో మార్పు రాకపోవడంతో ఆమె తన భర్తకు దూరంగా వినాయక్ నగర్ లో నివాసం ఉంటుంది. కాగా, భర్త ఎల్లయ్య జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీనగర్ లో ఉండేవాడు. భార్యపై కక్ష పెంచుకున్న ఎల్లయ్య డిసెంబర్ 26, 2023 లో అర్ధరాత్రి సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో లోనికి ప్రవేశించి భార్య మంగని గొంతు పిసికి చంపి పారి పోయాడు. కొడుకు సంపత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ లో మర్డర్ కేస్ నమోదు చేసి, విచారణ నిమిత్తం నిందితుడుని రిమాండ్ కు పంపారు. దర్యాప్తు ముగిసిన తర్వాత న్యాయస్థానంలో చార్జ్ సీట్ ఫైల్ చేశారు. ఫోర్త్ అడిషనల్ జడ్జ్ , మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ న్యాయస్థానం వారు కేసును విచారణ జరిపి, నేరం రుజు వు కావడంతో నిందితుడుకి జీవిత ఖైదు విధించారు. గవర్నమెంట్ తరపున ఈ కేసు ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోమలత వాదించారు. కేసు కన్విక్షన్ రావడం కోసం కృషిచేసిన కోర్ట్ కానిస్టేబుల్ అన్వర్, సమన్ కానిస్టేబుల్ శ్రీనివాస్, రైటర్ అనిల్ ని అభినందించారు.

# ఎస్పీ పరదేశి నాయుడు కి ఘనంగా నివాళులు

## జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్




నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) నవంబర్ 14: సోమశిల దుర్ఘటన జరిగి నేటితో 32 సంవత్సరాలుపూర్తి నక్సల్స్ పెట్టిన మందుపాతర పేలి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎస్పీ పరదేశి నాయుడుతో సహా8మందిమృతి వారు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్. పరదేశి నాయుడు 1987 బ్యాచ్ ఐపీఎస్ ఆఫీసర్ గా సెలెక్ట్ అయి 09.11.1993 నా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎస్పీగా రావడం జరిగింది అట్టి సమయంలో పీపుల్స్ వార్ గ్రూపు ( PWG)ప్రాబల్యం ఎక్కువగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఉంది, పరదేశి నాయుడుPWG చేస్తున్న అరాచకాలను అరికట్టడానికి అనేక చర్యలు తీసుకోవడం జరిగింది, అట్టి విషయాన్ని గమనించిన పీపుల్స్ వార్ గ్రూప్ వారు జిల్లా ఎస్పీ గారిపై ఎలాగైనాకక్ష తీర్చుకోవాలనిప్రయత్నించారు. ఆ సమయంలో సోమశిలలోని ఫారెస్ట్ అతిథి గృహాన్ని మావోయిస్టులు పేల్చి వేశారన్న సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ గారు తన సిబ్బందితో కలిసి 14.11.1993 న సోమశిల వెళ్లారు, ఎస్పీ గారు వచ్చారు అన్న సమాచారం అందుకున్న మావోయిస్టులు ఆయన తిరుగు ప్రయాణం లో ప్రయాణిస్తున్న బస్సు శుద్ధగట్టు మలుపు వద్దకు రాగానే ముందే అమర్చుకున్న మందు పాత్ర పేల్చారు,ఈ దుర్ఘటనలో ఎస్పీ గారితో పాటు మిగిలిన సిబ్బంది అక్కడికక్కడే వీరమరణం పొందారు.ఈ దుర్ఘటన రాష్ట్ర పోలీస్ చరిత్రలో ఒక విషాద ఘట్టంగా మిగిలింది ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో చనిపోయిన పోలీసుల వివరాలు.పరదేశి నాయుడు (IPS) కిషోర్ కుమార్(ఎస్సై ) శివప్రసాద్ (ఎస్సై )రంగారెడ్డి( హెడ్ కానిస్టేబుల్ )ఎ(న్రసద్నిస్బుల్) సుభాన్ ( కానిస్టేబుల్) జహాబ్ఇక్బాల్కానిస్టేబుల్) జయ రాములు( కానిస్టేబుల్) షైక్ హైదర్ (కానిస్టేబుల్) జిల్లాలో ఏర్పాటు చేసిన స్మారక కార్యక్రమంలో ఎస్పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ పరదేశి నాయుడు త్యాగాలను స్మరించుకుంటూ నేటితరం పోలీసులు ఆయన ఆశయాలు, ఆదేశాలు తప్పకుండా పాటించాలని ఆత్మస్థైర్యం కోల్పోకుండా పోలీసులు ధైర్య సాహసాలు ప్రదర్శించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్లు ఉపేందర్ రావు, కనకయ్య, శంకర్ సిసి బాలరాజు ఆర్ఎస్ఐ గౌస్ పాషాతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# జోష్ గా.. ఉషారుగా అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో బాలల దినోత్సవ సంబరాలు



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): బాలల దినోత్సవ వేడుకలకు మన భారతదేశంలో ప్రత్యేకత ఉన్నదని, యావత్ భారతదేశం చాలా గొప్పగా నిర్వహిస్తుందని మరియు భారతదేశ తొలి ప్రధాన మంత్రి జవహర్లాల్ నెహ్రూ సేవలు చాలా విశిష్టమైనమని మరియు భారతదేశ కీర్తిని మన దేశాలకు వ్యాపింప చేశారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో బాలల దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పండిట్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించి వారు చేసిన సేవలను కొనియాడుతూ ప్రతి ఒక్కరు నెహ్రూ మార్గదర్శకాలను పాటిస్తూ వారు ఏర్పరచుకున్నటువంటి లక్ష్యాలను సాధించాలని చెప్పారు. ప్రత్యేక సంబరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు....పండిట్ నెహ్రూ దేశ తొలి ప్రధానమంత్రిగా విశిష్టమైన సేవను అందించడమే కాకుండా సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే దిశలో ప్రత్యేకమైన ప్రణాళికలను రూపొందించి ప్రజల దృష్టిని ఆకర్షించిన మహనీయులు నెహ్రూ ని గుర్తు చేశారు.విద్యార్థులు వినోదాత్మక కార్యక్రమాలలో పట్టు సాధించాలని మరియు వినోదాత్మకంగా చదువు పట్ల శ్రద్ధ పెంపొందించుకోవాలని వారు సూచించారు. విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికితీయటంలో అల్ఫోర్స్ అగ్రగామిగా ఉంటుందని, ఆ పరంపరను కొనసాగిస్తున్నదని హర్షం వ్యక్తం చేస్తూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా బాలల దినోత్సవ వేడుకలను చాలా గొప్పగా నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు. పిల్లల మాట – బంగారు బాట, పిల్లలు దేవుళ్ళు – చల్లని వారు నృత్యాలు ఆకర్షింపచేశాయి.వేడుకలను పరిష్కరించుకొని పలువురు విద్యార్థులు పండిట్ నెహ్రూ వేషధారణలో విచ్చేసి తోటి విద్యార్థులకు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలమూరులో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

## ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 14(విజన్ ఆంధ్ర) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఘన విజయం సాధించిన నేపథ్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కార్యకర్తలు నాయకులు భారీగా ర్యాలీ నిర్వహించి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల్లో ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉన్నట్లు స్పష్టంగా వెల్లడించాయని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేల భారీ మెజారిటీతో ఘన విజయాన్ని సాధించడంతో పార్టీ కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయం నుండి న్యూటన్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని విజయోత్సవాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, "జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విజయం కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి ప్రతీక ఈ విజయంతో ప్రభుత్వం పై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ను ప్రజలకు అవసరమైన సౌకర్యాలతో, మెరుగైన అవకాశాలతో కూడిన మహానగరంగా తీర్చిదిద్దే కార్యక్రమాలకు ముఖ్యమంత్రి పథక రచన చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రపంచ దిగ్గజ కంపెనీలు అన్ని కూడా హైదరాబాద్ కు వస్తున్నాయి, తద్వారా లక్షలాది మందికి ఉద్యోగావకాశాలు, ఉపాధి అవకాశాలు వస్తాయని ఆయన స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తాం అని ఆయన చెప్పారు. సోషల్ మీడియా బలుపు తో, పేయిడ్ చానల్స్తో కాంగ్రెస్పై విషం కక్కినా , ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా ప్రజలు మోసపోరని మరోసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు నిరూపించారని ఆయన చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన పార్టీకి ఇప్పుడు ప్రజల్లో నమ్మకం లేదని జూబ్లీహిల్స్ తీర్పు స్పష్టంగా చెబుతోంది" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. "ఈ ఉప ఎన్నికలు పూర్తిగా పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయని, ప్రభుత్వం ఎన్నికల సంఘానికి పూర్తి స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఇకపై ఏ ఎన్నిక జరిగినా కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ప్రజల తీర్పు చూపిస్తోంది" అని ఆయన స్పష్టం చేశారు.దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, "బిఆర్ఎస్ ఎంత కుట్రలు చేసినా, ఎంత ప్రచారం చేసినా ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే అని, జూబ్లీహిల్స్ ఫలితం ఈ వాస్తవాన్ని మరోసారి రుజువు చేసింది" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్,వినోద్ కుమార్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, , డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, నాయకులు సాయిబాబా, ఐఎన్టీయుసి రాములు యాదవ్, ప్రవీణ్ కుమార్, టంకర కృష్ణయ్య యాదవ్, అవేజ్, సంజీవరెడ్డి, ఫయాజ్, అజ్మత్ అలి, అర్షద్, కిషన్ నాయక్, పీర్ మహ్మద్ సాదిక్, లీడర్ రఘు, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి ఆధ్యాత్మికతను కాపాడుకుందాం

- పిలుపు నిచ్చిన హిందూ జనశక్తి అధ్యక్షులు లలిత్ కుమార్
- గిరి ప్రదక్షిణకు భారీగా తరలివచ్చిన భక్తులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 14 విజన్ ఆంధ్ర : అనంతగిరి ఆధ్యాత్మికతను, ప్రకృతి వనరులను కాపాడుకుందామని హిందూ జనశక్తి అధ్యక్షులు లలిత్ కూమార్ పిలుపు నిచ్చారు. ప్రతీ సంవత్సరం హిందూ జనశక్తి ఆద్వర్యంలో నిర్వహించే గిరి ప్రదక్షిణకు అతిథిగా మాణిక్ ప్రభు సంస్థాన్ పీఠాదిపతి బాల మార్తాండ మహారాజ్, శ్రీ జ్ఞానపీఠం మహర్షి సాధూ మహారాజ్ శ్రీ రఘోత్తమా మహారాజ్ పాల్గొన్నారు . ఈ పాదయాత్ర 25 కిలోమీటర్ల పాటు కొనసాగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన హిందూ జనశక్తి అధ్యక్షులు లలిత్ కూమార్ మాట్లాడుతూ, గత ఆరు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న గిరి ప్రదక్షిణను అనంత పద్మనాభ స్వామి ఆలయం అధికారికంగా నిర్వహించక పోవడం బాధాకరమన్నారు. అనంతగిరి కొండలను కాపాడుకోవడం కోసమే ఈ గిరి ప్రదక్షిణను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం మొదలు పెట్టిన గిరి ప్రదక్షిణ రూపకర్తలకు అభినందనలు తెలిపారు. గిరి ప్రదక్షిణం ద్వారా హిందువులలో చైతన్యం తీసుకురావడం ముఖ్య ఉద్దేశమని భక్తితో పాటు ధర్మం పై అవగాహన అవసరమని హిందువులు సంఘటితమై అవసరమైతే ప్రతిదాడులకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. లవ్ జీహాద్ మత మార్పిడి లాంటి ప్రమాదాలను ఎదుర్కోవాలి అంటే కేవలం భక్తి ,భజనలతో పాటు ఎదిరించే తత్వం కూడా హిందువులలో పెరగాలి.ధర్మం కోసం పోరాటం , త్యాగం అవసరమన్నారు. ఈ సందర్భంగా పరిగి బీజేపీ నాయకులు బూనెటి మారుతీ కిరణ్ మాట్లాడుతూ హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటే ప్రతి దాడులు అవసరమని అన్నారు. హిందూ దర్మ పోరాటం కోసం తన వంతు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. హిందువులు వ్యాపార అభివృద్ధి, నాయకత్వ ఎదుగుదలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గిరి ప్రదక్షిణ రూపకర్తలు, హిందూ జనశక్తి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద్ రెడ్డి , తాపస్ జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి, టీయూ డబ్ల్యూజే వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు హిందూ జనశక్తి జిల్లా అధ్యక్షులు సార జగన్ శ్రీధర్ రెడ్డి, పాండుగౌడ్,శ్రీదేవి, వివిధ హిందూ సంఘాల నాయకులు , పలువురు వ్యాపారులు పాల్గోన్నారు.

## మన సంస్కృతి, సంప్రదాయాలు మర్చిపోవద్దు - మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ వైస్ ఛైర్ పర్సన్ డాక్టర్ సీ.హెచ్.ప్రీతి రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : మన సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మాన్ని మర్చిపోవద్దని మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ వైస్ ఛైర్ పర్సన్ డాక్టర్ సీహెచ్ ప్రీతి రెడ్డి అన్నారు. హైబిజ్ వన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్తీక మహోత్సవం కార్యక్రమం నగరంలోని ధరమ్ కరణ్ రోడ్ లోని ఎం.సి. హెచ్ గ్రౌండ్ లో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు హోమాలు, వ్రతాలు, అభిషేకాలు, పారాయణాలు ఇలాంటి సకల కార్యక్రమాలను ఒకేచోట జరగనున్నాయి. మొదటి రోజు శ్రీ గణపతి హోమంతో మొదలై ఆపై వేదాద్రి అర్చకుల ఆధ్వర్యంలో, వేద మంత్రాల ఉచ్చరణలతో శ్రీ మహా చండీ హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డా.సీహెచ్ ప్రీతి రెడ్డి హాజరై మహాచండి హోమంలో పాల్గొన్నారు. మొదటిరోజు పూజలకు వందలాది భక్తులు హాజరై భగవంతుని కృపకు పాత్రులయ్యారు.

# జిల్లా ప్రజలకు త్వరలో అధునాతన విమానయాన సేవలు

## కడప ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి

కడప,నవంబర్14 (విజన్ ఆంధ్ర): కడప జిల్లా ప్రజలకు త్వరలో అధునాతన విమానయాన సర్వీసులు చేరువ కానున్నాయని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటీ మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి తోపాటు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్, కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ సుజిత్ కుమార్ పొదార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కడప ఎయిర్ పోర్ట్ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్టు నూతన టర్మినల్ బిల్డింగ్ కు నూతన రహదారుల ఏర్పాటు, అధునాతన స్నాక్ బార్ & ఫుడ్ ఫెసిలిటీ, ఎయిర్ పోర్ట్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు, మెరుగైన కార్గో సర్వీసులు, వాణిజ్య పరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (ఎఫ్.టీ.ఓ.) ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెన్స్, రిపేర్ & ఓవరాల్ (ఎం.ఆర్.ఓ.) తదితర అంశాలపై ఎయిరోడ్రమ్ చైర్మన్, కమిటీ సభ్యులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కడప విమానాశ్రయ అభివృద్ధిలో భాగంగా గతంలో చేసిన ప్రతిపాదనల ఆమోదం మేరకు ఎయిర్ పోర్ట్ విస్తరణకు 75 ఎకరాల భూసేకరణ, నైట్ ల్యాండింగ్ కోసం సదుపాయాలు,న్యూ టెర్మినల్ బిల్డింగ్ ప్రజలకు అందు బాటులోకి రానున్నాయని ఈ విషయం జిల్లా ప్రజలకు శుభపరిణామం అన్నారు. అంతే కాకుండా ప్రయాణీకుల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించేలా. ఎయిర్ పోర్టులో ఒక ప్యాసింజర్స్ సలహాల బాక్సును ఏర్పాటు చేయాలని సూచించారు. ఎయిర్ పోర్టు ఎంట్రన్స్ వద్ద బస్ స్టాప్ ను



ఏర్పాటు చేయాలని కమిటీ దృష్టికి తెచ్చారు. అంతేకాకుండా ఎయిర్ పోర్టు ప్రధాన ద్వారం నుండి టెర్మినల్ భవనం వరకు ప్రయాణీకులను చేర్చేందుకు ఎంపీ నిధుల ద్వారా ఆరు సీట్ల బ్యాటరీ కార్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.ప్రస్తుతం హైదరాబాద్ వెళ్ళలాంటే ఎప్పుడూ టికెట్స్ ఫుల్ అవుతున్న సందర్భాలు ఉన్నాయని.ఆ పరిస్థితిని అధిగమించేందుకు అదనంగా ఇంకో విమాన సర్వీసును కూడా అందించేందుకు ఇండిగో ఎయిర్ లైన్స్, కేంద్ర ప్రభుత్వాన్ని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా వారిని కూడా కోరుతామన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పౌర విమానయాన సేవారంగంలో ప్రయాణీకుల అనుభవాలు, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని భారతీయ విమానాశ్రయాలను ఉన్నత ప్రమాణాలతో అంతర్జాతీయ స్థాయికి దీటుగా అభివృద్ధి చేస్తోందన్నారు. ఆధునిక జీవనశైలికి అనుగుణంగా విమానాశ్రయాల్లో ప్రయాణీకులకు సౌకర్యాలను మెరుగు పరుస్తోందన్నారు. ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ అభివృద్ధి పనుల్లో భాగంగా. ఎయిర్ పోర్ట్ అథారిటీ, ఆర్ & బి, నేషనల్ హైవే, పోలీస్ శాఖలు జాయింట్ కమిటీగా ఏర్పాటై అందుకు సంబంధించిన రోడ్లు, రవాణా వ్యవస్థ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తుందన్నారు. మౌలిక సదుపాయాల్లో భాగంగా ప్రధానంగా మెరుగైన రోడ్లు, నిరంతర నీటి సదుపాయాలను కల్పించాలన్నారు. ఏపీఎస్పీఎస్ లో భాగంగా కొరత ఉన్న భద్రతా సిబ్బందిని కుడా పూరించేందుకు సహకారం అందిస్తామన్నారు. ఏరో డ్రమ్ లో భద్రతా వాహనాల ఏర్పాటు కోసం.. రెవెన్యూ, కడప మున్సిపల్ కార్పోరేషన్, పోలీసు శాఖల సమన్వయ నిర్ణయంతో ముందుకు సాగడం జరుగుతుం దన్నారు. ఎయిర్ పోర్ట్ పరిసరాలను స్వచ్ఛంగా, పరిశుభ్రంగా, ఆహ్లాదక రంగా ఉంచడంలో కడప మున్సిపల్ కమిషనర్, పంచాయతీ రాజ్ శాఖలు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలన్నారు. ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ భవన నిర్మాణ పనుల్లో భాగంగా పర్యావరణానికి ఎలాంటి అంతరాయం కలగ కుండా ఏరో డ్రమ్ నిర్మాణ పనులను చేపట్టేందుకు సంబందిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరపున, జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ.ఎయిర్ పోర్టు పరిధిలో అన్ని రకాల భద్రతా చర్యలతో పాటు ఎయిర్ పోర్టు ఎదురుగా నేషనల్ హైవే మీద వాహనాల వేగాన్ని అరికట్టే చర్యలను కూడా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయిర్ పోర్ట్ డిజిఎం లు రాజేశ్వర్, తిరుమల మురగన్, ఆపరేషన్ ఇంచార్జ్ దామోదర్, సభ్యులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంటల సస్యరక్షణ, వాతావరణ మార్పులపై సాంకేతిక పర్యవేక్షణ అవసరం

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప,నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) ఉద్యాన పంటల సస్యరక్షణ, వాతావరణ మార్పుల పర్యవేక్షణకు నూతన నూతన సాంకేతిక పరిజ్ఞానం మేళవింపు ఎంతో అవసరం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అభిప్రాయపడ్డారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో మైక్రో ఇరిగేషన్ ఉద్యాన పంటలకు ఐఓటీ సాంకేతికతను పరిచయం చేసే దిశగా క్రాపిన్ సంస్థ ప్రతినిధులతో వర్చువల్ గా, ఫసల్ సంస్థ ప్రతినిధులతో నేరుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు.ముందుగా క్రాపిన్ టెక్నాలజీ సొల్యూషన్స్ అనే మరో సంస్థ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ విసి ద్వారా సమీక్షించారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా పండించే పంటలకు అవసరమైన సస్యరక్షణ పర్యవేక్షణ చర్యలను చేపట్టే నూతన డివైజ్ కు సంబంధించిన వివరాలను ఆ సంస్థ ప్రతినిధులు ప్రవీణ్ రెడ్డి, నీరజ్ సాహు, వరుణ్ బానోత్ లు జిల్లా కలెక్టర్ కు వివరించారు.అనంతరం ఫసల్ సంస్థ ప్రతినిధులు ఆ సంస్థ అభివృద్ధి చేసిన ఐఓటీ ఆధారిత స్మార్ట్ వ్యవసాయ పరికరాల వినియోగం, వాటి ప్రయోజనాలు, అలాగే ఉద్యాన పంటలు మరియు కూరగాయ పంటల్లో ఆటోమేటెడ్,ఇరిగేషన్%–%ఫర్టిగేషన్ సిస్టమ్‌ల అమలు విధానాలపై జిల్లా కలెక్టర్ కు సమగ్రంగా వివరించారు. మట్టి తేమ, ఉష్ణోగ్రత, ఆర్ద్రత, ఆకు తేమ తదితర కీలక సమాచారాన్ని ఎప్పటికప్పుడు నమోదు చేసి రైతులకు శాస్త్రీయ సాగుపై చేపట్టాల్సిన నిర్ణయాలను తీసుకునేలా సహకరిస్తున్న ఐఓటీ డివైజ్ సాంకేతిక పరికరం డ్రిప్ ఉపయోగించే ఉద్యాన రైతులకు



ఎంతో ఉపయోగపడగలదని భావించారు.ఈ నూతన సాంకేతికత నీటి వినియోగ సమర్థతను పెంపుదల చేయడంతో పాటు ఎరువుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉందన్నారు. వ్యాధుల ముందస్తు హెచ్చరికల ద్వారా పంటలకు రక్షణ, అలాగే పంట దిగుబడిలో పెరుగుదల వంటి ప్రయోజనాలు అందిస్తుందని వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక ఐఓటీ వ్యవసాయ సాంకేతికతను అభినందిస్తూ రైతులకు విశేషంగా ఉపయోగపడగలదని తెలిపారు. మైక్రో వెదర్ స్టేషన్స్, ఇరిగేషన్, డీసీజ్ మొదలైన పరిస్థితులను కనుగొనేందుకు జిల్లా ఉద్యానశాఖ మరియు వ్యవసాయశాఖ అధికారులు ఈ సాంకేతికతను రైతులకు కూడా పరిచయం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రానాయక్, జిల్లా ఉద్యానశాఖ అధికారి సతీష్ కుమార్, ఏపీఎంఐపి పీడి వెంకటేశ్వర రెడ్డి, నేచురల్ ఫార్మింగ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్, నీతి ఆయోగ్ యంగ్ ప్రొఫెషనల్స్, ఫసల్ టీమ్ తరఫున అనిల్ నాయక్ (స్టేట్ హెడ్), విగ్నేష్ (టెర్రిటరీ మేనేజర్), ప్రదీప్ (ఏరియా సేల్స్ ఆఫీసర్–కడప) తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన వికాసానికి గ్రంథాలయమే వేదిక


## జిల్లా సమాచార శాఖ అధికారిని బి.పద్మజ




కడప,నవంబర్14: (విజన్ ఆంధ్ర)గ్రంథాలయాలు కేవలం పుస్తకాలను భద్రపరిచే భాండాగారాలు కావని, అవి విజ్ఞాన వికాసానికి వేదికలని జిల్లా సమాచార శాఖ అధికారిని బి.పద్మజ అభివర్ణించారు.శుక్రవారం స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి జిల్లా సమాచార శాఖ అధికారిని పద్మజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణములో జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు.అనంతరం భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సమాచార శాఖ అధికారిని పద్మజ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అందుబాటులో ఉన్నప్పటికీ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే శక్తి ఒక్క పుస్తక పఠనానికి మాత్రమే ఉందన్నారు. సెల్‌ఫోన్లు, టీవీల్లో ఎన్నోరకాల వైవిధ్య భరితమైన సమాచారం అందుబాటులోకి వస్తున్నా, గ్రంథాలయాలు, పుస్తక పఠనం ద్వారా లభించే విజ్ఞానం ఎన్నటికీ మరిచిపోలేనిదన్నారు. ప్రతీ విద్యార్థి విధిగా కొంత సమయాన్ని గ్రంథాలయంలో గడపాలని సూచించారు. మాతృభాషను ప్రేమించాలని పిల్లలకు సూచించారు. మాతృభాష పై పట్టు సాధిస్తే ఇతర భాషలు సులభంగా అర్థమవుతాయని అన్నారు.జిల్లా గ్రంథాలయంలో ఆధ్యాత్మిక, చారిత్రక, పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలతో పాటు వివిధ రంగాల్లో నిష్ణాతులైన మహనీయుల జీవిత చరిత్రలను అధ్యయనం చేసి, ఉన్నత వ్యక్తిత్వాన్ని రూపుదిద్దుకోవాలని విద్యార్థులకు సూచించారు. సాయంత్రం 3.00 గంటలకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఫాన్సీ డ్రెస్ మరియు పాటల పోటీలు నిర్వహించారు. న్యాయనిర్ణేతలుగా షమీరు బాషసి. మంజుల వాణి గంగాధర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఎలిశెట్టి పవన్ కుమార్ ,ఎం ఈ ఓ రఫిక్ అహ్మద్, సీనియర్ అసిస్టెంట్ పి.రాజకుమార్ , గ్రంథాలయ అధికారులు జి. రాజకుమార్, సురేష్ ,నవాబ్ జాన్ , జేమ్స్ , సుబ్బమ్మ ,రామప్రతాప్ ,శేఖర్, వెంకటరమణ , గౌస్, ఇబ్రాం సాహెబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక గెలుపు చరిత్రాత్మకం

**-ఎమ్మెల్యేగా గెలిచిన నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు**
**- సుమారు 24,658 ఓట్ల మెజారిటీతో విజయం దుందుభి**
**- కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గొర్లకాడి క్రాంతి కుమార్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 14 విజన్ ఆంధ్ర : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు చరిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గొర్లకాడి క్రాంతి కుమార్ అన్నారు. నవీన్ యాదవ్ ప్రత్యర్థి పై సుమారు 24658 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం విశేషమని ఆయన కొనియాడారు. శుక్రవారం గొర్లకాడి క్రాంతి కుమార్ విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చిన రెండు ఉప ఎన్నికల్లో విజయదుందుభి మోగించిందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి ప్రజాపాలనకు నిదర్శనమే ఈ గెలుపు అని గుర్తు చేశారు. రాబోవు ఏ ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకం పేదల అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు.

# ఏకేఆర్‌లో పిజి టెట్ ఉచిత అవగాహన సదస్సు

## - ఏకేఆర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బివి రమణ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 14 విజన్ ఆంధ్ర : ఏ కె ఆర్ స్టడీ సర్కిల్ టెట్ ఉచిత అవగాహన సదస్సులను నిర్వహిస్తుందని ఏకేఆర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బి.వి.రమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం టెట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని అన్నారు. ఈ సదస్సులు ఈ నెల 18, 19, 20 తేదీలలో ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు జరుగనున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి పొందిన లెజెండరీ ఫ్యాకల్టీలు పాల్గొని, విద్యార్థులకు పూర్తి మార్గదర్శకత అందిస్తారని స్పష్టం చేశారు. ముఖ్యంగా, హైదరాబాద్ కు చెందిన ఇంగ్లీష్ నిపుణులు రాజేంద్ర చారి, శ్రీకాకుళంకు చెందిన మెథడాలజీ ఫ్యాకల్టీ రవి వైజాగ్ కు చెందిన సైకాలజీ నిపుణులు శివ పల్లి, ఈ మూడు రోజుల సదస్సుకు హాజరుకానున్నారని చెప్పారు. మరిన్ని వివరాలకు: 94410 22571 ను సంప్రదించాలి.

# కలలు కనండి... సహకారం చేసుకోండి

**"నీల్ బత్తె సన్నాట" సినిమాను చిన్నారులు ఆదర్శంగా తీసుకోండి..**
**పనిమనిషి కూతురు పనిమనిషి కాదని నిరూపించింది.**
**చిన్నప్పటి నుంచి మంచి సంస్కారం అలవర్చుకోవాలి..**
**తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నమ్మకాన్ని నిలబెట్టాలి.**
**చిల్డ్రన్స్ ఫిలిం ఫెస్టివల్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.**

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): "నీల్ బత్తె సన్నాట" అనే హిందీ సినిమాను చిన్నారులు ఆదర్శంగా తీసుకొని లక్ష్యాన్ని సాధించాలని, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపు నిచ్చారు. ఈ సినిమాలో ముఖ్య ఉద్దేశం ఏంటంటే అందులో తల్లి పాత్రలో ఒక పనిమనిషి ఉంటు ఒదని ఆమె కష్టపడుతూ తన కూతుర్ని ఐఏఎస్ వరకు చదివిస్తుందన్నారు. సహజంగా డాక్టర్ కూతురు డాక్టరు, ఇంజనీరు కూతురు ఇంజనీరుగా అవుతుంటారని పనిమనిషి కూతురు ఐఏఎస్ వరకు చదివించడం అద్భుత మనీ, లక్ష్య సాధనకు ఈ సినిమా ప్రేరణగా నిలుస్తుందన్నారు. శుక్రవారం



కరీంనగర్ ఫిలిం భవన్ లో ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే చిల్డ్రన్స్ ఫిలిం ఫెస్టివల్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి చిల్డ్రన్స్ ఫిలిం ఫెస్టివల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "నీల్ బత్తె సన్నాట" అనే హిందీ సినిమాను కేజీబీవీ తో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రదర్శిస్తున్నామని దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆ సినిమాలో కూతుర్ని చదివించేం దుకు ఒక తల్లి పడ్డ కష్టం అంతా ఇంత కాదన్నారు. చదువు రాని తల్లి తన కూతురితో పదో తరగతి వరకు చదువుతుందన్నారు. ఈ సినిమాను విద్యార్థులు తల్లిదండ్రులు అందరూ చూడాలని కోరారు. చిన్నారులు తల్లిదండ్రుల కష్టం విలువ తెలుసుకోండి.. కలలు కనండి..కష్టపడండి.. వాటిని సహకారం చేసుకోండి.. జీవితంలో ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. చిన్నప్పటినుంచి విద్యార్థులు మంచి సంస్కారం అలవర్చుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి. పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలు మంచి పొజిషన్లో ఉండాలనీ కోరుకుంటారని వారి నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. విద్యార్థులకు చిన్నప్పటినుంచే లక్ష్యాన్ని సాధించే వరకు నిరంతరం పరీక్ష ఉంటుందని వాటిని అధిగమించుకుంటూ ముందుకెళ్లాలని పేర్కొన్నారు. చిన్నారులు జీవితాన్ని ఎంజాయ్ చేయాలని



చెడు అంశాలను పట్టించుకోకుండా మంచి ఆలోచనలు చేస్తూ మంచిని ఆస్వాదిస్తూ చదువుకోవాలన్నారు. చిన్న వయసులోనే లక్ష్యాన్ని సాధించి దాన్ని నెరవేర్చేందుకు క్రమశిక్షణతో ముందుకెళ్లాలన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లల ఎదుగుదల కోసం నిరంతరం కష్టపడుతుంటారని వారి నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. సమాజంలో మంచి సంస్కారమంతమైన పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలని తల్లిదండ్రులు ప్రతిరోజు కష్టపడుతూ చదివిస్తున్నారని వారి కష్టాన్ని గుర్తించి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా మూడు రోజులపాటు వివిధ రకాల సినిమాలను ప్రదర్శించనున్నారు.అంతకు ముందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ ఆలపించిన చిన్నారి పిచ్చుక వీడియో ప్రదర్శనతో పాటు పంచతంత్ర బాలల చిత్రాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో భగవతి స్కూల్ విద్యార్థులు ఈ చిత్రాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర, అడ్వైజర్ వరాల మహేష్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ గౌతమ్ ఉపాధ్యక్షుడు సయ్యద్ ముజఫర్ భగవతి విద్యాసంస్థల చైర్మన్ రమణారావు, అన్నవరం దేవేందర్, కందుకూరి అంజయ్య, వెంకటేశం, దశరథం, సురేష్, చెన్న అనిల్ కుమార్, పి ఎస్. రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా

**కార్యకర్తల్లో జోష్, కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సంబరాలు.**
**మిఠాయిలు పంచి నృత్యాలు చేసిన కాంగ్రెస్ నాయకులు.**
**ఆల్ఫోర్స్ డాక్టర్, నరేందర్ రెడ్డి, సుడా చైర్మన్ , కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , కాంగ్రెస్ ముఖ్య నాయకులు.**

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): జూబ్లీహిల్స్ బై పోల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆల్ఫోర్స్ డాక్టర్, నరేందర్ రెడ్డి , సుడా చైర్మన్ కోమటిరెడ్డి, నరేందర్ రెడ్డి. కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. శుక్రవారం కరీంనగర్లో పెద్ద ఎత్తున టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద జూబ్లీహిల్స్ బై ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 25 వేల భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా నగర కాంగ్రెస్ శ్రేణుల తో కలిసి నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం పట్ల డప్పు చప్పులతో నృత్యాలు చేస్తూ వ్యాపారులకు ప్రయాణికులకు మిఠాయిలు పంచుతూ వేడుకలు నిర్వహించారు.



కరీంనగర్లో మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసం వద్ద, కాంగ్రెస్ కరీంనగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,ఆధ్వర్యంలో అంజన్ కుమార్, పులి ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు కలిసి డప్పు చప్పులతో నృత్యాలు చేస్తూ మిఠాయిలు పంచుతూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తి పట్ల జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు స్పందించి రెండున్నరలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేసి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ పక్షాన బరిలో నిలిచిన నవీన్ యాదవ్ 25 వేల భారీ మెజారిటీతో గెలిపించి, బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు సరైన గుణపాఠం చెప్పారని, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజల తీర్పుతో రాష్ట్రంలో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, ఈ తీర్పును రాష్ట్ర ప్రజలు తమ తీర్పుగా భావిస్తున్నారని, ఈ గెలుపు వెనుక అభ్యర్థి ఎంపిక ప్రక్రియ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సారధ్యంలో మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఆయా ప్రాంతాలకు బాధ్యులుగా నియమింపబడిన వారు కార్యకర్తల కృషి ఉందని, ఇదే స్ఫూర్తితో రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్నిస్థానాల్లో విజయ బావుటా ఎగురవేస్తామని వారు వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు, ముఖ్య నాయకులు ,కార్యకర్తలు మహిళలు ,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.